epaper.vaartha.com
WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ
fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

8-2-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 8, పేజీలు : 12 వెల : 6.50

## గడపగడపకూ వెళ్లండి: ఎంపీలకు ప్రధాని సలహా

## అదానీ కోసం రూల్స్ మార్చేశారు: రాహుల్

9లో



చావులోనూ వీడని బంధం



# గూడు చెదిరె.. గుండెలు పగిలె!

## టర్కీలో 4 వేలు, సిరియాలో రెండువేలు దాటిన మృతులు

### ఆస్పత్రుల్లో విలవిల్లాడుతున్న వేలాదిమంది

### బాధితులకు అండగా భారత్ నుంచి సహాయక బృందాలు

### మృతుల సంఖ్య 20 వేలు దాటవచ్చని డబ్ల్యుహెచ్ఓ అంచనా

**అంకారా, ఫిబ్రవరి 7:** టర్కీ, సిరియాదేశాల్లో సంభవించిన భూకంపంలో మృతుల సంఖ్య మంగళవారానికి భారీగా పెరిగింది. సోమవారం తెల్లవారుజామున మొదటి ప్రకంపనలు రాగా, ఆ తర్వాత 200కుపైగా సార్లు వరుస ప్రకంపనలు సంభవించడంతో ఆ రెండు దేశాల ప్రజలు ఊపిరి బిగపట్టుకొని జీవిస్తున్నారు. మంగళవారం రెండు దేశాల్లో కలిపి మృతుల సంఖ్య 5 వేలకుపైగా నమోదైంది. గాయపడినవారి సంఖ్య వేలల్లో ఉంది. శిథిలాలను తొలగించేకొద్దీ మృతుల సంఖ్య పెరుగుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ(డబ్ల్యూహెచ్ఓ) పేర్కొంది. 20 వేలమందికిపైగా మరణించి ఉంటారని అంచనా వేసింది. ఒక్క టర్కీలోనే ఇప్పటివరకు 4 వేలకుపైగా మరణించారని ఓ సహాయక సంస్థ తెలిపింది. సిరియాలో మరణాలసంఖ్య 1600 దాటిందని తెలిపింది. టర్కీలో 20వేల మంది, సిరియాలో 2వేలమంది గాయపడ్డారని పేర్కొంది.వరుస ప్రకంపనాలతో ఇరుదేశాల్లోనూ వేలాదిభవంతులు నేలమట్టమయ్యాయి. ≫2

### రాష్ట్రం తాజా అప్పు రూ.4,42,442 కోట్లు

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వ అంచనాలను అనుసరించి రూ.4,42,442 కోట్లు అప్పు కలిగి ఉంది.తాజాగా 2023 బడ్జెట్ అంచనాల ప్రకారం ప్రకారం ఈ లెక్కలను చెబుతున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్‌చౌదరి రాజ్యసభలో వెల్లడించారు.రాష్ట్రం అప్పుల గురించి తెలుగుదేశం ఎంపీ కనకమేడల రవీంద్రకుమార్ అడిగిన ప్రశ్నకు ఆయన లిఖిత పూర్వక సమాచారం అందించారు.2019లో రాష్ట్ర అప్పులు రూ.2,64,451 కోట్లు ఉంది. 2020లో రూ.3,07,671కోట్లు .2021లో రూ.3,53,021 కోట్లు,2022 సవరించిన అంచనాల తరువాత రూ.3.83,718 కోట్లు ఉంది.2019 తరువాత పోల్చితే ఏపీ అప్పులు గణనీయం పెరిగాయని పార్లమెంటు వెలుపల మీడియాతో ఎంపీ కనకమేడల వ్యాఖ్యానించారు. 2019తో పోల్చితే ప్రస్తుతం ఏపీ అప్పు దాదాపుగా రెండింతలు పెరిగిందని ఆయన వ్యాఖ్యానించారు.ఏపీ ≫2

## 'అప్పురత్న'ఉండగా అభివృద్ధి శూన్యం: పవన్



**అమరావతి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** అప్పులతో ఆంధ్రప్రదేశ్ పేరును మారుమోగిస్తున్న ముఖ్యమంత్రికి నా ప్రత్యేక శుభాకాంక్షలు అంటూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. వ్యక్తిగత ఆస్తుల పెంపుదలను పెంచుకునే ప్రయత్నం చేస్తూనే ఉండాలని, రాష్ట్ర ప్రగతి, ఆర్థిక వ్యవస్థ ఏమైనా పట్టించుకోవాల్సిన అవసరం లేదని ఆయన వ్యాఖ్యానించారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మరో ప్రకటన చేస్తూ రోజుకు 205.75 కోట్ల అప్పులు తీసుకుని వస్తున్నారని, దీనిపై రోజుకు 65 కోట్ల రూపాయల వడ్డీని కడుతున్నారని వివరించారు. ఉద్యోగులకు జీతాలు. పెన్షనర్లకు పింఛన్లు కూడా ఇవ్వలేని దుస్థితిలో రాష్ట్రపాలన సాగుతోందని ఆయన అన్నారు. దీనిపై కాగ్ పూర్తి స్థాయి సమాచారాన్ని వెల్లడించి రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వెల్లడి చేయాలని ఆయన కోరారు. కార్పొరేషన్ల ద్వారా తీసుకువస్తున్న అప్పులు, ప్రభుత్వ గ్యారెంటీతో వచ్చే అప్పులు కూడా కలిపి లెక్కవేస్తే ఆ మొత్తం 5 వందల కోట్ల రూపాయలు దాటినా ఆశ్చర్యపోనవసరంలేదని ఆయన అన్నారు. ప్రతిరోజూ వందల కోట్ల రూపాయలు అప్పులు చేస్తు ≫2

## 'బాలాజీ రిజర్వాయర్' ఎండమావేనా?



### యేడాదిగా ఎక్కడి పనులు అక్కడే

### టిటిడి నుంచి ఊసేలేని నిధులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యం లక్షమంది వరకు భక్తులు వస్తున్న తిరుమలక్షేత్రానికి నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి ప్రతిపాదనలు తయారుచేసి పనులు మొదలుపెట్టినా మళ్లీ ఆగిపో వడంతో "బాలాజీ రిజర్వాయర్"కు నీరుచేరేదె ప్పటికో?! వినియోగంలోకి ఎప్పుడు వస్తుందనేది ఇప్పుడు తిరుపతి వాసుల్లో చర్చనీయాంశంగా మారింది. గత తెలుగుదేశం ప్రభుత్వం నుంచి బాలాజీ రిజర్వాయర్ ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులు మొదలుపెట్టారు. 2018నాటికి ఈ రిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని అటు ప్రభుత్వం ఇటు టిటిడి యాజమాన్యం భావించినా ఇప్పటికీ పనులు సాగి ఆగిపోయాయి. ఈ పనులు ఏ కారణంతో ఆగాయనేది అధికారవర్గాలు సమాచారం ఇవ్వలేకపోతున్నా రిజర్వాయర్‌కు అడుగడుగునా అడ్డంకులు తగిలి ఎండమావిగానే మిగిలిపోయే పరిస్థితి లేకపోలేదనేది జనంలో చర్చ. ప్రసిద్ధ ప్రపంచ హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు దేశ విదేశాల నుంచి లక్షమందివరకు భక్తులు రోజువారీగా వస్తుంటారు. పెద్దసంఖ్యలో భక్తుల అవసరాలకు నీటిసరఫరా జరగాలి. వర్షాభావ పరిస్థితుల్లో కొండపై జలాశయాల్లో సరిపడే నీరులేకపోతోంది. దీంతో ఇదే నీటిఎద్దడి 2015లోనూ తిరుమలలో ఎదుర్కొన్నారు. అలాగే నాలుగుసంవత్సరాల క్రిందట తిరుమలలో నీటి సమస్య ఎదురైనపుడు బాలాజీరిజర్వాయర్ నిర్మాణంపై టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి ప్రత్యేక చొరవ చూపి, ఈ రిజర్వాయర్ పనులు వేగవంతం చేయడానికి సుముఖత చూపారు. 2019లోనే బాలాజీ రిజర్వాయర్ పరిస్థితిని టిటిడి ఇంజనీరింగ్ విభాగం అధికారులు,ప్రభుత్వ నీటిపారుదలశాఖ అధికారులతో కలసి పరిశీలించారు. తిరుమలకు భవిష్యత్తులో నీటి సమస్య తలెత్తకుండా, శాశ్వత పరిష్కారానికి ప్రత్యామ్నాయంగా బాలాజీరిజర్వాయర్ ప్రధానమని భావించారు. 1టిఎంసి నీటిని తిరుమల తాగునీటి అవసరాలకు వినియోగించుకోవాలనేది టిటిడి అధికారుల ఆలోచన. అందుకు తగ్గట్లు సుమారు 350కోట్ల రూపాయల అంచనాతో ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. ఈ పనులు 2018లోనే మొదలయ్యాయి. మళ్లీ ఎక్కడిపనులు అక్కడ ఆగిపోయాయి. 2019వ సంవత్సరం తరువాత వరుసగా ప్రతి ఏడాది వరదలు, బలమైన వర్షాలతో తిరుమలలోని ఐదు ప్రధాన జలాశయాలు గోగర్భం డ్యామ్, పాపవినాశనం, ఆకాశగంగ, కుమారధార, పసుపుధారతీర్థాలు పూర్తిస్థాయి నీటిసామర్థ్యంతో ఉంటున్నాయి. ప్రస్తుతం ఈ ప్రధాన రిజర్వాయర్లలోని నీరు ఏడాది వరకు సరిపోతుంది. దేవుని ఆశీస్సులతో మళ్లీ ఈ ఏడాది వర్షాలుకురిస్తే జలాశయాలకు పూర్తిస్థాయిలో నీరుచేరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో బాలాజీరిజర్వాయర్ గురించి పక్కనపెట్టేశారు. ప్రస్తుతం తిరుమలకు ఐదు ప్రధాన జలాశయాల నీటిని అవసరాలకు ≫2

# పెట్టుబడుల వరద




### రూ.1.60లక్షల కోట్లతో 9 పరిశ్రమలు

### కృష్ణాజిల్లా మల్లవోలులో ఇథనాల్ తయారీ

### పూడికమడకలో కొత్త ఎనర్జీ పార్కు: సీఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి7 ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో భారీగా పెట్టుబడులకు ఇతర రాష్ట్రాలు, దేశాలు ఆసక్తి చూపుతున్నాయనిసంస్థల నిర్మాణం చేపట్టనున్నట్లు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. పరిశ్రమలు పెట్టేవారికి మౌలిక సదుపాయాల కల్పనతో సహా ప్రభుత్వం అండగా ఉంటుందని వివరించారు..సీఎం జగన్ అధ్యక్షతన సోమవారం ఆయన మజిలీ కార్యాలయంలో స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డు(ఎస్ఐపీబీ) సమావేశంలో ఆయన పలుఅంశాలపై స్పష్టతను ఇచ్చారు. పలు భారీ పరిశ్రమల ఏర్పాటు ప్రతిపాదనలను ఆమోదించారు. అనుకున్న సమయంలో ప్రతిపాదిత పరిశ్రమలు పూర్తి చేసిన వారికి సహకారం ఇవ్వాలన్నారు. కృష్ణాజిల్లా మల్లవల్లిలో 3300 మందికి ప్రత్యక్ష ఉపాధిని కల్పిస్తూ కృష్ణా జిల్లా మల్లవోలులో ఇథనాల ఇంధనం తయారీ ముందుకు వచ్చిన విశాఖ అవిశా ఫుడ్స్, ఫ్యూయల్స్‌కు సమావేశం ఆమోదం తెలిపింది.ఈ పరిశ్రమపెట్టుబడికి రూ.498.84కోట్లు అవుతుంది. కడియం వద్ద రూ.3400కోట్లు పెట్టుబడితో ఆంధ్ర పేపర్స్ మిల్లు ప్రతిపాదనకు సమావేశంలో ఆమోదం తెలిపారు.ఈ పరిశ్రమ ద్వారా 2100మందికి ఉద్యోగావకాశాలు లభిస్తాయి.అనకాపల్లి జిల్లా పూడికమడకలో న్యూ ఎనర్జీ పార్కును రెండు విడతల్లో రూ.1,10,000 కోట్లు పెట్టుబడితో నిర్మించడానికి అనుమతినిచ్చారు.ఇందువలన మొత్తం రెండు విడతల్లో 61000 మందికి ఉపాధి లభిస్తుంది.వీటి వలనకలిగే ప్రయోజనం ప్రజలకు తెలియాలన్నారు.సమావేశంలో సీఎం జగన్ మాట్లాడుతూ శ్రీకాళహస్తి, పుంగనూరుల్లో ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్ లిమిటెడ్‌లు పైపులు,ఫర్రో అల్లాయిస్ తయారీ పరిశ్రమలు పెట్టడానికి అనుమతినిచ్చారు. శ్రీకాళహస్తిలో రూ.915,43 కోట్లు,పుంగనూరులో 171.96 కోట్లు పెట్టుబడుల వస్తున్నాయి.మొత్తంగా ఇక్కడ 1087 కోట్ల పెట్టుబడి వస్తోంది.ఉక్కు, ఇంధన రంగం,ఎలక్ట్రానిక్,మారెట్కింగ్ డిమాండ్‌కు అనుగుణంగా పలు పరిశ్రమలు రాష్ట్రంలో రాబోతున్నాయన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులును పెంచుకునే దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు.రాష్ట్రంలో తాజాగా సుమారు రూ.1.60లక్షల కోట్లతో 9 పరిశ్రమల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.గతంలో అనుమతించిన కడపలో రూ. 29,985 కోట్లు స్టీల్ నిర్మాణంతో రాయలసీమ ముఖచిత్రం మారుతుందన్నారు.స్టీల్‌ప్లాంట్ ద్వారా అనేక అనుబంధ పరిశ్రమలు వస్తాయన్నారు.తద్వారా రాయలసీమ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి రూ.8,800 కోట్లతో జేఎస్‌డబ్ల్యూ సంస్థ చేసిన ప్రతిపాదనకు,అదానీ గ్రీన్ ఎనర్జీ, షిర్డీసాయి ఎలక్ట్రికల్స్ ఏర్పాటు చేయనున్న పంప్డ్ హైడ్రోస్టోరేజీ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది.ఈ సమావేశంలో తొలుత సీఎం జగన్ మాట్లాడుతూ ఇప్పటికే అనుమతించిన ప్రతిపాదనలను అనుసరించి రాష్ట్రం పారిశ్రామికరణ దిశలో ముందడుగులు వేస్తోంది. రాష్ట్రాన్ని పారిశ్రామిక దిశలో ముందుకు నడిపించేందుకు అత్యంత ఆసక్తిని పలు రాష్ట్రాలకు చెందిన సంస్థలు ఆసక్తి చూపుతున్నాయన్నారు.సమావేశంలో కడప జిల్లా సున్నపురాళ్ళపల్లెలో జెఎస్‌డబ్ల్యు స్టీల్ లిమిటెడ్‌కు ఆమోదం లభించింది.రెండు విడతల్లో ≫2

# 'అప్పర్ భద్ర'తో ముప్పు!



అప్పర్‌భద్ర లిఫ్ట్ వద్ద సొరంగం నిర్మిస్తున్న దృశ్యం

### ఎడారిగా మారనున్న రాయలసీమ

### హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి ఆయకట్టకు దెబ్బ

### సీమకు తూట్లు పొడిచిన బిజెపి

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో :** కర్ణాటకలో తుంగభద్ర జలాశయంకు ఎగువ భాగంలో నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో 5,300కోట్లు కేటాయించడంతో రాయలసీమ ఎడారిగా మారే ప్రమాదం కనిపిస్తోంది. ముఖ్యంగా కర్నూలు, అనంతపురం , కడప జిల్లాల నీటి వనరులకు సమస్యగా మారనుంది. ఒక్క అనంతపురం జిల్లాలోని హెచ్ఎల్‌సి ఆయకట్టు, కర్నూలు జిల్లాలోని ఎల్ఎల్‌సి ఆయకట్టు దశాబ్దాల కాలం నుంచి సమస్యలో ఇరుక్కుపోయింది. తుంగభద్ర జలాశయం నుంచి నిర్ణయించిన కోటా నీరే రాక హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి ఆయకట్టు రైతులు ఇబ్బంది పడుతూ వస్తున్నారు. ఈ నేపథ్యంలో హంద్రీనీవా సుజల స్రవంతి పథకం ద్వారా కర్నూలు, అనంతపురం జిల్లాల్లో హెచ్ఎల్‌సి, ఎల్ఎల్‌సి ఆయకట్టు రైతులతోపాటు మిగతా రైతుల్లో కూడా ఆశలు చిగురిస్తున్నాయి. శ్రీశైలం జలాశయం, లోతట్టు ప్రాంతం నుంచి ఎత్తి పోతల పథకం ద్వారా హంద్రీనీవాసుజల స్రవంతి పథకం ద్వారా కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఓ మోస్తారు నీరు అందిస్తోంది. సాగు నీటితోపాటు తాగునీటి అవసరాలు కూడా హంద్రీనీవా జలాశయం కొంతంత అండగాఉంది. ఒకవైపు హెచ్ఎల్‌సి, మరో వైపు హంద్రీనీవా పథకం వల్ల అనంతపురం జిల్లాలో సాగునీటి వనరులు మెరుగవుతున్నాయి. రెండు మూడేళ్లుగా నిధుల లేమితో హంద్రీనీవా ముందుకు అడుగులు పడటం లేదు. హెచ్ఎల్‌సి ఆధునీకరణ కావడం లేదు. పరిస్థితులు ఈ విధంగా ఉంటే గోరుచుట్టుపై గొడ్డలి వేటన్నట్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కర్ణాటకలో నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ప్రాజెక్టుకు కేంద్ర బడ్జెట్‌లో 5,300 కోట్లుకేటాయించడంతో రాయలసీమ రైతుల్లో భయానక వాతావరణం నెలకొంది. అప్పర్‌భద్ర ప్రాజెక్టు పూర్తిస్థాయిలో విజయవంతం అయితే తుంగభద్ర జలాశయానికి నీరు తగ్గుతుంది. ఆ ప్రభావం రాయలసీమతోపాటు ఆంధ్ర, తెలంగాణపై కూడా పడే అవకాశం ఉంది. శ్రీశైలం జలాశయానికి నీరు తగ్గే అవకాశం ఉంది. అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకం కొన్నేళ్లుగా నిర్మాణం సాగుతోంది. ఇప్పుడు కొత్తగా భద్ర నదిపై అప్పర్‌భద్ర ప్రాజెక్టును కర్ణాటక కట్టలేదు. కొన్నేళ్లుగా నిబంధనలను ఉల్లంగిస్తూ ఆంధ్ర, కర్ణాటక విజ్ఞప్తులను పెడ చెవిన పెడుతూ అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి సొరంగాలను కూడా పూర్తి చేస్తోంది. అప్పర్‌భద్ర ప్రాజెక్టును మరింత విస్తరించి నాలుగు జిల్లాల్లో నీటి వనరులను పెంపొందించాలనే లక్ష్యంతో కేంద్రం 5,300 కోట్లు కేటాయించడం చర్చనీయాంశంగా మారింది. కర్ణాటకలో ఎన్నికలు ముంచుకొస్తున్నందున నాలుగురాష్ట్రాల్లో మెజార్టీ సీట్లు సాధించాలన్న లక్ష్యంతోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కర్ణాటకలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి వంతపాడినట్లు కనిపిస్తోంది. కర్ణాటకలో అప్పర్ ≫2

## శ్రీశైలం భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజి

### రోజుకు 1075 దర్శన టిక్కెట్లు

### ముందస్తు రిజర్వేషన్ సౌకర్యం

**సచివాలయం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** శ్రీశైలం వెళ్లేభక్తులు, యాత్రికులు, ప్రయాణికులకు ఎటువంటి అవాంతరం లేని దర్శనం కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రరోడ్డు రవాణా సంస్థ (ఏపిఎస్ ఆర్టీసీ) ఆకర్షణీయమైన ప్రత్యేక ప్యాకేజీని ఫిబ్రవరి 9, 2023 నుండి అమలులోకి రానున్నదని ఏపిఎస్ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు తెలిపారు. దేవాదాయశాఖ ద్వారా వచ్చే యాత్రికులు, భక్తులు, ప్రయాణికులకు స్పర్శ, శీఘ్ర, అతి శీఘ్రదర్శన సౌకర్యాలు కల్పిస్తారన్నారు. అయితే ఈ రోజు వరకూ కూడా ఇలా దేవాలయాలను సందర్శించే భక్తులు ఆలయ కౌంటర్‌లో లేదా దేవస్థానం వెబ్‌సైట్ ద్వారా దర్శన టికెట్‌లను కొనుగోలు చేయవలసి ఉంటుంది. అయితే ఈనెల 9నుండి ఏపిఎస్ఆర్టీసీ బస్సుల్లో శ్రీశైలం వెళ్లే ప్రయాణికులకు ప్రతి రోజు 1075దర్శన టిక్కెట్లు కేటాయించేందుకు దేవాదాయ శాఖ కమిషనర్ ఆమోదం తెలిపారన్నారు. దీని వలన ఏపిఎస్ఆర్టీసీ బస్సుల్లో శ్రీశైలం వెళ్లే భక్తులు, ప్రయాణికులు ఏపిఎస్ఆర్టీసీ వైబ్‌సైట్ ద్వారా లేదా బస్సు లోపల ఈ దర్శన టిక్కెట్‌లను పొంది దర్శనానికి వెళ్ల వచ్చునన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుండి శ్రీశైలానికి ప్రతి రోజు 95 బస్సు సర్వీసులను ఏపిఎస్ఆర్టీసీ నడుపుతుందన్నారు. దర్శనానికి వెళ్లేభక్తులు 15 రోజులు ముందుగానే ఈ టిక్కెట్‌లను బుక్ చేసుకోవచ్చునన్నారు. కనిష్టంగా ఒక రోజు ముందు వరకూ ఈ అడ్వాన్స్ టిక్కెట్లు ఆర్టీసీ పోర్టల్ ద్వారా బుక్ చేసుకోనే అవకాశం ఉందన్నారు. శ్రీశైలం ఒకముఖ్యమైన పుణ్యక్షేత్రం. శ్రీశైలంలో ఉన్న శ్రీ భ్రమ రాంబమల్లికార్జున దేవాలయం శివుని పన్నెండు జ్యోతిర్లింగాలల్లో ఒకటి మరియుపద్దెనిమిది శక్తి పీఠాలలో ఒకటి అన్నారు. తిరుపతి వెళ్లే ≫2



ఏడు శిరస్సుల నాగేంద్రుని విగ్రహం వద్ద జి-20 బృందం

## 'లేపాక్షి'ని సందర్శించిన జి-20 బృందం

### వేలాడే స్తంభాన్ని చూసి హర్షం

### ఆలయం అద్భుతమన్న ప్రతినిధులు

**లేపాక్షి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీవీరభద్రస్వామి ఆలయాన్ని జి-20 విదేశీప్రతినిధులు సందర్శించారు. మంగళవారం సాయంత్రం కర్ణాటక రాష్ట్రం పావగడ నుండి లేపాక్షి ఆలయ సందర్శనకు జి-20 విదేశీ ప్రతినిధులు విచ్చేశారు.ముందుగా లేపాక్షి ఆలయం వద్దకు చేరుకున్న 29 మంది జి-20 విదేశీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తీక్, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులు, తదితరులు ఘనస్వాగతం పలికారు. అనంతరం పూలమాలలతో వారిని సత్కరించి పూర్ణకుంభంతో జి-20 విదేశీ ప్రతినిధులకు ఆహ్వానం పలికారు. ఆ తరువాత లేపాక్షి ఆల యంలోకి వెళ్లిన జి-20 విదేశీ ప్రతినిధులకు అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా ఆర్కియాలజిస్టులు సూర్యప్రకాష్,కమలహాసన్ ≫2



మంగళవారం లేపాక్షి ఆలయ చరిత్ర తెలుసుకుంటున్న జి-20బృందం

# 'లేపాక్షి'ని సందర్శించిన జి-20 బృందం

లేపాక్షి ఆలయ ప్రాశస్త్యం, చరిత్ర, దేవాలయం నిర్మాణం, కట్టడాలు, సభామండపం, విజయనగర సామ్రాజ్యంలో ఆలయానికి వున్న ప్రాశస్త్యత, కుడ్య వర్ణచిత్రాలు, శిల్పసంపద, వాస్తు నిర్మాణశైలి, వ్యాపార, వాణిజ్య, ఆధ్యాత్మిక కళలకు ఉన్న కీర్తి, ఏకశిలా గణేషుడు, నాగలింగం విశిష్టత, నాట్యమండపం, సీతమ్మపాదం, భోజనశాల, వేలాడే స్తంభం, 680 స్తంభాలు, తదితర విషయాలను జి-20 విదేశీ ప్రతినిధులకు తెలియచేశారు. ఈ సందర్భంగా లేపాక్షిఆలయాన్ని సందర్శించిన జి-20 విదేశీ ప్రతినిధులు ఆలయం అద్భుతమని పేర్కొన్నారు. ముఖ్యంగా వేలాడే స్తంభాన్ని చూసి వారు ఆశ్చర్యపోయారు. ఏకశిలా గణేషుడు, నాగలింగం విశిష్టత, శిల్పకళా సంపద, చరిత్ర గురించి తెలుసుకుని ఆశ్చర్యచకితులయ్యారు. రాతిపైన చెక్కిన తెలుగు అక్షరాలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. రామాయణం కాలం నాటి చరిత్ర తెలుసుకోగా జటాయువు పక్షి విగ్రహం చూసి పరవశులయ్యారు. ఏకశిలా గణేషుడు, నాగలింగం, వేలాడే స్తంభం, తదితర స్థలాల్లో జి-20 విదేశీ ప్రతినిధులు సెల్ఫీలు దిగారు. లేపాక్షి ఆలయం సందర్శన సందర్భంగా తిలకించిన దృశ్యాలను వారి సెల్‌ఫోన్లలో బంధించారు. లేపాక్షి ఆలయాన్ని సందర్శించడం పట్ల వారంతా సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం లేపాక్షి ఆలయం నుండి బయలుదేరి వెళ్లి అతి పెద్ద ఏకశిలానంది విగ్రహాన్ని జి-20 విదేశీ ప్రతినిధులు తిలకించారు. జి-20 విదేశీ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్, పెనుకొండ సబ్‌కలెక్టర్, అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్‌ఇండియా ఉన్నతాధికారులు, తదితరులు వీడ్కోలు పలికారు. జి-20 విదేశీ ప్రతినిధులు లేపాక్షి పర్యటన సందర్భంగా జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ సింగ్ ఆధ్వర్యంలో పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో అమరావతి సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా సూపరింటెండెంట్ డాక్టర్ గోపినాథ్‌జన, డిప్యూటీఎస్ఇ కె.వీరాంజినేయులు, ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అసిస్టెంట్ సూపరింటెండెంట్‌లు డివిబోయి, పి.శ్రీనివాసరావు, ఎ.భానుప్రకాష్ వర్మ, అనంతపురం సర్కిల్ ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా కన్జర్వేషన్ అసిస్టెంట్ పి.బాలకృష్ణారెడ్డి, ఎఎస్‌పి రామకృష్ణప్రసాద్, డిఎస్‌పిలు భవ్య కిషోర్, టిడి. యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ప్యాకేజి

భక్తులు, యాత్రికుల కోసం ముందస్తు రిజర్వేషన్ టిక్కెట్‌లతో పాటు 1000 శీఘ్ర దర్శన టిక్కెట్‌లను ఏపిఎస్‌ఆర్టీసీ ఇప్పటికే అందిస్తుందన్నారు. అదే విధంగా ప్రముఖ దేవాలయమైన శ్రీశైలం వెళ్లే భక్తుల కోసం సరికొత్త ప్యాకేజీని ఏపిఎస్‌ఆర్టీసీ అందుబాటులోకి తీసుకు వస్తుందని ఏపిఎస్‌ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావు ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రం తాజా అప్పు రూ.4,42,442కోట్లు

ప్రభుత్వం చేస్తున్న అప్పులు మితిమీరి ఉంటున్నాయన్నారు. రుణం తెచ్చిన నిధుల వినియోగం కుడా సక్రమంగాలేదని ఆరోపించారు. రాష్ట్రాన్ని పూర్తిగా దివాళాతీయించే దిశలో సీఎం జగన్ ప్రభుత్వం ఉందన్నారు. కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం అప్పుల చిట్టాను పార్లమెంటు సాక్షిగా విప్పి చెప్పిందన్నారు. ఈ పరిస్థితులకు ఏపీ ప్రభుత్వం ఏం సమాధానం చెబుతుందని ప్రశ్నించారు.

# గూడు చెదిరె.. గుండెలు పగిలె!

శిథిలాల కింద చిక్కుకున్నవారి కోసం సహాయక సిబ్బంది గాలిస్తున్నారు. కొన్నిచోట్ల శిథిలాల అడుగు నుంచి బాధితులు ఆర్తనాదాలు చేస్తుండటంతో పరిస్థితి భయానకంగా మారింది. టర్కీలోని హతయ్ ప్రావిన్స్‌లో ఓపెట ఏడేళ్ల బాలికను శిథిలాల నుంచి రెస్క్యూ సిబ్బంది బయటకు తీయగా..ఆ బాలిక బయటకు రాగానే మా అమ్మ ఎక్కడ..? అని అడగటంతో రెస్క్యూ సిబ్బంది నివ్వెర పోయారు.

**తీవ్రంగా దెబ్బతిన్న లిమాక్ ఓడరేవు, గ్యాస్ పైపు లైన్లు:** మధ్యధరా సముద్రంలోని టర్కీ నగరం ఇసికందరన్‌లోని లిమాక్ ఓడరేవు భూకంపం వల్ల తీవ్రంగా దెబ్బతిన్నది. అక్కడ కంటైనర్లను ఉంచిన ప్రాంతంలో అగ్ని ప్రమాదం జరిగింది. దాంతో, భారీగా అగ్ని కీలలు ఎగిసి పడుతున్నాయి. టర్కీలోని విద్యుత్ వ్యవస్థ, సహజవాయు పైపు లైన్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. గాజియాంటెప్, హతే, కహ్రమన్మరస్ ప్రావిన్సులకు పైపులైన్ ద్వారా జరిగే గ్యాస్ సరఫరాలను నిలిపివేసినట్టు టర్కీ ప్రభుత్వరంగ పైప్‌లైన్ ఆపరేటర్ బోటాస్ తెలిపింది. కహ్రమన్మరాస్‌లోని పైప్‌లైన్ భూకంప కేంద్రానికి అత్యంత సమీపంలో ఉండటంతో తీవ్రంగా దెబ్బతిన్నదని తెలిపింది. దాంతో, ఆస్పత్రులు, ఆహారశాలలకు గ్యాస్ సరఫరా, విద్యుత్ పునరుద్ధరణకు అత్యవసర సేవల కింద చర్యలు చేపట్టామని అధికారులు తెలిపారు. తమ మొబైల్ విద్యుత్ ప్లాంట్లను ఆయా ప్రదేశాలకు పంపినట్లు టర్కీ విద్యుత్ కార్పొరేషన్ తెలిపింది.

**కూలిన జైలు భవనం, పారిపోయిన ఐఎస్ ఉగ్రవాదులు :** సిరియాలో భూకంపం ఓవైపు అక్కడి ప్రజల జీవితాల్లో విషాదం నింపగా..మరోవైపు భూకంపానికి ఓ జైలు భవనం కూలిపోగా.. అదే అదనుగా భావించిన ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు జైలు అధికారులకు షాకిచ్చి తిరగబడి పారిపోయారు. నైరుతి సిరియాలోని రాజో ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. అక్కడి జైలులో దాదాపు 2వేలమంది ఖైదీలున్నారు. వారిలో దాదాపు 1300మంది ఐఎస్ ఉగ్రవాదులే. భూకంపానికి జైలు భవనం కూలిపోవడంతో అందులోని ఖైదీలు కొందరు తిరగబడ్డారు. ఆ క్రమంలో 20మంది ఐఎస్ ఉగ్రవాదులు పారిపోయారని జైలు అధికారులు తెలిపారు. జీహాదీలను విడిపించడం కోసం కొన్ని వారాల క్రితం అక్కడి రాజో జైలుపై దాడి జరిగింది. వారాల వ్యవధిలోనే భూకంపం రావడంతో తాజా ఘటన జరిగింది.

**టర్కీ, సిరియాలకు భారత సహాయక బృందాలు:** భారీ భూకంపంతో అల్లకల్లోలంగా మారిన టర్కీ, సిరియా దేశాల్లోని ప్రజల్ని కాపాడేందుకు భారత ప్రభుత్వం తనవంతు సాయాన్ని అందిస్తోంది. శిథిలాల్లో చిక్కుకున్న బాధితుల్ని వెలికి తీసేందుకు నిపుణులైన ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, వాటికి అవసరమైన పరికరాలు, బాధితులకు ఔషధాలు, ఇతర సామగ్రిని భారత ప్రభుత్వం పంపిస్తోంది. ఇప్పటికే రెండు బృందాలు టర్కీకి చేరుకున్నాయి. మంగళవారం ఉదయం వాయుసేనకు చెందిన సీ17ఐఎఎఫ్ విమానంలో 50మంది సిబ్బంది దీతోపాటు అవసరమైన సామగ్రినిపంపించారు. ఆ తర్వాత కాసేపటికే రెండో విమానం కూడా బయలుదేరింది. వైద్యులు, ఇతర సహాయక సిబ్బందితో మరో రెండు విమానాలను కూడా పంపించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. టర్కీ, సిరియాల్లో సహాయక చర్యలను భారత విదేశాంగశాఖ పర్యవేక్షిస్తోంది. టర్కీ, సిరియాలకు సహాయక బృందాలను పంపిస్తామని ప్రధానమంత్రి కార్యాలయం(పిఎంఒ) ఇప్పటికే ప్రకటించింది.

# 'అప్పర్ భద్ర'తో ముప్పు!

భద్ర, మేజర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా తుంగ, భద్ర నదుల నుంచి నీటిని తోడి కర్ణాటకలోని చిత్ర దుర్గ, తుమకూరు, దావనగెరె, చిక్కమంగళూరు జిల్లాలకు సాగు నీటిని అందించాలన్న లక్ష్యంగా ఉన్నారు. 2,25,515 హెక్టార్లకు సాగు నీరు అందించాలని పథకం రూపొందించారు. అందులో భాగంగా 367 చెరువులను కూడా నింపనున్నారు. భద్ర నదిపై కర్ణాటక నిర్మిస్తున్న అప్పర్‌భద్ర ఎత్తిపోతల పథకం పూర్తి అయితే హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సి, పోతిరెడ్డిపాడు, రాజోలుబండ డైవర్స్ స్కీం కింద ఉన్న ఆయకట్టు దెబ్బతింటుంది. ఈ విషయంలో ఆంధ్రతోపాటు తెలంగాణ కూడా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం విమర్శనాత్మకంగా మారింది. తుంగభద్ర జలాశయం నుంచి అనంతపురం జిల్లాకు హెచ్‌ఎల్‌సి, కర్నూలు జిల్లాకు ఎల్‌ఎల్‌సి ఉంది. తుంగభద్ర జలాశయంకు రాబోయే రోజుల్లో నీరుతగ్గితే.. ఆ ప్రభావం హెచ్‌ఎల్‌సి, ఎల్‌ఎల్‌సిపైనే కాకుండా హంద్రీ నీవాపై కూడా పడే అవకాశం ఉంది. అనంతపురం జిల్లాలోని 26,75,764 ఎకరాల సాగు భూమి ఉంది. ఇందులో 1,45,236 ఎకరాలకు సాగు నీరు అందుతోంది. హెచ్‌ఎల్‌సి ద్వారానే సాగు నీరు అందుతోంది. ఈ మధ్య కాలంలో హంద్రీనీవా వల్ల హెచ్‌ఎల్‌సి ఆయకట్టు పరిస్థితి, అనంత రైతుల పరిస్థితి మెరుగవుతూ వస్తోంది. ఈ నేపథ్యంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఒకవైపు రాయలసీమ రైతులకు ఉపయోగపడే విధంగా తుంగభద్ర వరద కాలువ లాంటి పథకాన్ని ప్రవేశ పెట్టి అందుకు అవసరమైన నిధులను బడ్జెట్‌లో కేటాయించి ప్రత్యామ్నాయంగా కర్ణాటక రైతులకు ఉపయోగపడే విధంగా ఏమైనాచర్యలు తీసుకుని ఉంటే బాగుండేది. రాయలసీమ డిక్లరేషన్ పేరుతో రాయలసీమ బిజెపి నాయకులు ఎన్నో హామీలు ఇచ్చారు. ఆ హామీలన్నీ ఏమయ్యాయని సీమ ప్రజానీకం నిలదీసే రోజులు దగ్గరున్నాయి. ఇదే సమయంలో ప్రస్తుత లోక్‌సభ సమావేశాలు జరుగుతున్నందున వైసీపీ, టీడీపీ లోక్‌సభ సభ్యులు ఇతరపార్టీల సభ్యులను కలుపుకుని ఈ సమస్యపై గట్టిగా నిలదీయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



ప్రమాణ స్వీకారం చేస్తున్న యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

## యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడిగా లక్కరాజు రామారావు

**విజయవాడ, జనవరి 7, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్టేట్ యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా లక్కరాజు రామారావు ఎన్నికయ్యారు. మంగళవారం ఆంధ్ర రత్న భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకార మహోత్సవంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి నాయకుడు ఒకనాడు యువజన కాంగ్రెస్‌లో చురుకుగా పాల్గొన్న కార్యకర్తలేనన్నారు. ఈ ప్రమాణ స్వీకారంలో పాల్గొన్న ప్రతి నాయకుడు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు తూచా తప్పకుండా ఆచరిస్తూ, పార్టీ ఎదుగుదలకు, పార్టీ ఉన్నతి గతులకు మీరు ఉపయోగపడితేనే పదవుల వెంట మీరు పరుగు తీయకుండా, పదవులే మీ చెంతకు వస్తాయన్నారు. యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బివి శ్రీనివాస్, జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ శ్రీకృష్ణ అల్లవారు, ఎఐసిసి కార్యదర్శులు మరియు ఏపి రాష్ట్ర కాంగ్రెస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఈ ప్రమాణ స్వీకార మహోత్సవంలో పాల్గొన్నారు.

# 'బాలాజీ రిజర్వాయర్' ఎండమావేనా?

వినియోగిస్తున్నారు. ఇదేగాక కల్యాణిడ్యామ్ నుంచి కూడా నీటిని పంపింగ్ చేసుకుంటారు. అయితే ప్రస్తుతానికి అవసరం లేనందున తిరుమలలో తాగునీటి సమస్య లేదు.

**శాశ్వతనీటి సమస్యపరిష్కారానికే 'బాలాజీరిజర్వాయర్':** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి చెంతకు దేశవిదేశాల నుంచి వస్తున్న భక్తుల తాగునీటి అవసరాలకు వర్షాభావ పరిస్థితుల్లోనూ నీటిసమస్య తలెత్తకుండా శాశ్వత సమస్య పరిష్కారానికి అటు రాష్ట్రప్రభుత్వ నీటిపారుదలశాఖ, ఇటు టిటిడి అధికారులు ఎన్టీరామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే తిరుపతికి సమీపంలోని రేణిగుంట మండలం కరకంబాడి గ్రామం వద్ద బాలాజీరిజర్వాయర్‌ను చేపట్టాలని ప్రతిపాదనలు,ఆలోచన వచ్చింది. ఈ ఆలోచనతో ఈ రిజర్వాయర్ పనులు చేపట్టేందుకు శేషాచలం అటవీప్రాంతంలో రిజర్వుఫారెస్టు అనుమతులు అవసరమయ్యాయి. ఈ అనుమతులకోసం చాలాకాలం కేంద్రప్రభుత్వం నుంచి వేచిచూడాల్సి వచ్చింది. గత తెలుగుదేశం ప్రభుత్వంలోని పాలకమండలి బాలాజీరిజర్వాయర్ నిర్మాణానికి అనుమతులు తీసుకుని చేపట్టింది. అయితే పూర్తిస్థాయిలో పనులు మొదలుకాలేదు. కరకంబాడి వద్ద ఈ రిజర్వాయర్‌ను3.082 టిఎంసిల నీటిసామర్థ్యంతో నిర్మిస్తే 1 టిఎంసి తిరుమల తాగునీటి అవసరాలకు మరో 2 టిఎంసిల నీటిని మల్లెమడుగు ప్రాజెక్టుకు పంపి అటు తాగునీరు ఇటు 55వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీరందించే అవకాశం ఉంటుందని భావించారు. ఇదే ఆలోచనతో టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి కూడా బాలాజీరిజర్వాయర్‌ను పూర్తిస్థాయిలో చేపట్టి పనులు పూర్తిచేసేందుకు సుముఖత చూపారు. ఈ విషయంగా మూడేళ్ళ క్రిందట నీటిపారుదలశాఖ ఇం జనీర్లు, టిటిడి ఇంజనీరింగ్ అధికారులతో కలసి రిజర్వాయర్‌ను పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి కూడా ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు ఆదేశించారు. నీటి ఎద్దడి తీవ్రరూపం దాల్చినా ఈ రిజర్వాయర్ నుంచి మల్లిమడుగు మీదుగా కల్యాణిడ్యామ్‌కు తరలించి 35కిలోమీటర్లు మేర క్యాచ్‌మెంట్ ఉంటుందని, తిరుమలకు లక్షమందికిపైగా భక్తులు చేరినా, 1టిఎంసి నీరు నిల్వఉంటుందని, అవసరమైన సమయంలో పంపింగ్ చేసుకునేందుకు వీలుగా ఉంటుందని తెలిపారు. టిటిడి బోర్డు ఈ రిజర్వాయర్‌కు నిధులు విడుదల చేసి ముందుచూపుతో వ్యవహరిస్తే తిరుమలకు రానున్న రోజుల్లో నీటిసమస్య ఎదురయ్యే పరిస్థితి ఉండదని ఇంజనీరింగ్ విభాగం నిపుణుల అభిప్రాయం. మరీ ఈ రిజర్వాయర్‌పై టిటిడి బోర్డు నిర్ణయం ఏమిటనేది చూడాల్సిందే.

# తెలంగాణలో తాజా కరోనా కేసులు-2

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి7:** రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసులు బాగా తగ్గాయి. మంగళవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 2 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,532 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 3916 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,84,28,185మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,394 మంది కోలుకోగా (99.51శాతం) మంగళవారం ఆరుగురు కోలుకున్నారు.

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:07/02/23

| DAY - SINGAM SERIES Dr No:173 | DAY - KUIL SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 459432 | 1st Prize Rs.100000/- 943851 |
| 2nd Prize Rs.7000/- 63507 | 2nd Prize Rs.7000/- 00924 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01140 06530 16661 16985 23150 | 34482 63753 73013 73638 78362 |
| 30219 32766 53492 70934 79306 | 83939 84752 87905 91940 96316 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0375 0557 0567 2818 3122 4102 5854 | 0048 0127 0873 2277 4164 4389 5175 |
| 6175 9239 9419 | 5215 5368 6163 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1255 2579 3548 5271 5423 6202 6247 | 0072 0287 0349 0682 1525 2626 5270 |
| 8428 8669 9970 | 5752 8200 9283 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0120 1690 3303 4653 6214 7720 8988 | 0050 1511 2633 4511 6209 6912 8681 |
| 0245 1731 3313 4835 6237 7776 9003 | 0305 1535 2686 4692 6213 7166 8824 |
| 0309 1859 3318 4879 6607 7988 9058 | 0374 1558 2851 4813 6242 7252 8880 |
| 0311 1905 3337 4971 6728 8109 9151 | 0383 1560 2921 5042 6298 7330 8897 |
| 0329 1949 3367 5263 6819 8141 9154 | 0687 1691 3026 5527 6353 7484 9071 |
| 0732 1969 3384 5294 6872 8200 9269 | 0693 1752 3069 5591 6390 7673 9121 |
| 0752 2093 3385 5383 6934 8316 9364 | 0787 1786 3207 5672 6420 7674 9636 |
| 0809 2291 3437 5533 7116 8404 9401 | 0819 1970 3268 5718 6467 7699 9759 |
| 0835 2321 3529 5633 7177 8594 9424 | 1043 2238 3422 5732 6637 7917 9940 |
| 0872 2436 3591 5636 7343 8686 9936 | 1118 2246 3861 5797 6668 7924 9969 |
| 0881 2651 3704 5732 7479 8733 | 1170 2288 3997 5939 6698 8016 |
| 1277 2846 3942 5734 7509 8814 | 1229 2447 4014 6096 6702 8233 |
| 1343 2904 3964 5855 7523 8947 | 1414 2458 4029 6137 6753 8279 |
| 1357 2960 4010 5857 7655 8955 | 1423 2547 4185 6166 6804 8380 |
| 1457 3229 4086 5872 7676 8983 | 1477 2556 4187 6167 6829 8511 |

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:07/02/23

| DAY - ROSA SERIES Dr No:173 | DAY - DEAR SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.100000/- 682928 | 1st Prize Rs.100000/- 845965 |
| 2nd Prize Rs.7000/- 26193 | 2nd Prize Rs.7000/- 77758 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 11177 17366 31503 34352 48843 | 01021 06582 08977 20128 24313 |
| 63158 63889 72914 74839 82670 | 29396 31687 59944 74198 74732 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0266 0428 2284 3434 4183 4662 5076 | 0700 2707 4122 5510 6147 7530 8211 |
| 6528 8171 8827 | 8746 8905 9053 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0595 1665 1961 2137 2242 3802 4560 | 2245 2276 2866 3016 4449 4524 4774 |
| 7103 7917 9931 | 5857 5917 7567 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0037 1995 3271 4760 6228 7263 8933 | 0062 1501 2649 4136 6187 7881 9702 |
| 0544 2089 3392 4769 6352 7274 9025 | 0098 1535 2777 4250 6448 8037 9739 |
| 0569 2456 3454 4859 6388 7749 9100 | 0222 1625 3193 4779 6514 8087 9741 |
| 0702 2502 3852 4905 6513 7827 9147 | 0244 1634 3242 4792 6684 8098 9761 |
| 0834 2515 3995 4974 6535 7828 9185 | 0311 1668 3262 5093 6799 8157 9833 |
| 1076 2604 4049 5089 6569 8157 9396 | 0583 1720 3294 5198 6834 8665 9883 |
| 1194 2632 4088 5255 6804 8287 9565 | 0638 1737 3338 5281 6897 8702 9914 |
| 1219 2803 4092 5321 6882 8393 9688 | 0832 1842 3367 5677 7085 8721 9920 |
| 1347 2851 4266 5358 6951 8404 9714 | 0838 1845 3411 5698 7102 8931 9947 |
| 1455 2990 4349 5490 6969 8544 9933 | 1244 1858 3412 5708 7204 9001 9970 |
| 1464 2999 4350 5594 7038 8570 | 1284 1999 3438 5785 7284 9112 |
| 1599 3029 4512 5954 7087 8613 | 1304 2005 3866 5895 7294 9178 |
| 1699 3089 4522 5984 7097 8636 | 1319 2060 3920 5950 7427 9183 |
| 1711 3146 4633 6092 7162 8656 | 1382 2333 3954 5954 7460 9414 |
| 1723 3163 4718 6101 7230 8831 | 1442 2403 4071 6023 7657 9434 |

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:07/02/23

| DAY - THANGAM SERIES Dr No:173 | DAY - VAIRAM SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.100000/- 374674 | 1st Prize Rs.50000/- 232687 |
| 2nd Prize Rs.7000/- 26223 | 2nd Prize Rs.7000/- 59746 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 31509 36771 42151 53069 58044 | 36404 53492 61519 74675 88845 |
| 71419 85534 89490 92448 96545 | 88923 90696 91506 93939 97784 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0536 0583 1950 2025 3947 4129 5575 | 0129 0754 3144 3534 3790 4671 6871 |
| 6336 6386 6886 | 7091 7870 9966 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2380 2630 4696 5070 5944 6303 6704 | 0832 4390 5087 6891 7023 7245 7467 |
| 9674 9812 9993 | 8422 8649 9808 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1662 3124 4423 6120 7123 8874 | 0069 1634 3412 4402 5689 6722 8302 |
| 0106 1759 3157 4570 6130 7144 8910 | 0125 1711 3544 4439 5723 6754 8365 |
| 0308 1851 3231 4619 6151 7332 9065 | 0135 1809 3601 4440 5775 6926 8456 |
| 0383 1865 3278 4728 6186 7621 9464 | 0321 1849 3614 4504 5853 6937 8711 |
| 0435 1953 3391 4831 6248 7806 9484 | 0433 1889 3763 4554 5898 7402 9022 |
| 0722 2000 3441 5114 6264 7843 9493 | 0746 1933 3800 4654 5899 7563 9111 |
| 0767 2261 3465 5228 6274 7852 9509 | 0826 1945 3804 4723 5953 7613 9117 |
| 0844 2361 3661 5371 6332 7930 9740 | 0899 2072 3893 4787 6068 7779 9305 |
| 0874 2386 3696 5424 6524 8146 9826 | 0982 2141 3964 4821 6101 7910 9405 |
| 0889 2535 3765 5457 6538 8199 9831 | 1050 2458 4055 4848 6225 8083 9792 |
| 0957 2611 4066 5478 6583 8240 | 1054 2558 4232 5144 6261 8112 |
| 1137 2649 4092 5688 6707 8364 | 1144 2632 4291 5240 6329 8138 |
| 1241 2717 4168 5762 6714 8685 | 1150 2955 4292 5254 6335 8172 |
| 1354 2959 4327 5775 6984 8788 | 1317 3054 4294 5280 6563 8216 |
| 1575 2982 4382 6068 7022 8822 | 1384 3383 4397 5505 6699 8228 |

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:07/02/23

| DAY - NALLANERAM SERIES Dr No:173 | DAY - MANI SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 477214 | 1st Prize Rs.50000/- 647509 |
| 2nd Prize Rs.7000/- 61925 | 2nd Prize Rs.7000/- 15782 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 12433 16305 17464 20728 27932 | 15455 15798 43432 46709 48317 |
| 34007 57367 64713 83543 93715 | 50412 67249 71110 81611 91856 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0918 2022 2029 2557 4291 4303 4426 | 1940 2217 5061 6728 6895 7000 7875 |
| 5672 7190 8799 | 9189 9550 9924 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0608 0818 1831 3276 4549 6045 6171 | 2433 2674 4025 5122 7956 8302 8734 |
| 6368 7109 7378 | 8997 9164 9252 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0060 1963 3498 4582 6279 7962 9244 | 0025 1085 2491 3860 5907 7280 8957 |
| 0132 2235 3508 4662 6286 8014 9306 | 0049 1349 2531 3905 6044 7562 9028 |
| 0228 2248 3618 4840 6336 8223 9333 | 0101 1355 2655 4015 6186 7772 9238 |
| 0272 2346 3626 4855 6378 8345 9381 | 0104 1366 2759 4024 6223 7844 9390 |
| 0285 2420 3735 4872 6420 8511 9436 | 0160 1448 2820 4100 6270 7898 9404 |
| 0360 2666 3796 5105 6520 8543 9576 | 0173 1606 2822 4479 6372 7996 9542 |
| 0463 2780 3813 5391 6545 8686 9655 | 0188 1770 2922 4665 6431 8014 9707 |
| 0580 2900 3862 5434 6588 8688 9732 | 0226 1777 2978 4789 6450 8055 9816 |
| 1058 2919 3966 5562 6647 8756 9778 | 0232 2008 3314 4816 6486 8185 9847 |
| 1130 2977 4151 5710 6715 8920 9925 | 0593 2015 3360 4856 6555 8211 9919 |
| 1241 2978 4330 5722 6865 9030 | 0634 2091 3370 4941 6612 8213 |
| 1280 3186 4393 5991 6959 9079 | 0638 2298 3444 5012 6955 8219 |
| 1328 3369 4411 6018 7039 9089 | 0752 2355 3528 5287 7190 8545 |
| 1353 3411 4419 6101 7335 9133 | 0907 2441 3562 5742 7193 8560 |
| 1741 3496 4566 6104 7629 9164 | 0940 2472 3640 5836 7242 8869 |

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:07/02/23

| DAY - KUMARAN SERIES Dr No:173 | DAY - VISHNU SERIES Dr No:173 |
|---|---|
| 1st Prize Rs.50000/- 928440 | 1st Prize Rs.50000/- 335200 |
| 2nd Prize Rs.7000/- 42628 | 2nd Prize Rs.7000/- 57758 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 02271 06626 11710 23300 43860 | 05416 23811 28245 32702 55566 |
| 60255 68421 71975 93289 96746 | 61396 69684 70352 83848 90235 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0073 0392 0570 0632 0901 2575 3763 | 1091 3757 4695 7145 7217 7881 8453 |
| 5218 5835 7907 | 8588 9525 9892 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0360 0376 0877 1659 5926 7167 8356 | 0845 2882 3445 3865 5201 6743 7016 |
| 8375 8961 9420 | 7795 8332 8869 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0007 1991 3223 4489 6214 8101 9369 | 0077 2353 4229 5745 7113 8438 9474 |
| 0058 2029 3297 4493 6247 8259 9415 | 0169 2436 4313 6031 7125 8441 9539 |
| 0142 2049 3344 4524 6457 8283 9426 | 0189 2458 4334 6105 7257 8508 9589 |
| 0284 2066 3400 4731 6506 8319 9491 | 0597 2538 4528 6374 7492 8733 9633 |
| 0319 2202 3472 4779 6581 8537 9510 | 0726 2566 4603 6438 7497 8756 9634 |
| 0738 2394 3553 4875 6805 8644 9760 | 1006 2660 4702 6472 7593 8793 9644 |
| 0984 2412 3682 4956 6936 8758 9792 | 1135 2678 4819 6537 7703 8908 9669 |
| 1031 2425 3736 4994 6963 8801 9814 | 1420 2725 4876 6598 7719 9021 9771 |
| 1210 2717 3784 5022 7023 8840 9845 | 1696 2747 4902 6699 7774 9024 9833 |
| 1730 2782 3830 5240 7083 8945 9906 | 1954 2875 5001 6801 7822 9043 9992 |
| 1770 2809 3935 5393 7315 9004 | 2053 3108 5133 6872 7838 9065 |
| 1840 2906 4097 5609 7369 9078 | 2055 3360 5191 6950 7979 9138 |
| 1875 3013 4184 5634 7880 9130 | 2175 3717 5355 7012 8003 9351 |
| 1978 3155 4243 5897 7902 9132 | 2336 3837 5382 7018 8284 9423 |
| 1985 3165 4249 6198 7921 9289 | 2352 3939 5486 7074 8401 9454 |

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:07/02/23

| SWARNALAXMI SERIES Dr No:173 | DAY - LION SERIES Dr No:32 |
|---|---|
| 1st Prize Rs.50000/- 237325 | 1st Prize Rs.50000/- 647839 |
| 2nd Prize Rs.7000/- 61301 | 2nd Prize Rs.7000/- 36607 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15611 26719 37946 48848 59310 | 14644 25417 36102 47204 58405 |
| 61102 72224 72546 83412 94523 | 58958 69583 71569 82242 93864 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0406 0477 0594 1158 4466 5490 5818 | 0461 1053 2892 3693 5031 5066 7411 |
| 7733 8719 8956 | 8121 8753 9435 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0865 1494 1530 3367 3579 3600 5804 | 1822 1825 2527 3124 6174 6387 6556 |
| 6693 7828 9996 | 6990 7087 7714 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0087 1249 2612 3738 5254 6735 9362 | 0055 1850 3457 4435 6067 7489 9020 |
| 0143 1304 2745 3907 5344 6746 9424 | 0175 1943 3496 4506 6151 7616 9086 |
| 0300 1309 3021 3909 5397 7096 9557 | 0252 2452 3849 4662 6239 7673 9167 |
| 0328 1381 3166 4076 6037 7690 9561 | 0598 2509 3907 4890 6444 7698 9458 |
| 0369 1470 3207 4503 6121 7726 9581 | 0625 2541 3945 4910 6469 7786 9525 |
| 0393 1598 3251 4605 6138 7735 9689 | 0879 2629 3969 5169 6608 7849 9655 |
| 0431 1650 3346 4671 6206 7774 9736 | 1131 2671 4026 5366 6651 8319 9694 |
| 0446 1758 3366 4712 6250 7898 9756 | 1146 2801 4028 5760 6707 8348 9772 |
| 0518 2080 3388 4867 6281 7983 9778 | 1158 2806 4051 5775 6772 8429 9816 |
| 0524 2083 3417 4909 6324 8070 9835 | 1338 3082 4215 5776 6841 8468 9957 |
| 0567 2143 3426 4918 6383 8157 | 1424 3273 4255 5796 6865 8533 |
| 0581 2175 3437 4926 6393 8463 | 1609 3393 4262 5825 7033 8648 |
| 0714 2198 3493 4950 6569 8698 | 1610 3417 4288 5858 7168 8776 |
| 0847 2314 3670 5021 6647 8992 | 1726 3418 4318 5899 7409 8835 |
| 1229 2360 3733 5247 6726 9092 | 1735 3446 4383 5950 7482 8920 |

# పెట్టుబడుల వరద

మొత్తంగా రూ.8.800కోట్లు పెట్టుబడి పెట్టాలని నిర్ణయించింది. మొదటి విడుతలో రూ.3,300కోట్లు పెట్టుబడిని ఈ ప్లాంట్‌కు పెడతారు. మొదటి దశలో ఏడాదికి ఒక మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు, రెండో విడుతలో ఏడాదికి రెండు మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు, మొత్తంగా ఏడాదికి మూడు మిలియన్ టన్నులు ఉత్పత్తులు జరుగుతాయి. ఈ ప్లాంట్ పనులు త్వరలో ప్రారంభమవుతాయని సమావేశంలో సీఎం జగన్ తెలిపారు. ఈ పనులను ప్రారంభించి నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. వెనుకబడ్డ రాయలసీమ ముఖచిత్రాన్ని మార్చే ప్రక్రియలో ఇదొక గొప్ప ప్రయత్నం అన్నారు. ప్రత్యక్షంగా. పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తుందన్నారు. జెఎస్ డబ్ల్యూ గ్రూప్ మొత్తంగా 22 బిలియన్ డాలర్ల కంపెనీ అన్నారు. స్టీల్, ఎనర్జీ తయారీ, సిమెంట్, పెయింటింగ్ రంగాల్లో గుర్తింపు ఉన్న కంపెనీ అన్నారు. ఈ కంపెనీ ఏడాది 27 మిలియన్ టన్నుల స్టీల్ ఉత్పత్తులు సాధించే దిశలో స్టీల్ ప్లాంట్‌ల్లో పెట్టుబడులు పెడుతుందన్నారు. కర్ణాటక, మహారాష్ట్ర, తమిళనాడు, ఛత్తీస్‌గడ్, ఒడిశాల్లో జెఎస్‌డబ్ల్యూకి కర్మాగారాలు ఉన్నాయన్నారు. 160 మెగా వాట్ల పంప్డ్ హైడ్రో స్టోరేజీ పవర్ ప్రాజెక్టుకు సమావేశం ఆమోదం తెలిపింది, ఈ ప్రాజెక్టుకు 6,300కోట్లు పెట్టుబడిని అదాని గ్రీన్ ఎనర్జీలిమిటెడ్ కంపెనీ పెడుతుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా 4వేల మందికి ప్రత్యక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా పెదకోటలో వేయి మెగావాట్లు, అనకాపల్లి, విజయనగరం జిల్లాల పరిధిలో రైనాడ వద్ద 600 మెగావాట్ల ప్రాజెక్ట్ 2024లో ప్రారంభించి. నాలుగేళ్ళలో పూర్తి చేయాలన్న లక్ష్యం నిర్దేశించారు. దీని ద్వారా 4,196 మిలియన్ యూనిట్‌ల విద్యుత్తు ఉత్పత్తి జరుగుతుందని సీఎం జగన్ తెలిపారు. హైడ్రో స్టోరేజీ ప్రాజెక్టుకు రూ.8,855 కోట్ల పెట్టుబడికి సమావేశంలో ఆమోదం లభించింది. ఎర్రవరం, సోమశిల వద్ద రెండు ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు షిర్డీ సాయి ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ ముందుకు వచ్చింది. తద్వారా ఎర్రవం వద్ద 1200 మెగా వాట్ల ఉత్పత్తి, సోమశిల వద్ద 900 మెగావాట్ల ఉత్పతికి ప్రాజెక్టలను నిర్దేశించి నిర్మిస్తారు. 2023 జూలైలో ఈ ప్రాజెక్ట్‌ను నిర్మాణాన్ని ప్రారంభించి విడుతల వారిగా డిసెంబరు 2028 నాటికి పూర్తి చేస్తారు. రామాయపట్టణంలో రూ.10వేల కోట్ల పెట్టుబడితో అకార్డ్ గ్రూప్ కాఫర్ కాథోడ్.రాడ్, సల్ఫూరిక్ యాసిడ్, సెలినియం ఖనిజాల ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయనుంది. అందుకు సమావేశం అనుమతి లభించింది. రూ.10వేల కోట్లు పెట్టుబడులతో కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల్లో గాలి, సూర్యరశ్మీ ద్వారా పవర్ ఉత్పత్తి అయ్యే ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తారు. విశాఖ పట్టణం కాపులప్పాడలో మరో 100 మెగా వాట్ల డేటా సెంటరు ఏర్పాటు చేస్తారు. ఇందుకు రూ.7,210కోట్లు పెట్టుబడి అవుతుంది. వింగ్‌టెక్ మొబైల్ కంపెనీ తిరుపతిలో 1489,223కోట్లు పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటు చేస్తారు. బోగాపురంలో 90 ఎకరాల స్థలంలో ఐటీ పార్కు ఏర్పాటు చేస్తారు. ఉప ముఖ్య మంత్రి బుడి ముత్యాలనాయుడు, ఆర్థిక, ప్రణాళికా శాఖల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి, వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్, పరిశ్రమలు, మౌలిక సదు పాయాలు, పెట్టుబడులు, ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్, ప్రభుత్వ ప్రధాన కార్యదరి ్శ డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, అటవీ పర్యావరణ, సైన్స్ టెక్నాలజీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్, పరిశ్రమలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కరికాల వలవెన్, రెవెన్యూశాఖ ఎస్పీసీఎస్ రజత్ భార్గవ్, ఇంధనశాఖ ఎస్పీసీఎస్ విజయానంద్, జీఏడీ ఎస్పీసీఎస్ కె.ప్రవీణ్‌కుమార్, ఆర్థికశాఖ ఎస్పీసీఎస్ ఎస్ఎస్ రావత్, జలవనరుల శాఖ చీఫ్ సెక్రెటరీ శశిభూషణ్ కుమార్, పరిశ్రమలశాఖ డైరెక్టర్ సృజన, ఏపీపీసీబీమెంబరు సెక్రటరీ ప్రవీణ్‌కుమార్, ఏపీ హైగ్రేడ్ స్టీల్ లిమిటెడ్ ఎండీ షన్మోహన్, ఎన్ఆర్‌డీఈడీసీఏపీ వీసీ అండ్ ఎండీ ఎస్ రమణారెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు,.

# 'అప్పురత్న'ఉండగా అభివృద్ధి శూన్యం: పవన్

న్నా కనీసం జీతాలు, పింఛన్లు ఇవ్వలేని దుర్భర పాలన సాగుతోందని, అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క నెల కూడా మొదటి తేదీన జీతాలను ఉద్యో గులు అందుకోలేక పోయారని ఆయన ఆరోపించారు. ఉద్యోగులు అందరూ మీకులాగ సంపన్నులు కాదని, వివిధ ఖాతాలు, కంపెనీలు తెరిచి వేల కోట్లు సంపాదించుకోలేదని ఆయన విమర్శించారు. నెల జీతంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఉద్యో గులు రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక నిర్వాకం వల్ల అప్పుల పాలు అవుతున్నారని, పింఛనర్లు అనారోగ్యానికి గురైనా వైద్యం చేయించుకోలేని దుస్థితిలో ఉన్నారని ఆయన అన్నారు. పోలీసులకు జీతాలే కాదు కనీసం టిఏలు, సరండర్ లీవులు కూడా మంజూరు చేయలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని ఆయన విచారం వ్యక్తం చేశారు భారీగా చేస్తున్న అప్పులు, రాబడులను ఈ ప్రభుత్వం ఏం చేస్తుందో కూడా తెలియడం లేదని, అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన కూడా లేకుండా నిధులు ఎటు మళ్లిస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఏప్రభుత్వ పని చేసినా బిల్లులు ఇవ్వకపోవడంతో కాంట్రాక్టర్లు కనీసం టెండర్లు కూడా వేయడం లేదని ఆయన ఆరోపించారు. రోడ్లు వేయడం లేదని, ఇరిగేషన్ ప్రాజెక్టల నిర్మాణం, మరమ్మత్తులు నిలిచిపోయాయని ఆయన వివరించారు. రైతలకు పెట్టుబడి రాయితీని ఇవ్వడంలేదని, విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ సక్రమంగా అమలుకావడం లేదని వివరించారు. ఇకనైనా పారదర్శకంగా ఆర్థిక పరిస్థితి, అప్పుల వివరాలు బహిర్గతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## వారం - వర్జ్యం

**8-2-2023 బుధవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తి ధనిష్ఠ
తదియ, తె.04-23; పుబ్బ సా.06-49
వర్జ్యం రా.02-31 ల 04-13
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్య సమస్యలుంటాయి. శుభ కార్యాలకు హాజరవుతారు. వాహన ప్రాప్తి.

**వృషభం:** ఆకస్మిక ప్రయాణం చేస్తారు. ధర్మ రక్షణకై పాటుపడతారు.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. శుభ వార్తలు వింటారు.

**కర్కాటకం:** వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**సింహం:** ఆదాయానికి తగిన ఖర్చులు. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**కన్య:** వృధా కాలక్షేపం చేస్తారు. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**తుల:** ఆలోచనలు ఫలించే సూచనలున్నాయి. దేవాలయాలు సందర్శిస్తారు. గృహ యోగం.

**వృశ్చికం:** విలాసవంతమైన జీవితం పట్ల మక్కువ ఏర్పడుతుంది. చర్చలు వాయిదా.

**వృశ్చికం:** అకారణంగా ఆందోళనకు లోనవుతారు. స్త్రీలకు శుభ యోగం.

**మకరం:** చిరు వ్యాపారులకు సామాన్యం. క్రీడాకారులకు ప్రోత్సాహం లభిస్తుంది.

**కుంభం:** ఉత్సాహంగా గడుస్తుంది. సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**మీనం:** విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. నూతన వ్యక్తులతో పరిచయం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సోలార్‌కిచ్చే భూములకు చట్టబద్ధమైన రక్షణ ఇవ్వాలి

● కంపెనీలకు వచ్చే ఆదాయం యేడాదికి రూ.1.50 కోట్లు ● రైతుకిచ్చేది యేడాదికి రూ.30వేలా? ● నెలకు రూ.30వేలు లీజు ఇవ్వాలి ● అదానీ సోలార్ ఎనర్జీ వరమా? శాపమా? ● సదస్సులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు



సదస్సులో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో :** గాలి, సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు కోసం రైతుల నుంచి లీజు పేరుతో తీసుకుంటున్న భూములకు చట్ట బద్ధమైన రక్షణ కల్పించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అదే విధంగా లీజు ఏడాదికి కాకుండా నెలనెలా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతపురం జిల్లాలో పెద్ద ఎత్తున ఏర్పాటవుతున్న సోలార్, విండ్ పవర్ వరమా..? శాపమా..? అన్న అంశంపై అనంతపురం నగరంలో ఎన్జీవో హోంలో సిపిఎం ఆధ్వర్యంలో సదస్సు జరిగింది. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలరంగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు వి.శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాయలసీమ ప్రాంతంలో ఏడాదిలో 300 రోజుల వరకు ఎండ బాగా ఉంటుందని కాకుండా ఎత్తైన ప్రాంతం కావడంతో విద్యుత్ ఉత్పత్తికి అనువైన ప్రాంతమని చెప్పారు. అందుకే ఈ ప్రాంతంలో పెద్ద ఎత్తున సౌర గాలి విద్యుత్ కేంద్రాల ఏర్పాటు జరుగుతోందన్నారు. అయితే ఈ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల కోసమని సేకరిస్తున్న భూమి గతంలో లాగా కాకుండా లీజు పద్ధతిలో పెద్ద పెద్ద కంపెనీలకు కట్టబెట్టడం జరుగుతోందన్నారు. ఏడాదికి రూ. 30వేలు మాత్రమే రైతులకు లీజు ఇస్తున్నారన్నారు. ఇది కేవలం ఒప్పందం ద్వారానే జరుగుతోందని చెప్పారు. ఏదైనా సమస్య వచ్చి లీజు చెల్లించకపోతే రైతు అడగటానికి వీల్లేకుండా ఉన్నందున చట్టబద్ధమైన రక్షణను ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ఒక్క మెగావాట్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటే ఐదు ఎకరాల విస్తీర్ణం అవసరమవుతుందని చెప్పారు. దీని ద్వారా 20వేల నుంచి 25వేల యూనిట్లు ఉత్పత్తి జరుగుతుందన్నారు. దీని వల్ల కంపెనీకి నెలకు ఆరేడు లక్షల ఆదాయం ఉంటుందని కంపెనీలు చూసి ఆడిటర్లు చెబుతున్న లెక్కలని తెలిపారు. దీని ద్వారా ఏడాదికి ఒకటిన్నర కోటి రూపాయల వరకు ఆదాయం సమకూరుతోందన్నారు. అయితే రైతుకు ఎకరానికి లీజు కింద ఏడాది మొత్తానికి ఇసుత్నున్నది కేవలం రూ.30వేలు మాత్రమేనని చెప్పారు. ఇది సరైంది కాదని నెలకు రూ.30వేలు ఇవ్వాలని డిమాండ్ చేయాల్సిన అవసరముందని తెలిపారు. యూనిట్‌కు రూ.1.99 అయితే సరిపోతుందని సెకీ సంస్థ చెబుతోందని గుర్తు చేశారు. అయితే ఇప్పుడు చేసుకున్న ఒప్పందం ప్రకారం అదాని సంస్థకు చెల్లిస్తున్నది రూ.2.49 అని వివరించారు. ఈ ధరకే చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు విద్యుత్‌నివ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఈ పరిశ్రమలకు రూ.7లకు పైగా యూనిట్‌కు ఇస్తున్నారని పేర్కొన్నారు. దీనికితోడు ట్రూ ఆఫ్ పేరుతో అదనపు బాదుడు వేస్తుండటంతో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతపడుతూన్నాయని చెప్పారు. వీటికి రూ.2.49తోనే విద్యుత్‌ను అందివ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా కాలానుగుణంగా విద్యుత్ ధరలను ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ సమీక్షించి ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అంశాలపై రైతుల్లోనూ, ప్రజల్లోనూ అవగాహన కల్పించి పోరాటాలకు సన్నద్ధం చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు జి.ఓబులు మాట్లాడుతూ జిల్లాలో పెద్ద ఎత్తున పవన, గాలి విద్యుత్‌ప్లాంట్ల ఏర్పాటు జరుగుతోందన్నారు. ఇప్పుడు ఇస్తున్న లీజు ఏ మాత్రం సరిపోదని, దీన్ని పెంచే విధంగా ఒత్తిడి పెంచాల్సిన అవసరముందన్నారు. జిల్లా కార్యదర్శి వి.రాం భూపాల్ మాట్లాడుతూ జిల్లాలో 3.16 లక్షల ఎకరాల భూములను సోలార్‌ప్లాంట్ల ఏర్పాటు కోసం కేటాయించడం జరిగిందన్నారు. ఇంత పెద్ద ఎత్తున భూములను ఆదాని వంటి కంపెనీలకు ప్రభుత్వాలు కట్టబెడుతున్నాయన్నారు. తద్వారా ఉపాధి కోల్పోతున్న వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కొన్ని ప్రాంతాల్లో గ్రామాలకు గ్రామాలే సోలార్ పరిశ్రమల కిందపోతున్నాయన్నారు. అయితే ఆ ప్లాంట్లలో లభిస్తున్న ఉపాధి ఏమి ఉండటం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సావిత్రి, ఓ. నల్లప్ప, బి.శ్రీనివాసులు, సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి, ఆర్వి.నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను నిలబెట్టిన చదరంగ క్రీడాకారిణి కోలగట్ల మీనాక్షి



చదరంగ క్రీడాకారిణి కోలగట్ల మీనాక్షిని అభినందిస్తున్న సీఎం జగన్

**విజయవాడ.ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్ర ప్రతిష్టను నిలబెట్టిన చదరంగ క్రీడాకారిణి కోలగట్ల మీనాక్షికి ఏపీ సీఎం జగన్ వరజల్లు కురిపించారు. మీనాక్షికి విశాఖపట్టణంలో 1000 చదరపు గజాల ఇంటిస్దలం, ఆమె చెస్‌లో కేరీర్‌ను కొనసాగించేందుకు కార్పస్‌గా రూ.కోటి నిధిని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇప్పటికే పలు జాతీయ, అంతర్జాతీయ స్దాయిలో రికార్డులను చదరంగం ఆటలో మీనాక్షి నెలకొల్పారు. ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాలపురస్కార్-2023కు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచేతుల మీదుగా అందుకున్నారు. ప్రపంచ నెంబరు1 అండ్ 12 గర్ల్స్ చెస్(ఫిడే ర్యాంకింగ్స్), వరల్డ్ నెంబరు1 అండర్ 11గర్ల చెస్ 2022 వరల్డ్ నెంబరు2 అండర్10 గర్ల్స్ చెస్ డిసెంబరు2021, ఉమేన్ ఫిడే మాస్టర్ 2022, ఉమెన్ క్యాండిడేట్ మాస్టర్: 201 టైటిల్స్‌ను మీనాక్షి గెలుచుకుంది. వీటితో పాటు రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్దాయిలో ఇతర పథకాలు గెలుచుకుంది. ఆమె సీఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో కలుసుకుంది. ఆ చిన్నారిని అభినందించిన సీఎం జగన్ చదరంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఆమె మరిన్ని ఉన్నత పథకాలు సాధించడానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ఆమె పలు రాయితీలతో పాటు ఇంటిస్థలం, కార్పస్ ఫండ్‌ను ప్రకటించారు.

## పార్వతీపురం జిల్లాలో ఏనుగుల దాడి: ట్రాకర్ మృతి



లక్ష్మీనారాయణ(ఫైల్)

**పార్వతీపురం (విజయనగరం) ప్రభాతవార్త:** పార్వతీపురం మన్యం జిల్లాలోని ప్రజలు ఏనుగుల భయంతో బెంబేలెత్తిపోతున్నారు. ఒక ఏనుగు కాదు.. రెండు ఏనుగులు కాదు.. ఏకంగా ఏనుగుల గుంపుల సంచారంతో గజగజ వణికిపోతున్నారు. దీంతో వీటి నుంచి ప్రజలను కాపాడటానికి ట్రాకర్లబృందం బరిలోకి దిగుతోంది. తాజాగా ఏనుగుల గుంపు జనవాసంలోకి రాగా.. వాటిని తరిమికొట్టేందుకు ట్రాకర్ల బృందం సిద్ధమైంది. ఈ క్రమంలో ఏనుగులు వారి పైకి దూసుకురావటంతో వాటి దాడికి ఓ ట్రాకర్ ప్రాణాలు కోల్పోయారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ఏనుగుల దాడిలో లక్ష్మీనారాయణ అనే ట్రాకర్ ప్రాణాలు కోల్పోయారు. సోమవారం రాత్రి వేళ పసుకిడి గ్రామ సమీపంలో జరిగింది ఈ ఘటన. సోమవారం సాయంత్రం పసుపుడి గ్రామానికి సమీపంలోకి ఏనుగులు గుంపు వస్తోందని ట్రాకర్ల బృందానికి సమాచారం అందింది. సమాచారం రావటంతో ట్రాకర్ల బృందం అక్కడికి చేరుకుంది. ఏనుగుల గుంపును గ్రామం నుంచి దూరంగా తరిమి కొట్టేందుకు ట్రాకర్ల బృందం ప్రయత్నించింది. దీంతో ఏనుగుల గుంపు ట్రాకర్ల బృందం వైపు దూసుకొచ్చింది. ఏనుగులు దూసుకురావటం గమనించిన ట్రాకర్లు ఏనుగుల నుంచి తప్పించుకునేందుకు పరుగులు తీశారు. ఆ ప్రాంతంలో పత్తి పంటలు ఉండటంతో పరుగెత్తడం ట్రాకర్లకు కష్టమైంది. పత్తి మొక్కలు వారి కాళ్లకు అడ్డు తగిలాయి. పత్తిచేనులో లక్ష్మీనారాయణ వేగంగా పరుగెత్తలేక కింద పడిపోయారు. వెంటనే అతనిని ఏనుగుల గుంపులోని ఓ ఏనుగుతొక్కింది. దీంతో అక్కడికక్కడే ఆయన ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ రేంజ్ అధికారులు ప్రమాద స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఏనుగుల సంచారంతో ఆ ప్రాంత ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మృతుడు లక్ష్మీనారాయణది శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం సవర తిడ్డిమి గ్రామం. ఇతను అటవీ శాఖలో పొరుగు సేవల ఉద్యోగిగావిధులు నిర్వర్తిస్తున్నారు. కుటుంబానికి ఆసరాగా నిలుస్తాడనుకున్న కుమారుడు మరణించటంతో అతని తల్లిదండ్రులు శోక సముద్రంలో మునిగిపోయారు.


## డిఆర్ఎం ఆదేశాల బేఖాతరుపై మజ్దూర్ యూనియన్ ఆకస్మిక మౌనపోరాటదీక్ష

### డిఆర్ఎం హామీతో నిరసన విరమణ



మౌనపోరాట దీక్ష చేస్తున్న విజయకుమార్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** రైల్వే కార్మిక సమస్యల పరిష్కారం విషయమై దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజనల్ యాజమాన్యం అవలంభిస్తున్న నిర్లక్ష్య వైఖరికి, జాప్యానికి నిరసనగా మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్ వినూత్న నిరసనకు దిగారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో 2022 మార్చి నుంచి జరుగవలసిన సాధారణ బదిలీలు, అలాగే మెకానికల్, సి అండ్ డబ్ల్యూ, విద్యుత్ విభాగాలలో గత ఏడాది డిసెంబర్ 31 నాటికి ముందు దాదాపుగా వంద మంది కార్మికులకు కల్పించవలసిన పదోన్నతులపై గతంలో అనేక పర్యాయాలు డిఆర్ఎం కె. వెంకటరమణారెడ్డి, సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఇంత వరకు ఎలాంటి స్పందన లేకపోవడంతో కార్మికులు తమ రిటైర్‌మెంట్ ప్రయోజనాలను సైతం కోల్పోవలసి వస్తుందని వంటి తదితర తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్ సహాయ కార్యదర్శి మస్తాన్ వలీలు మంగళవారం స్తానిక డిఆర్ఎం రమణారెడ్డి ఛాంబర్ ఎదుట, తమ డిమాండ్లకు సంబంధించిన ప్లకార్డును ప్రదర్శిస్తూ మౌన పోరాట దీక్షకు దిగి తమ నిరసన వ్యక్తం చేశారు. ముందస్తుగా ఎలాంటి సమాచారం పొక్కనీయకుండా ఊహించని రీతిలో ఆకస్మికంగా జరిగిన ఈ నిరసన నుంచి తేరుకున్న రైల్వే యాజమాన్యం ఎట్టకేలకు దిగివచ్చి డిఆర్ఎం రమణారెడ్డి, యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్ కుమార్, సహాయ కార్యదర్శి మస్తాన్ వలిలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్ తమ నిరసనను తాత్కాలికంగా వాయిదా వేశారు. అనంతరం మధ్యాహ్నం జరిగిన మరో దఫా చర్చలలో వీలైనంత మేరకు సమస్యలు పరిష్కారంకాని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సూర్యనారాయణ, ఆయావిభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## పాలిటెక్నిక్ విద్యార్థులకు సెమికాన్ రంగంలో తక్షణ ఉపాధి

### సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాల చదలవాడ నాగరాణి

**విజయవాడ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త ప్రతినిధి:** పాలిటెక్నిక్ విద్యార్ధులకు సెమికాన్ రంగంలో తక్షణ ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని, సాంకేతిక విద్యాశాఖ సంచాలకురాలు చదలవాడ నాగరాణి తెలిపారు. ప్రపంచ ఐపి ఉత్పత్తుల దిగ్గజం స్మార్ట్ డివి టెక్నాలజీస్ చిత్తూరు జిల్లాలో స్థాపించనున్న సంస్థలో ఈ సంవత్సరం 600 మంది పాలిటెక్నిక్ చివరి సంవత్సరం విద్యార్థులు ఉద్యోగ అవకాశాన్ని అందుకోనున్నారని వివరించారు. స్మార్ట్ డివి టె క్నాలజీస్ ఈ నెలలో పాలిటెక్నిక్ విద్యార్ధులకు ప్లేస్మెంట్ డ్రైవ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో మంగళగిరి కమీషనర్ కార్యాలయం నుండి సోమవారం రాష్ట్రం లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులు, విద్యార్ధులతో ఆమె దృశ్య శ్రవణ విధానంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం కారణంగా సెమీకండక్టర్ రంగంలో విస్తృత ఉద్యోగావకాశాలు రానున్నాయన్నారు. స్మార్ట్ డివి టెక్నాలజీస్ నిర్వహిస్తున్న క్యాంపస్ డ్రైవ్‌లో అత్యధిక అవకాశాలు పొందగలిగేలా పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపల్స్‌కు దిశా నిర్దేశనం చేసామన్నారు. ఈ నెల 25వ తేదీన నిర్వహించనున్న రాత పరీక్షకు విద్యార్ధులను సన్నదమయ్యేలా ప్రత్యేక కార్యచరణ సిద్ధం చేసామన్నారు.

## శివరాత్రికి ప్రతిభక్తునికి సుదర్శనం

### మళ్లీ మళ్లీవచ్చేటట్లు క్యూలైన్లు

### ఉన్నతాధికారుల సూచనలతో ఏర్పాట్లు



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఇఒ సాగర్‌బాబు, ఇఇ మురళీధర్‌రెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 13 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు యుద్ధ ప్రాతిపదికపై ఏర్పాట్లు జరుగుతున్నాయని ఇఓ వికె సాగర్‌బాబు వివరించారు. మంగళవారం సాయంత్రం ఆలయ పరిపాలనా భవనంలోని సమావేశం హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఏర్పాట్లుకు సంబంధించి ఇఓ వి కె సాగర్‌బాబు, ఇఇ మురళీధర్‌రెడ్డి, డెప్యూటీ ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, డిఇఇ శ్రీనివాసులురెడ్డి, సూపరింటెండెంట్ లోకేష్‌రెడ్డిలు పలుఅంశాలను వివరించారు.

**రూ.4కోట్లతో ముమ్మర ఏర్పాట్లు:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏటా నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను 13 రోజుల పాటు నిర్వహించటం ఆనవాయితి అన్నారు. ఉత్సవాల రోజుల్లో నగరోత్సవానికి ప్రాధాన్యత అని వివరించారు. రూ.4కోట్ల బడ్జెట్‌తో ఏర్పాట్లు చేస్తున్నామని ఇఓ సాగర్‌బాబు వివరించారు. ఉత్సవాల్లో సమయపాలనతో జనం నచ్చే విధంగా మెచ్చెవిధంగా ఏర్పాట్లు చేస్తున్నామని వివరించారు. గతానుభవాలున్న ఇంజనీరింగ్ విభాగం ఇఇ మురళీధర్‌రెడ్డి తన సిబ్బందితో రేయింబవళ్ళు జిల్లా కలెక్టర్, ఎస్‌పి ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నామని ఇఓ వివరించారు. గతం కన్నా భిన్నంగా శివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించాలని రేయింబవళ్ళు ఏర్పాట్ల చేస్తున్నామని వివరించారు. ఏ నిర్ణయం అయినా ధర్మకర్తల మండలి తాము సంయుక్తంగా సమన్వయంతో చేపట్టి అమలు చేస్తున్నామని వివరించారు. ఏర్పాట్లలో అత్యధిక భాగం ఇంజనీరింగ్ విభాగానిదే అన్నారు. ఓ వైపు వచ్చిన భక్తుల వాహనాలను పార్కింగ్‌కు స్థలం అలాగే నాల్గవ గేటు నుంచి ప్రవేశం ఇబ్బందుల గురించి అవగాహన ఉన్న ఇంజనీరింగ్ విభాగం క్యూలైన్లలో ఒక సారి పదివేల మంది ఉండేటట్లు రూపకల్పన చేసినట్లు వివరించారు.

**స్వర్ణముఖిలో సరికొత్త సెట్టింగ్: ఇఇ :** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఏర్పాట్లుకు సంబంధించి ఇఇ మురళీకృష్ణారెడ్డి మాట్లాడుతూ స్వర్ణముఖి నదిలో సరికొత్త సెట్టింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వామి అమ్మవార్ల వినాయక ప్రతిమలను చలములో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. లేజర్ సెట్టింగ్ నాలుగు రోజులు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. 26 పనులు రూ.1.76 కోట్లతో చేపట్టామని వివరించారు. అలాగే అలయానికి అనుబంధంగా ఉన్న పది ఆలయాల్లో కూడా ఈ ఏడాది శివరాత్రికి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇఇ వివరించారు. స్థానికశాసనసభ్యులు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, బోర్డు సభ్యుల సూచనలతో ఏర్పాట్లు చేపట్టామన్నారు. ఇక ఈ ఏడాది భక్తులకు ఇబ్బంది లేకుండా రూ. కోటితో ధర్మకర్తల మండలి తీర్మానాలతో మూడు చోట్ల మరుగుదొడ్లను నిర్మిస్తున్నట్లు వివరించారు. కాగా మూడు ఆలయాలకు కుంభాభిషేకం నిర్వహించుటకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. సుమారు రూ. 4కోట్లతో కన్నప్ప కొండపై ఏర్పాటు చేసిన శివపార్వతులకు కొత్తగా లైటింగ్ ఏర్పాటు చేసామన్నారు. అలాగే అక్కడకు వెళ్ళటానికి మెట్టు ఏర్పాటు చేసామన్నారు. భక్తకన్నప్ప ధ్వజారోహణం సందర్భంగా వచ్చే భక్తులు అక్కడకు వెళ్ళి పట్టణ శోభను చూడవచ్చునని వివరించారు. ఇ ంజనీరింగ్ విభాగం చేపట్టిన 22 పనుల్లో 80శాతం పూర్తి అయ్యాయన్నారు. శివరాత్రి పర్వదినాన ఎలాంటి ఇబ్బంది లేకుండా అత్యవసర సమయాల్లో చర్యలు తీసుకొనుటకు వాకీటాకిలు అందిస్తున్నట్లు వివరించారు.

## వారంరోజుల ఆర్జితసేవల టిక్కెట్లు నేడు విడుదల

### లక్కీడిప్ విధానంలో 22నుండి 28వరకు సేవలు



**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వ రస్వామికి రోజువారీగా నిర్వహించే ఆర్జితసేవలకు సంబంధించి ఈనెల 22వతేదీ నుండి 28వరకు టిక్కెట్లును టిటిడి నేటి ఉదయం 10గంటలకు విడుదల చేస్తోంది. ఈ టిక్కెట్లను పూర్తిగా లక్కీడిప్ విధానంలో కేటాయిస్తున్నారు. గతంలో నిర్ణయించిన మేరకు 22వతేదీ నుంచి ఆనందనిలయం బంగారుతాపడం పనులకు బాలాలయం ఏర్పాటు, భక్తుల అనుమతి తదితర విషయాలతో ఆన్‌లైన్‌లో ఆర్జితసేవల టిక్కెట్లు విడుదల చేయలేదు. ఈ కార్యక్రమం వాయిదాపడటంతో ఆ వారంరోజులకు సంబంధించిన ఆర్జితసేవల టిక్కెట్లను బుధవారం(నేడు) ఉదయం 10గంటలకు లక్కీడిప్ విధానం ద్వారా భక్తులకు టిక్కెట్లకోటాను విడుదల చేస్తోంది. అలాగే కల్యాణోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ, సహస్రదీపాలంకార సేవ వర్చువల్ విధానంలో దర్శన టిక్కెట్లను గురువారం ఉదయం విడుదల చేయనుంది. ఈ టిక్కెట్లన్నీ పూర్తిగా సామాన్యభక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా టిటిడి అధికారులు చర్యలు తీసుకున్నారు. రానున్న వారంరోజులు 22వ తేదీ నుంచి 28 వరకు సంబంధించి ఈ సేవా టిక్కెట్లు ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో భక్తులు నేరుగా బుక్‌చేసుకునే సదుపాయం కల్పించారు. భక్తులు 'తిరుపతిబాలాజీ. ఎపి.జివోవి,ఇన్' వెబ్‌సైట్‌ద్వారా బుక్‌చేసుకోవాలి. ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ డిప్ విధానంలో గృహస్థులకు టిక్కెట్లు పొందినవారి జాబితాను వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. గృహస్థులకు ఎస్ఎంఎస్, ఈ మెయిల్ ద్వారా తెలియజేస్తారు. టిక్కెట్లు పొందిన భక్తులు రెండు రోజుల్లో నగదు చెల్లించాల్సి వుంటుంది.

## రెడీమేడ్ దుస్తుల తయారీదారులకు ఆప్కో ఆహ్వానం

**విజయవాడ,ఫిబ్రవరి 7 ,ప్రభాతవార్త ప్రతినిధి:** రెడీమేడ్ దుస్తులు కుట్టించేందుకు ఆసక్తి కలిగిన ఏజెన్సీల నుండి రాష్ట్ర చేనేత పారిశ్రామికుల సహకార సంఘం లిమిటెడ్(ఆప్కో ) దరఖాస్తులను ఆహ్వానిస్తోందని సంస్థ ఎండి ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ పేరు, చిరునామా, జిఎస్‌టి, పాన్ నెంబర్, అనుభవం, అందుబాటులో ఉన్న యంత్రాలు, సిబ్బంది సంఖ్య టర్నోవర్, టెలిఫోన్ నెంబర్, మెయిల్ ఐడి వంటి పూర్తి వివరాలతో ఆప్కో కేంద్ర కార్యాలయానికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. పిల్లల నుండి పెద్దల వరకు అన్ని రకాల రెడీమేడ్ వస్త్రాలను ఆప్కో సిద్ధం చేయాలని నిర్ణయించింది. ఫిబ్రవని 11వ తేదీ లోపు విజయవాడ ఏలూరు రోడ్డు, రామమందిరం సమీపంలోని కేంద్ర కార్యాలయానికి తమ ఆసక్తిని వెల్లడిస్తూ వివరాలను అందచేయాలని, మరింత సమాచారం కోసం ఆఫీసు పనివేళల్లో ఎప్పుడైన సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఆప్కో వస్త్రాలకు ఉన్న డిమాండ్ రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. నేత రేడిమెడ్ దుస్తుల పట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతుందని వివరించారు.

## అన్నీ ఘన ఇంధన దశలే

### షార్‌లో ఎస్ఎస్ఎల్‌వి డి2 అనుసంధానం పనులు



**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ఈ నెల 10న ప్రయోగించనున్న ఎస్ఎస్ఎల్‌వి డి2 రాకెట్‌కు సంబంధించి అనుసంధానం పనులు వేగంగాజరుగుతున్నాయి. ఈ రాకెట్‌ను మూడు ఘన ఇంధన దశలతో రూపొంది స్తున్నారు. సాధారణంగా ఘన ఇంధనంతో పాటు ద్రవ, క్రయోజనిక్ ఇంజన్లు కూడా వివిధ రాకెట్లలో అమరుస్తారు. ఎస్ఎస్ఎల్‌వి చిన్నరాకెట్ కావడం వల్ల కేవలం ఘన ఇంధన దశలే ఉన్నాయి. ఈ కారణంగా కౌంట్‌డౌన్ ప్రక్రియ కూడా అతి తక్కువ సమయంలోనే ముగుస్తారు. ముందుగానే ఘన ఇంధనాన్ని నింపిన దశలను ఇప్పటికే మొదటి ప్రయోగ వేదికకు తరలించిన కారణంగా అక్కడ తుది ఏర్పాట్లు జోరందుకున్నాయి. ఈ దశలకు పైభాగానే హీట్ షీల్డ్‌ను అమర్చడం, అందులో భూపరిశీలన ఉపగ్రహం ఈఓఎస్ 07తో పాటు మరో రెండు మైక్రో ఉపగ్రహాలను అమర్చి ప్రయోగానికి సిద్ధం చేయడమే మిగిలింది. శ్రీహరి కోటలో ఈ ఏడాది ఇది మొట్టమొదటి రాకెట్ ప్రయోగం. ఇక్కడి నుంచి ఇక మరిన్ని ప్రతిష్టాత్మక ప్రయోగాలు 2023లో జరపనున్న శాస్త్రవేత్తలు తొలి ప్రయోగాన్ని విజయంతో ప్రారంభించాలని ఉవ్విళ్లూరుతున్నారు. ఎస్ఎస్ఎల్‌వి డి2లో ప్రయోగించనున్న మూడు ఉపగ్రహాల బరువు 334కిలోలుగా ఇస్రో ప్రకటించింది. ఇంతకు ముందు ఎస్ఎస్ఎల్‌వి డి1ప్రయోగంలో లోటుపాట్లను సవరించి దీన్ని మళ్లీ త్వరితగ తిన రూపొందించారు. ఈ ప్రయోగం సక్సెస్ సాధిస్తే వరుసగా ఇటువంటి స్మాల్ శాటిలైట్ లాంచ్ వెహికల్స్‌ను పదేపదే ప్రయోగించుకునే అవకాశం ఇస్రోకి వస్తుంది. చిన్న ఉపగ్రహాలను తక్కువ ఎత్తులో ప్రవేశపెట్టడం ఈ రాకెట్ ప్రయోగ లక్ష్యం.



## టిటిడి సువాసనల అగరబత్తీలకు రెండోప్లాంట్


### ఏడురకాల అగరబత్తీలకు భలే డిమాండ్

**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి మూలవిరాట్టుతోబాటు ఉప ఆలయాల్లోని దేవతల విగ్రహాలకు, ఉత్సవమూర్తులకు అలంకరించిన తరువాత తీసేసే సువాసనల పుష్పాలతో తిరుమల తిరుపతి దేవస్థానం అగరబత్తీలు తయారుచేసి విక్రయాలు చేస్తోంది. ఈఅగరబత్తీలు సహజసిద్ధంగా మరింత సువాసనలు వెదజల్లుతుండటంతో దేశవిదేశాల్లోని భక్తులు తిరుమల పర్యటనలో అగరబత్తీలు తమవెంట తీసుకెళుతున్నారు. ఇప్పటికీ టిటిడి ఏడు రకాల బ్రాండ్లతో అగరబత్తీలు తయారుచేసి విక్రయిస్తోంది. తిరుపతిలోని ఎస్వీగోశాల ప్రాంగణానికి సమీపంలో ఈ ప్లాంట్ తయారీ ఉంది. ఇక్కడ రోజువారీగా తయారైన అగరబత్తీలు తిరుమల, తిరుపతితోబాటు తెలుగు రాష్ట్రాల్లోనూ, కర్ణాటకలోనూ విక్రయాలు చేస్తున్నారు. ఇప్పుడు భక్తుల నుంచి వస్తున్న డిమాండ్‌ను బట్టి అగరబత్తీలు తయారీకి రెండోప్లాంట్ ఏర్పాటుచేసేదిశగా టిటిడి అడుగులేస్తోంది. ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకుంటోంది. ఈ విషయంగా మంగళవారం టిటిడిజెఇఓ సదాభార్గవి అగరబత్తీల తయారీ ప్లాంట్‌ను సందర్శించారు. ఇక్కడ జరుగుతున్న అగరబత్తీల తయారీ, ఉద్యోగుల పనితీరును పరిశీలించారు. టిటిడి గోశాలలో నిర్మిస్తున్న రెండోప్లాంట్ నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేదిశగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ తయారీలో అవసరమైన పుష్పాలను, పూల సరఫరాచేపట్టేందుకుచూడాలని అధికారులకు ఆదేశించారు.

## నెలరోజుల్లో కర్ణాటకలో పోటీచేసే స్థానాలు చెబుతా

### ప్రజలకు మరింత సేవచేసే భాగ్యం కలగాలని వేడుకున్నా :తిరుమలలో గాలి జనార్ధన్‌రెడ్డి

**తిరుమల,ఫిబ్రవరి 7ప్రభాతవార్తప్రతినిధి:** 'కల్యాణరాజ్యప్రగతిపక్ష' పేరున కర్ణాటకలో స్థాపించిన కొత్త పార్టీతరపున రానున్న ఎన్నికల్లో పోటీచేసే స్థానాలను స్పష్టం చేస్తానని ఆ పార్టీ అధినేత గాలిజనార్ధనరెడ్డి తెలిపారు. కర్నాటకలో ప్రారంభించిన కొత్తపార్టీ రానున్న ఎన్నికల్లో పోటీచేసేందుకు ఇప్పటికే ప్రచారం ప్రారంభించానన్నారు. ఎన్నికలకు మరో నాలుగునెలలు సమయం మాత్రమే ఉండటంతో ,గెలిచే అవకాశాలు ఉన్న స్థానాల్లోనే అభ్యర్థులను నిలుపుతామని వెల్లడించారు. మరో నెలరోజుల్లో ఎన్ని స్థానాల్లో పోటీచేస్తామని అవగాహనకు వస్తామని అన్నారు. ఎన్నికల్లో తమ పార్టీ ప్రజల మద్దతు చూరగొని మరింత సేవచేసేభాగ్యం కల్పించాలని శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించానన్నారు. బిజెపితో విభేధించి "కల్యాణరాజ్యప్రగతి పక్ష"పేరున కొత్తపార్టీ స్థాపించిన తరువాత తొలిసారిగా కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు చేరుకున్నారు. మంగళవారం ఉదయం ఆలయంలోనికి చేరుకున్న గాలిజనార్థన్‌రెడ్డి వెంకన్ననుదర్శించుకున్నారు. టిటిడి వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## రూ.14కోట్లతో జలజీవన్ మిషన్ పనులు

### ఇన్‌చార్జి డిఇ రాజు



**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్‌లో గల అడ్డతీగల సబ్ డివిజన్ పరిధిలో మూడు మండలాల్లో రూ.14 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జలజీవన్ మిషను పనులు వేగవంతంగా పూర్తి అవుతున్నాయని ఇన్‌చార్జి డిఇ రాజు అన్నారు. మంగళవారం రాజవొమ్మంగి మండలం గడుఓకుర్తి పంచాయతీ దోనెలపాలెం గ్రామంలో జరిగిన జలజీవన్ మిషను పనులు తనిఖీకి వచ్చారు. ఈ సందర్భంగా ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ అడ్డతీగల మండలంలో 54 పనులకు రూ.649.12 లక్షల నిధులను వెచ్చించగా 33 పనులు పూర్తి అయ్యాయన్నారు. రాజవొమ్మంగి మండలంలో 42 పనులకు 35 పూర్తి అయ్యాయని అన్నారు. 42 పనులకు రూ.504.29 లక్షలు నిధులను కేటాయింపు జరిగిందన్నారు. వై.రామవరం మండలంలో 30 పనుల్లో 12 పనులు పూర్తి కాగా మొత్తం రూ.312.05 లక్షల నిధులు పను లకు అంచనా వ్యయంగా రూపొందించామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సవిరాల చంద్రుడు, ఏఇలు మణికంఠ, నారాయణరావు, వైసిపి నేతలు అంకం రవికుమార్, గణజాల తాతారావు పాల్గొన్నారు.

## నేటి నుంచి రైలు మార్గం పనులు

### రైళ్ల రాకపోకలకు అంతరాయం

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంటూరు డివిజన్, న్యూగుంటూరు-కృష్ణకెనాల్ సెక్షన్‌లోని న్యూ గుంటూరు-నంబూరుల మధ్య జరుగుతున్న రైలుమార్గం అభివృద్ధి పనుల కారణంగా ఈ మార్గంలో తిరిగే రైళ్ల రాకపోకలకు అంతరాయంఏర్పడింది. విజయవాడ-గుంటూరు-విజయవాడల మధ్య తిరిగే నెంబర్ 07464/65 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నేటి (బుధవారం) నుంచి ఈ నెల 10వరకు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి అలాగే ఈ నెల 07 నుంచి 09 వరకు హుబ్లీ నుంచి విజయవాడకు బయల్దేరే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను, గుంటూరు, విజయవాడల మధ్య పాక్షికంగా రద్దు చేశారు. ఈసారి 08 నుంచి 10 వరకు విజయవాడనుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఈ నెల09 నుంచి 10 వరకు, సికింద్రాబాద్-గుంటూరు-సికింద్రాబాద్‌ల మధ్య తిరిగే నెంబర్ 12706/05 ఎక్స్‌ప్రెస్‌రైళ్లను విజయవాడ, గుంటూరుల మధ్య పాక్షికంగా రద్దుచేశారు. ఈ నెల08 నుంచి 10 వరకు గుంటూరు నుంచి విజయవాడకు బయలు దేరే నెంబర్ 07979, ఈ నెల 08 నుంచి 10 వరకు చెన్నై నుంచి విజయవాడకు బయల్దేరే నెంబర్ 12077 జనశతాబ్ది ఎక్స్‌ప్రెస్ రైళ్లను తెనాలి, క్రిష్ణ కెనాల్‌ల మీదుగా మళ్లించామన్నారు.

వార్త

మాటల వలన స్నేహం, విరోధం, తెలివి, మనస్తాపం, ధర్మం, పాపం, సుఖవృద్ధి, దుష్టత్వం కలుగుతాయి. కనుక నేర్పుగా మాట్లాడాలి.

-విదురనీతి

# ప్రకృతి విలయం

ప్రపంచ యావత్తునూ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తూ టర్కీ, సిరియాలో ప్రకృతి ఘోర విలయం సృష్టించింది. సోమవారం నిమిషాల వ్యవధిలో అత్యంత శక్తివంతమైన ప్రకంపనల ధాటికి ఆ రెండుదేశాల్లో అనేక ప్రాంతాలు చిగురుటాకులా కంపించాయి. భారీభవనాలు సైతం పేకమేడల్లా కూలిపోయాయి. పెద్ద పెద్ద శబ్దాలు, దట్టమైన ధూళి మేఘాలతో ఆ ప్రాంతమంతా మహావిలయాన్ని తలపింపచేసింది. గాఢనిద్రలో ఉన్న అక్కడిపౌరుల్లో కొందరు ఏం జరిగిందని తెలుసుకునే అవకాశంలేకుండానే శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారు. వేలసంఖ్యలో క్షతగాత్రులయ్యారు. మరికొందరుప్రాణాలు చేతిలో పెట్టుకుని పరుగులుతీశారు. శిథిలాల దిబ్బల కింద ఎంతమంది చిక్కుకుపోయారో ఇంకా లెక్కలకు అందడం లేదు. ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం దాదాపు ఐదు వేల మందికి పైగా మరణించగా మరో ఇరవై వేల మందికిపైగా క్షతగాత్రులైనట్లు అక్కడి అధికార వర్గాలు చెప్తున్నాయి. మరణాల సంఖ్య మరింత పెరిగే అవకాశాలున్నట్లు తెలుస్తున్నది. మానవుడు ఎంత విజ్ఞానం సముపార్జించినా, మరెంత పురోభివృద్ధి సాధించినా ప్రకృతిముందు తలవంచని పరిస్థితుల నుండి బయట పడలేకపోతున్నాడనే వాస్తవాన్ని చాటుతూ ఈ విపత్తులు మానవజాతిపై ప్రభావాన్ని చూపెడుతూనే ఉన్నాయి. భూకంపాలు ప్రపంచానికేమీ కొత్తకాదు. టర్కీ చరిత్ర పరిశీలించినా భూకంపాల పరంపర అక్కడ ఏనాటినుంచో కొనసాగుతూనే వున్నది. ఆ దేశంలోని తొంభైశాతానికిపైగా భూభాగానికి భూకంప ముప్పు ఉందని శాస్త్రజ్ఞులు ఏనాటి నుంచో చెప్తున్నారు. భౌగోళికంగా ఎంతో క్లిష్టమైన కూడలిలో ఉండటంతో పాటు ఈ భూకంపాలను ఎదుర్కొనేందుకు స్పష్టమైన ప్రణాళిక, ఆచరణలేకపోవడమే ఆ దేశానికి శాపాలుగా పరిణమిస్తున్నాయి. ప్రస్తుతం ఆగ్నేయ టర్కీ, ఉత్తర సిరియాలో సోమవారం తెల్లవారుజామున చోటు చేసుకున్న మొదటి భూకంపం రిక్టర్ స్కేల్‌పై 7.8గా నమోదైంది. ఇది టర్కీలోని గాజియార్‌తెప్ నగరానికి ఉత్తరాన 33కిలోమీటర్ల దూరంలో పద్దెనిమిది కిలోమీటర్ల లోతున ఈ భూకంపకేంద్రాన్ని గుర్తించారు. తొలిభూకంపం వచ్చిన తరువాత మరో రెండు భూకంపాలు సంభవించాయి. రెండో భూకంపం మధ్యాహ్నం ఒకటిన్నర గంటల సమయంలో వస్తే, సాయంత్రం ఆరుగంటల సమయంలో మరో మూడో భూకంపం చోటు చేసుకున్నది. మంగళవారం కూడా మరో భూకంపాలు కొనసాగుతున్నట్లు వార్తలందుతున్నాయి. భూకంపాలముప్పు తమ దేశాలకు తీవ్ర స్థాయిలో పొంచివున్నప్పటికీ ఆ ప్రకంపనాలకు దీటుగా తట్టుకునే విధంగా భవనాల నిర్మాణం జరగకపోవడం కూడా ఈభారీ ప్రాణ,ఆస్తి నష్టానికి కారణాలవుతున్నాయి. పటిష్ఠమైన చట్టాలు వున్నప్పటికీ సమర్థవంతమైన పర్యవేక్షణ లేకపోవడంతో నాసిరకంమెటీరియల్‌తో నిర్మించడం వల్లనే ఈ పరిస్థితులు ఏర్పడుతున్నాయనే వాదనలను తోసిపుచ్చలేం. అంతేకాక టర్కీలో పేదరికంతో పాటు 36 లక్షల మంది సిరియన్ శరణార్థులు తలదాచుకోవడంతో అనేక ప్రాంతాల్లో బలహీనంగా నిర్మాణమైన భవనాల్లో వీరు నివాసం ఉండడంతో ప్రకృతి విపత్తుల సమయాల్లో ప్రాణనష్టం ఎక్కువగా జరుగుతున్నది. ఏదిఏమైనా ఆపదలో వున్న ఆ నగరాల పౌరులను ఆదుకుని ఆపన్నహస్తం అందించేందుకు భారత్, అమెరికా,జర్మనీ, రష్యా, తైవాన్ తదితర యాభైదేశాలు ముందుకువచ్చాయి. టర్కీ,సిరియా దేశాల్లో భూకంపం సృష్టించిన బీభత్సంపై భారతప్రధాని నరేంద్రమోడీ ట్విట్టర్ వేదికగా తీవ్ర విచారంవ్యక్తం చేస్తూ అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు సంసిద్ధంగా వున్నట్లు ప్రకటించారు. ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలతో పాటు వైద్య బృందాలు, సహాయ సామగ్రిని పంపించనున్నట్లు తెలిపారు. భూకంపాలను నిరోధించలేకపోయినా కనీసం ముందుగా పసిగట్టే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇంకా పూర్తిగా సంపాదించలేకపోయామనే చెప్పొచ్చు. అయితే టర్కీలో భారీ భూకంపం వచ్చే అవకాశంఉందని మూడు రోజుల ముందే ఒక పరిశోధకుడు హెచ్చరించినట్లు చెప్తున్నారు. నెదర్లాండ్స్ సంస్థ 'సోలార్ సిస్టమ్ జియోమెట్రిక్ సర్వే'కు చెందిన భూగర్భ పరిశోధకుడు ఒకరు దక్షిణ మధ్య టర్కీలో జోర్డాన్, సిరియా, లెబనాన్ ప్రాంతాల్లో 7.5 తీవ్రతతో భూకంపం సంభవించే అవకాశం ఉందని ఈ నెల 3వ తేదీనే ఓ ట్వీట్ చేశారు. గ్రహ సంబంధిత సంక్లిష్ట రేఖాగణితం ఆధారంగా భూకంపం వచ్చే సమయాన్ని అంచనా వేసినట్లు ఆయన తెలిపారు. అయితే భూకంపాలను అంచనా వేసేందుకు కచ్చితమైన విధానమేదీ అందుబాట్లో లేదంటూ కొందరు వాదిస్తున్నారు. ఏదిఏమైనా భూకంపాలను పసిగట్టే సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించేందుకు అవసరమైన పరిశోధనలకు పాలకపెద్దలు చేయూతనివ్వాలి. భారీగాప్రాణ,ఆస్తినష్టాలు కలిగించే ప్రకృతివిపత్తుల్లో తుఫాన్‌లు, కరవు– కాటకాలు కూడా ఉంటాయి. అయితే వీటిరాక గురించి ముందస్తుగా అంచనాలు వేయవచ్చు. అనూహ్యంగా, ఆకస్మికంగా వున్నట్టుండి విరుచుకుపడే భూకంపాల రాకను ఏమాత్రం పసిగట్టలేకపోవడం వల్ల ప్రపంచంలోని అనేక దేశాలు భారీమూల్యాన్ని చెల్లిస్తున్నాయి. ముందస్తు సంసిద్ధతతోనే వాటి నష్టాలను కొంతవరకు తగ్గించవచ్చు. అందుకోసం భూ ప్రకంపనల తీరుతెన్నులు, స్వభావాన్ని పరిశీలించి పరిశోధనా కేంద్రాల వ్యవస్థ మరింతగా విస్తృతపరచాలి. భూమి అడుగుపొరల్లో నిరంతరం సంభవించే పరిణామాలను ఎప్పటికప్పుడు గమనిస్తూ పర్యావరణ హితకరమైన ప్రణాళికబద్ధమైన అభివృద్ధి, సహజ వనరులను క్రమపద్ధతితో, విచక్షణతో వినియోగించడం ద్వారా కొంత మేరకైనా ప్రకృతి విపత్తులకు అడ్డుకట్ట వేయవచ్చు.

> మానవత్వమే మానవుని అసలైన మతం. దయగల హృదయమే భగవన్నిలయం.



స్వామి వివేకానంద

> సరైన ప్రదేశంలో, సరైన విషయం చెప్పడం ఎంత అవసరమో, తగని చోట, తగని మాట చెప్పకుండా ఉండటం అంతే అవసరం.



ఎమర్సన్

# డిజిటల్ మాధ్యమంతో పఠన సంస్కృతికి పెద్దపీట!

*ఈ సంవత్సరపు కేటాయింపు గత సంవత్సరంతో పోలిస్తే 0.19 అదనపు కేటాయింపుతో పరిమితంచేసింది. ఏదిఏమైనప్పటికీ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పాఠశాల, ఉన్నత విద్యారంగానికి ఒక ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి కోల్పోయిన విద్యార్థుల విద్యాసామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రస్తుత తరగతివారీ సామర్థ్యాలను సులభంగా సాధించేలా పాఠశాలలను తీర్చిదిద్దడం బాలలందరినీ 21వ శతాబ్ద నైపుణ్యాలకు దీటుగా తీర్చిదిద్దడం ఒక ప్రధాన ఎజెండాగా గుర్తించినప్పుడే భారత బాలల భవిష్యత్తు బంగారుమయమవుతుంది. దేశం రూపొందించిన నూతన విద్యావిధానానికి ఒక రూపం ఏర్పడుతుంది. అందుకు ప్రభుత్వం, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంస్థలు, తల్లిదండ్రులు కలిసికట్టుగా కృషిచేయాలి. అప్పుడే అనుకున్న సుస్థిరాభివృద్ధి ప్రణాళిక ఫలితాలు సాధించడం సులభం.*



మల్లాడి శ్రీనగేష్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ ప్రతిపాదనలు సామాన్యులకు ఆమోదయోగ్యంగా ఉందని, గిరిజన కుటుంబాలకు, వ్యవసాయాధారిత రంగాలకు పెద్దపీటవేశారని, మధ్యతరగతి స్థాయి ఉద్యోగులకు ఆదాయపు పన్ను భారంపై వెసులుబాటు ఒక ప్రముఖ నిర్ణయమని విభిన్న అభిప్రాయాలు వినబడుతున్నాయి. అయితే ప్రతి బడ్జెట్ ప్రతిపాదనల్లో తరగు-మెరుగు ఇవన్నీ సామాన్యమే. అయితే కొవిడ్ కష్ట కాలాన్ని పరిగణనలోకి తీసుకొని కొన్ని కేటాయింపులు చేయడం ద్వారా లోటు పాట్లను సరిదిద్దడం ప్రభుత్వానికి పెద్దసవాలే అయినప్పటికీ భారత భవిష్యత్తు దాని పరిణామక్రమం ముఖ్యంగా విద్య ఆరోగ్యం, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటి కీలకాంశాలపైనే ఆధారపడి ఉంటుందనేది బడ్జెట్ ప్రతిపాదనల్లో ప్రస్ఫుటమైంది. ఈ సంబంధిత రంగాలపై ప్రభుత్వ కేటాయింపులను మరింత సూక్ష్మ దృష్టితో పరిశీలించాల్సిన అవశ్యకత కూడా ఉంది. ముఖ్యంగా కొవిడ్ కారణంగా కుదేలు అయిన మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు, తద్వారా ప్రత్యేకించి భారత పునర్నిర్మాణానికి పునాదులైన బాలల భవిష్యత్తు, పాఠశాలవిద్య దానికి కేటాయించిన నిధుల విషయాలు పరిశీలిస్తే గత బడ్జెట్ ప్రతిపాదనలకన్నా 8.2 శాతం అధికంగా అనగా 1.12 లక్షల కోట్ల రూపాయల విద్యారంగానికి కేటాయించడం ద్వారా పాఠశాల విద్యలో ఉన్న ప్రధాన సమస్యలు అనగా విద్యార్థుల్లో తగ్గిన విద్యా సామర్థ్యాలను పరిపుష్టి చేయడం, ఉపాధ్యాయులకు శిక్షణాసదుపాయం వంటి విషయాలు ప్రధానంగా భావించినట్లు తేటతెల్లమవుతుంది. ఈ సంవత్సరం విద్యారంగ బడ్జెట్ విషయాన్ని ప్రస్తావిస్తే విద్యార్థులు కోల్పోయిన సామర్థ్యాలను పునరుద్ధరించడానికి కావలసిన నైపుణ్యాలలో ఉపాధ్యాయులను సంసిద్ధపరచడం, కుదేలైన విద్యాస్థాయిలను కుదుటపరచడం బడ్జెట్ ప్రతిపాదనలో ప్రధాన అంశాలుగా చెప్పవచ్చు. అంతేకాక విద్యార్థుల్లో పఠనాశక్తిని పెంచడం కోసం పఠనా సంస్కృతిని పెంపొందించేలా నేషనల్ డిజిటల్ లైబ్రరీల ఏర్పాటు ద్వారా కోల్పోయిన విద్యాసామర్థ్యాలను పెంపొందించేలా కృషిచేయడం, గ్రామ పంచాయతీ స్థాయిలో లైబ్రరీల ఏర్పాటు ద్వారా పిల్లల్లో చదువుకునే ఆసక్తిని పెంపొందించడం, పాఠశాల పుస్తక విజ్ఞానానికి అదనంగా విద్యాసముపార్జనకు వెసులుబాటు, కిశోర బాలికల చదువు, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ప్రత్యేకించి 500 అస్పిరేషన్ బ్లాకులలో గిరిజన కుటుంబాల అభివృద్ధికి పి.వి.టి.జి అభివృద్ధి కమిషన్ ఏర్పాటు ద్వారా రాబోవు మూడు సంవత్సరాల్లో ప్రతి గిరిజన కుటుంబానికి కనీస వసతులను అనగా గృహ కల్పన, కనీస వసతులు, విద్య, ఆరోగ్యం విషయాలలో ప్రత్యేక దృష్టి తద్వారా సుస్థిరాభివృద్ధి ప్రణాళికా లక్ష్యాలను సాధించడం వంటి విషయాలను ప్రత్యేకించి బడ్జెట్ ప్రతిపాదనలు చేశారు. ఈ ప్రతిపాదనలు గిరిజన కుటుంబాల అభివృద్ధి, వారి ప్రగతికి ప్రత్యేకించి గిరిజన తెగకు చెందిన బాలలకు విద్యాఫలాలు అందించడానికి ఒక చక్కని అవకాశమని చెప్పవచ్చు. అయితే ఈ విషయాలను గ్రామీణ స్థాయి పరిస్థితు



లతో లేదా నూతన విద్యావిధాన ప్రణాళిక ప్రతిపాదనలతో, విద్యాహక్కు చట్టం ఏర్పరచిన నియమాల దృక్కోణంలో, దేశంలో గల ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే పేద విద్యార్థుల నేపథ్యంలో లెక్కిస్తే కొన్ని ప్రత్యేక వ్యూహాలను రచించుకోవాల్సి ఉంది. ఎందుకనగా ఉపాధ్యాయుల- విద్యార్థుల నిష్పత్తి డిజిటల్ తరగతులకు సంసిద్ధంగా, వెసులుబాటు లేని గ్రామీణ ప్రాంత వెనుకబడిన విద్యార్థుల సమస్యలను విశ్లేషిస్తే ప్రభుత్వం ప్రతిపాదించిన డిజిటల్ లైబ్రరీల ద్వారా పఠనాసంస్కృతిని పెంపొందించడానికి, విద్యావ్యవస్థను తిరిగి నాణ్యతా పట్టాలపైకి తీసుకురావడానికి మరిన్ని నిధులు, కార్యక్రమాలు పొందుపరిస్తే ప్రస్తుత బడ్జెట్ ప్రతిపాదనకు మరింత పరిపుష్టి సంతరించేది. ఉదాహరణకు 38వేల ఏకలవ్యమోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉపాధ్యాయాల నియామకానికి ప్రతిపాదన చాలా ఆమోదయోగ్యం. కానీ దేశంలో ఇప్పటికే ఖాళీగా ఉన్న సుమారు 12,54,773 ఉపాధ్యాయుల భర్తీ గురించి యోచిస్తే మరింత బాగుండేది. విద్యాహక్కు చట్ట నియమాలకు ఊపిరి పోసినట్టు అయ్యేది. ఎందుకనగా యూడైస్ లెక్కల ప్రకారం పాఠశాలల్లో దేశవ్యాప్తంగా నమోదు శాతం చాలా పెరిగింది. యూడైస్ 2020-21 ప్రకారం 13,49,04560 మంది, 134,32,40480 మంది పిల్లలు, 2021-22 సంవత్సరంలో అదనంగా పిల్లలు పాఠశాలల్లో చేరినట్టు తెలుస్తోంది. దీనిప్రకారం పిల్లల ఉపాధ్యాయుల నిష్పత్తి సమపాళ్లలో ఉండాలంటే ఉపాధ్యాయుల నియామకం అన్ని పాఠశాలల్లో తప్పనిసరి గనుక తగిన నిధులకల్పన తప్పనిసరి. దీనికితోడు నూతన విద్యావిధాన ప్రతిపాదనల అమలుకు,విద్యావ్యవస్థలో మూలస్తంభాలుగా ఉన్న జిల్లా, బ్లాకుస్థాయి వ్యవస్థలను బలోపేతం చేయడానికి మరిన్ని నిధులు అవసరం. ముఖ్యంగా అభ్యాసనకు దూరమైన విద్యార్థులు, బాలికలు, గ్రామీణ ప్రాంతవిద్యార్థులు అనగా డిజిటల్ పాఠశాలకు చేరువలో లేని వారి చదువు కొనసాగింపు వంటి దీర్ఘకాల విషయాలపై దృష్టి సారించడం అనివార్యం. అదనంగా చదువు సామాగ్రిని విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావడం, ఉపాధ్యాయులకు ఇప్పటికే నిష్ఠా కార్యక్రమం ద్వారా అందించిన శిక్షణలను మరలా తిరిగి నిర్వహించడం, నిపుణ్ భారత్ ద్వారా రూపొందించిన కార్యక్రమాలకు మరింత ప్రాచుర్యం, ప్రభావంతం చేయడం తప్పనిసరి. ఉపాధ్యాయులను సంసిద్ధపరచడం, తగిన వస్తు సామాగ్రిని పాఠశాలలకు అదనంగా అందించడం, సుమారు రెండు సంవత్సరాలు బడికిదూరమైన విద్యార్థుల తరగతి,వయసు వారీ విద్యానైపుణ్యాలను మెరుగుపరచడానికి కావలసిన ప్రత్యేక కార్యక్రమాల కల్పన, కోల్పోయిన విద్యార్థుల విద్యాసామర్థ్యాల సాధనకు కావలసిన ప్రత్యేక కార్యక్రమాల ఏర్పాటు, పెరుగుతున్న పాఠశాల డిమాండ్లకు అనువైన ప్రణాళికలు,నిధులు సమకూర్చడం ప్రధామని కేంద్రప్రభుత్వం గుర్తించినప్పటికీ ఈ కార్యక్రమాల అమలుకు మూలాధారమైన సమగ్రశిక్షా అభియాన్ నిధులను కనీస రీతిలో కేటాయించలేకపోయింది. ఈ సంవత్సరపు కేటాయింపు గత సంవత్సరంతో పోలిస్తే 0.19 అదనపు కేటాయింపుతో పరిమితంచేసింది. ఏదిఏమైనప్పటికీ రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు పాఠశాల, ఉన్నత విద్యారంగానికి ఒక ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి కోల్పోయిన విద్యార్థుల విద్యాసామర్థ్యాలను మెరుగుపరచడం, ప్రస్తుత తరగతి వారీ సామర్థ్యాలను సులభంగా సాధించేలా పాఠశాలలను తీర్చిదిద్దడం బాలలందరినీ 21వ శతాబ్దనైపుణ్యాలకు దీటుగా తీర్చిదిద్దడం ఒక ప్రధాన ఎజెండాగా గుర్తించినప్పుడే భారత బాలల భవిష్యత్తు బంగారుమయమవుతుంది. దేశం రూపొందించిన నూతన విద్యావిధానానికి ఒక రూపం ఏర్పడుతుంది. అందుకు ప్రభుత్వం, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, స్థానిక సంస్థలు, తల్లిదండ్రులు కలిసి కట్టుగా కృషి చేయాలి. అప్పుడే అనుకున్న సుస్థిరాభివృద్ధి ప్రణాళిక ఫలితాలు సాధించడం సులభం. ●

# దేశ అభివృద్ధి మాటల్లోనేనా?

పూసాల సత్యనారాయణ

అభివృద్ధి పేరిట నవ నాగరికత ముసుగులో మనిషి తన గొయ్యి తానే తవ్వుకొంటున్నాడు. మతిస్థిమితం లేని వాడిలా కళ్లున్న కబోదిలా వింతగా ప్రవరిస్తున్నాడు. దాని ఫలితమే భూమి వేడెక్కి ఉత్తరాన హిమాలయాలు కరిగి కన్నీరు ధారలైపారుతున్నాయి. కాటేస్తున్న కాలుష్యానికి పంచభూతాలు వెంటి లేటర్‌పై మరణం అంచున కొట్టుమిట్లాడుతున్నాయి. పర్యాటకులు విచ్చలవిడిగా తిరుగుతూ కొండలలో కోనలలో ప్లాస్టిక్ వాడి పారేస్తున్నారు. సౌందర్యాన్ని కోల్పోతున్న ప్రకృతి కాలుష్య కోరల్లో చిక్కి విలవిల్లాడుతుంది. భూగర్భ పరిశోధన నిపుణులు హెచ్చరికలు చేసినా పాలకులు పెడచెవిన పెట్టి అభివృద్ధి మంత్రం జపిస్తూ పవర్ ప్లాంట్ కొరకు పర్వతాల్లో పేలుళ్ల డ్రిల్లింగ్ చేయడం, కొండలను తొలగించడం వలన, భారీ ప్రాజెక్టులు కట్టడాల కారణాల వలన ప్రకృతి అందాలకు మారుపేరు అయిన నేటి జోషిమత్ భూమి పొరల్లోకి కుంగిపోతుంది. ఇది ఆందోళన కలిగించే విషయం. ఇది చదువుకున్న మనుషులు చేసే పనేనా! ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు. దీనికి మూల్యం చెల్లించుకోవాల్సింది అక్కడ నివసించే ప్రజలే మరి. రాజకీయాలతో సంబంధం లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలి. అసలే ప్లాస్టిక్ వ్యర్థాలను జీర్ణించుకోలేక అవస్థలు పడుతున్న భూమి దానికి డ్రిల్లింగ్‌తో జల్లెడ చిల్లులు చేసి ఎక్కిఎక్కి ఏడిపించే వారిని నేరస్తులుగా పరి




గణించి జైలులో పెట్టినప్పుడే పుడమి తల్లి శాంతిస్తుంది. అన్ని జీవరాశులకు అన్నం పెట్టే అడవులను నిర్దాక్షిణ్యంగా నరికి వేస్తున్నారు. బడాబాబులు చెరువులను, కుంటలను నాలాలను ఆక్రమించుకొని రియల్‌ఎస్టేట్ వ్యాపారం దర్జాగా చేస్తున్నారు. అట్టివారికి అవినీతి మునిసిపాలిటీ అధికారులు కొండంత అండగా ఉన్నారు. ఇదేనా అభివృద్ధి అంటే. అక్రమ కట్టడాలతో భవనాలు కుప్పకూలి వలస కార్మికులు సజీవ దహం అవుతున్నారు. సారవంతమైన భూములను ఎడారి చేస్తున్నారు. మరో దిక్కు ప్లాస్టిక్ ఉత్పత్తి వాడకం కంటి మీద కునుకు లేకుండా చేస్తుంది. వాటిని నిషేధించితే కానీ కాలుష్యం కొలిక్కిరాదు. ప్రజాసంక్షేమానికి తిలోదకాలిచ్చారు. డబ్బున్నవారిదే రాజ్యం అయింది. ఆదాయానికి మించిన ఖర్చులు పెట్టి ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసి తిరిగి చెల్లించలేనంతగా వేలకోట్లు బ్యాంకుల నుండి అప్పులు తెచ్చి ఆర్థికసంక్షోభానికి పూలబాటలు వేస్తున్నారు. పన్నులు పెంచి సామాన్యుడి తలపై మోయలేనంత బరువు పెట్టి నడ్డివిరుస్తున్నారు. హైటెక్నాలజీ మనిషిని సోమరిగా తయారు చేస్తుంది. నూతన ఆవిష్కరణకు కొత్త ఊపిరిలు పోయాలి అనే ఆరాటం లేదు. శాస్త్ర సాంకేతిక విజ్ఞానంతో మాత్రమే దేశం అన్నికోణాల్లో అభివృద్ధి చెందుతుంది. కాని మూఢత్వంతో మాత్రం ముమ్మాటికీ కాదు. మానవునిలో మార్పు రావాలి. మానవ వాదానికి ప్రాముఖ్యత ఇచ్చి మానవీయ విలువలను మంగళవాయిద్యాలతో ఆహ్వానించినప్పుడు మాత్రమే ప్రభుత్వాలు పదికాలాలపాటు నిలిచిపోతాయి. ●

# ఓటర్లు మారితేనే నాయకులు మారుతారు!

డా. లచ్చయ్య గాండ్ల

మా పార్టీ అధికారంలోకి వస్తే హైదరాబాద్‌కు సముద్రాన్ని తెస్తానంటూ ఓ సినిమా డైలాగ్ తెలిసిందే! ఇది ఎలా సాధ్యమని ఒకరు ప్రశ్నిస్తే ఎన్నికల హామీలు ఎందరు నెరవేర్చారని ఎదురు ప్రశ్న! దర్జీ కొన్నసూది మట్టిలో పడిపోతే సూది దొరికితే కొబ్బరికాయ కొడుతానని దేముడికి మొక్కినా అది దొరక్కపోతే రెండు,మూడు కొబ్బరికాయల్ని కొడుతానంటూమొక్కుతుంటే కొబ్బరి కాయల పైసలతో పది సూదులు కొనుకోవచ్చుగా అని ఓ దానయ్య ప్రశ్నిస్తే అబ్బా సూదైతే దొరకని, కొబ్బరికాయల సంగతి తర్వాత ఆలోచిద్దాం అన్నాడట దర్జీ! మన ఏడుదశాబ్దాల స్వాతంత్ర్య ఎన్నికల దొంగాటకు ఇంతకన్నా మంచి ఉదాహరణ అవసరం లేదనుకుంటా! సాధారణ ఎన్నికలకు ఇంకా యేడాదికి పైగా సమయం ఉంది. ప్రజల మౌలిక అవసరాలు ఏంటి అనేది కాదు. రాజకీయ పార్టీలు వెదజల్లే తాయిలాలే అవసరాలుగా ఎదిగించిన ప్రజాస్వామ్యవ్యవస్థ మనది. జాతీయోద్యమ నేపథ్యంలో ఏర్పడిన కాంగ్రెస్, కేవలం వలసవాదుల నుండి పాలక పగ్గాల్ని అందుకోవాలనే ఏకైక ఎజెండా తప్ప దేశ ముఖచిత్రాన్ని మార్చాలనే తపన ఏనాడూ చర్చకు రాలేదు. ఇలా ఆలోచించే అధినాయకుడు నాటి కాంగ్రెస్‌లో గాంధీ, నెహ్రూలతో సహా ఎవరికి లేకపోవడం గమనార్హం! నాడు బలంగా ఉన్న కమ్యూనిస్టులు, ఒక్క తెలంగాణలో తప్ప తుపాకీ ఎత్తింది లేదు. పిడికిళ్లు బిగించింది లేదు. చివరికి పోలీసుచర్య తర్వాత రెండుగా చీలిన కమ్యూనిస్టులు ఒకరు కాంగ్రెస్‌కు తోకగా మారితే, మరొకరు పార్లమెంటరీ రాజకీయాలు బహు పసందు అంటూ రాగమెత్తుకున్నారు. ఇప్పటికీ వీరి తంతు మారలేదు. ఇలా వలసవాద వ్యతిరేక ఉద్యమం, భూస్వామ్య జమీందారీ, జాతీయపెట్టుబడిదారీ వ్యతిరేక ఉద్యమంగా మార్చే సైద్ధాంతిక ఆలోచన ఏ ఒక్క రాజకీయ పార్టీకి, నాయకుడికి లేకపోగా, అటువైపుగా ఆలోచించడమే తప్పు అన్న భావన గాంధీ లాంటి నాయకుడికి ఉండడంతో జాతీయోద్యమం, ఇచ్చేవాడు, పుచ్చుకునేవాడు అనే ధోరణితో సాగడంతో, తిరుగుబాటు ఉద్యమాలు ఎక్కడికక్కడ అణచివేయబడ్డాయి. దీంతో ఒకప్పటి భూస్వామ్య జమీందారీ వర్గమే జాతీయ పెట్టుబడిదారీ వర్గంగా ఎదిగి చట్టసభల్లో పాగా వేసి అధికారాన్ని హస్తగతం చేసుకొని, తామే నిజమైన ప్రజాతంత్ర వాదులుగా చెలామణి అవుతున్నారు. అలా స్వతంత్రం, గణతంత్రం పేరున స్వల్ప సంఖ్యలో ఉన్న ఉన్నతవర్గాలే గత ఏడు దశాబ్దాలుగా ఈ దేశాన్ని తమ చెప్పుచేతల్లో పెట్టుకుంటున్నారు. బడుగు, బలహీనవర్గాల ఉద్ధరణ పేరున రాజకీయం చేసుకుంటూ తిరిగి గణతంత్ర దేశంలో రాచరిక వ్యవస్థని మరింత బలోపేతం చేసుకుంటున్నారు. నాటి రాజులే నేటి నాయకులుగా రూపాంతరం చెందారు. రాచరిక కుటుంబాలు, రాజకీయ కుటుంబాలుగా మారి ప్రజలపై పెత్తనం చెలాయిస్తున్నారు. వీరికితోడుగా కొత్తగా ఎదిగిన బూర్జువా వర్గం కూడా రాజకీయ ప్రవేశం చేసి ఉన్నతవర్గాల శ్రేయస్సే అశేష ప్రజల శ్రేయస్సని ప్రజల్ని భ్రమింపచేస్తూ, ఎన్నికల జూదంలో వీరు పావులుగా మారి ప్రజల్ని ఓటుబ్యాంకుగా సమిధల్ని చేస్తున్నారు. దీన్ని గుర్తించలేని ప్రజానీకం ఓటును ఓ పవిత్రమైన హక్కుగా భావించి, నేరస్తుల్ని ప్రజావ్యతిరేకుల్ని తాకట్టుదారుల్ని చట్టసభలకు పంపిస్తూ తమ తలరాతింతేనంటూ రాజీపడుతున్నారు. తిన్నవాడు మరవడని, విశ్వాసమనే ఓటుతో తమకు ఎల్ల కాలం రక్షకులుగా ఉంటారని, ఉండాలని ఉండడం తమ బాధ్యతని గుర్తు చేయడానికే ఈ ఉచితాలని గుర్తించని వైనం



ఓటరు దేవుల్లది. ఈ లోపాయికారీ విధానాన్ని, ఎన్నికల డొల్లతనాన్ని విడమర్చి చెప్పే పార్లమెంటరీ రాజకీయపార్టీలు ఒక్కటి లేకపోగా, ఉరితాళ్లను ఉచితంగా ఇస్తామని ఓ పార్టీ అంటే అబ్బే మీకెందుకా శ్రమ, మేమే ఉచితంగా ఉరి తీస్తామంటుంది మరో పార్టీ. ప్రజల శ్రమని, బలహీనతల్ని ఎన్నికలనే జూదంలో పణంగా పెట్టి శవాలపై పేలాలు చల్లుతూ, అందులో కలిపిన డబ్బులు ప్రజాసంక్షేమానికేనంటూ ఇదే సామాజికాభివృద్ధి అంటూ ప్రజల్ని నమ్మించడంలో దాదాపు అన్ని రాజకీయ పార్టీలు పోటీ పడుతున్నాయి. మా కర్మ ఇంతేనంటు,బోటుకు రంధ్రం పడిందని తెలిసినా విధిలేక ప్రయాణించినట్లు రాజకీయ రొంపిలో ప్రజలు ఈదాల్సి వస్తుంది. ఓటు పవిత్రమని ప్రవచించే ఏరాజకీయ పార్టీ న్యాయబద్ధంగా, బాధ్యతతో ఓట్లను ఆశించని స్థితి. పార్టీని చూసి ఓటేస్తే గెలిచి పార్టీమారి, ఓటరుకే షాక్ ఇస్తారు. వ్యక్తిని చూద్దామంటే వ్యక్తుల మిథ్యా ప్రతిబింబమే గాని నిజప్రతిబింబంవెతికినా కానరాదు. ఇక అభ్యర్థుల నేరచరిత్ర ఏ స్థాయిలో ఉంటుందో అసోసియేషన్ ఆఫ్ డెమోక్రాటిక్ ఫోరమ్ ప్రతిసారీ పతాక శీర్షికన చూపుతూనే ఉంది. మరోవైపు ఓటర్లు మనీకీ, మద్యానికి అమ్ముడుపోతున్నారని, ఓటుకు ఇంత అంటూ రేటు అడుగుతున్నారని నర్మగర్భంగా కొంతమంది రాజకీయ నాయకుల ప్రత్యారోపణలు! ఓ సిద్ధాంతంతో లేదా రాజకీయ, సామాజిక దృక్పథంతో త్యాగధనుల బాటలో నడవాలనే ఆకాంక్షతో ప్రజాసేవ చేయాలనేది ఒక నాటి వ్యక్తిగత ఆలోచన. ఇప్పుడైతే కుటుంబాలకు కుటుంబాలే ప్రజాసేవ చేసి తరించాలని చూస్తున్నాయి. చెట్టుపేరు చెప్పి కాయలమ్మినట్టు, పార్టీ పేరు చెప్పి అధినాయకుడి పేరు చెప్పి, భర్త, తండ్రి, తాతల పేరు చెప్పి సెంటిమెంట్ అనే సుతిమెత్తని ఆయుధంతో ఓటరు మనసును జయించడమే నేటి అసలైన రాజకీయం. సహజంగా ప్రధాన శత్రువును ఓడించడానికి శత్రువుతోనైనా ఐక్య సంఘటన కట్టడం రాజకీయాల్లో సహజం! ఈ ఐక్యత వ్యవస్థీకృత మార్పునకు దోహదపడాలి. ఎమర్జెన్సీ తర్వాత మాత్రమే జయప్రకాష్ నాయకత్వంలో నాటి ఇందిరాకాంగ్రెస్‌ను ఎదుర్కోవడానికి ఈ దేశ రాజకీయ పార్టీలు ఒక్క తాటిపైకివచ్చి విజయం సాధించాయి. కానీ ఓ సిద్ధాంతమంటూ లేకపోవడంతో అది అనేక చీలికలకు దారితీసింది. తర్వాత ప్రాంతీయంగా అనేక కొత్త పార్టీలు ఆవిర్భవించడం, అధికారంలోకి రావడం, తిరిగి కాలగర్భంలో కలవడం, లేదా సైద్ధాంతిక నాయకత్వ లేమితో కొట్టుమిట్టాడడం జరుగుతున్నది. నిజానికి అవగాహనలో, ఆలోచనలో వెనుకంజలో ఉన్న దేశ ప్రజానీకం ఆవిర్భవించిన ప్రతీ రాజకీయ పార్టీకి అధికారాన్ని అప్పచెప్పారు. అప్పుచెప్పుతూనే ఉన్నారు. కానీ ఏ ఒక్క రాజకీయ పార్టీ, దేశ మౌలిక సమస్యల్ని పట్టించుకోకపోగా, ఆ దిశగా ఆలోచించని వైనం.నిజం చెప్పాలంటే జాతీయ పార్టీలతో పాటు, ప్రాంతీయ పార్టీలకు ఓ సామాజిక అవగాహన, రాజ్యాంగ స్ఫూర్తి ఆయా సమాజాల, వర్గాల సంస్కృతి, ఆర్థిక సామాజిక సంబంధాలు బొత్తిగా తెల్వవవు. తెలుసుకోవాలనే జిజ్ఞాస కూడా లేదు. రాజకీయమంటే అధికారం చెలాయించడమని, తండ్రి నుంచి కొడుకు, కూతురు, భర్త నుంచి భార్య రాజకీయాల్ని వారసత్వ ఆస్తిలా చేజిక్కించుకోవడమే. సిద్ధాంతాలు, దార్శనికతలేని రాజకీయ వ్యవస్థ, సామాజిక అసమానతలకు గల తారతమ్యాలను, కారణాలను శాస్త్రీయంగా అధ్యయనం చేయకుండా దోపిడీ, పెట్టుబడి వర్గాల ప్రయోజనాలే దేశ ప్రయోజనాలని భావిస్తున్నది. బడుగు, బలహీనవర్గాల ఉత్పత్తిలో భాగస్వామ్యం అయ్యే అశేష ప్రజానిక ప్రయోజనాల్ని ఉచితాలనే భ్రమల్లో తేలియాడిస్తున్నది. తమ ఎజెండా ఏంటో చెప్పకుండా పాలకపక్షాన్ని గద్దె దించాలని ప్రతిపక్షాలు, ప్రతిపక్షాన్ని రూపుమాపాలని పాలకపక్షాలు ఉమ్మడిగా ప్రజల కళ్లకు గత ఏడు దశాబ్దాలు గంతలు కడుతూనే ఉన్నాయి. చీకట్లోనే ఇంద్రధనస్సులను ఆవిష్కరిస్తున్నాయి. మనం వాటిని చూస్తున్నట్లు భ్రమిస్తున్నాం. రాజకీయ కుటుంబాలలో పుట్టి, రాజకీయవేత్తలైతున్న మనలాంటి దేశంలో ఇంతకన్నా మెరుగైన పరిస్థితులు ఉంటాయా? మనం ఇంకా గంతలు కట్టుకోవడానికే అల వాటుపడ్డాం. ఇప్పుడన్నా గంతల్ని విప్పుకుందాం. లేదంటే శాశ్వతంగా చీకట్లోకి నెట్టబడుతాం. ●

# ప్రజావాక్కు

## అంకుర వ్యవస్థను అభివృద్ధిపరచాలి

దేశంలో అంకుర వ్యవస్థను అభివృద్ధిపరిచేందుకు 2016 జనవరిలోస్టార్టప్ ఇండియా అనేపథకానికి కేంద్రప్రభుత్వం శ్రీకారం చుట్టింది.అయితే ఈ అంకురాలు అనుకున్నస్థాయిలో విజయవంతం కావడం లేదని ఇటీవలి కేంద్ర వాణిజ్యశాఖ వార్షిక నివేదిక స్పష్టంచేస్తోంది.ఔత్సాహికులు మంచి ఆవిష్కరణలను తీసుకువస్తున్నా క్షేత్రస్థాయిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ,వ్యాపారవేత్తలుకృషి చేయకపోవడం, మంచి ఆవిష్కరణలను విదేశీయ కంపెనీలు ఆకర్షణీయమైన ధరలు అందించి ఎగరేసుకుపోవడం, సాంకేతికతకు సంబంధించి పరిజ్ఞానాలను అభివృద్ధిచేయకపోవడం ఇత్యాది కారణాలుఅంకురపరిశ్రమల విజయవంతంఅవకపోవడానికి ముఖ్య కారణాలు.అంకుర వ్యాపార నిర్వాహకులకు విస్తృతమైన వ్యాపార అవకాశాలు లభించడం లేదు. కేవలం ఆన్‌లైన్ పరిమిత మార్కెట్‌కు పరిమితమవుతున్నారు.అంకురసంస్థను తీర్చిదిద్దేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఔత్సాహికులకు తమవంత సహకారం అందించడం ఎంతోఅవసరం.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## ఇసుక ప్రకటనలెందుకు?

అందుబాటులో ఇసుకఅంటూ రాష్ట్రప్రభుత్వం ప్రతి ఆదివారం పత్రికల్లో ప్రకటనలు ఇవ్వడం విచిత్రంగా ఉంది. ప్రభుత్వం దగ్గర ముఖ్యమంత్రి పర్యటనలఖర్చుకే డబ్బు లేదంటున్నారు. కాన్వాయి వాహనాలకు కిరాయిలు ఇవ్వడం లేదు. ఏదో చిట్ ఫండ్ కంపెనీ వారిలా వారంవారం ఇసుక లభ్యతపై కోట్ల రూపాయలు ప్రకటనలకు ఖర్చుపెట్టడం అవసరమా? ఇసుక ఏమైనా విదేశాలనుంచి దిగుమతి చేసుకుంటున్న బ్రహ్మపదార్థమా? ఉచితంగా లభ్యమయ్యే ఇసుకకు భారీగా ధర పెంచి, అందుబాటులో ఇసుక అని ప్రకటనలు ఇవ్వడంపై నవ్వాలా? ఏడ్వాలా? పాలకుల తీరు నవ్విపోదురుగాక, నాకేటి సిగ్గు అన్న చందంగా ఉంది.

-జి.భారతీదేవి, ఏలూరు

## రోడ్లను బాగు చేయాలి

ఈ మధ్యకాలంలో ప్రయాణం చేయాలంటే ప్రయాణికుల్లో భయంముంచుకొస్తోంది. రాష్ట్రం నలుమూలలా ఎక్కడ చూసినా రోడ్డు ప్రమాదాలు నిత్యం జరుగుతూనే ఉన్నాయి. దీనికి కారణం రోడ్లపరిస్థితి మరీ దారుణంగా ఉండటం వల్లనే. వర్షాకాలం కురిసిన వర్షాలకు దాదాపు రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. కంకర తేలి రోడ్లపై ప్రయాణించలేక జనం ఎన్నో అగచాట్లు పడుతున్నారు. వాహన ప్రమాదాలకు గురవుతున్నారు.

-పి. నరహరి, హైదరాబాద్

## అవినీతిపరుల అరాచకాలు

ఏ రంగంలో చూసినా ఆ నలుగురే కన్పిస్తారు. ఆ నలుగురే చక్రం తిప్పుతుంటారు. ఎందుకంటే అందులోని లాభనష్టాలు వారికి బాగా తెలుసు కాబట్టి. వీరు పదవిని వదులుకోవడానికి ఎంతమాత్రం ఇష్టపడరు. కొందరికి పదవి పిచ్చి అయితే, మరి కొందరికి డబ్బుపిచ్చి.సమాజంలో వారు చెప్పేదే వేదం. వారి మాటే శాశ్వతం. మేము నీతిమంతులం, మేము ఈ పదవిని వీడితే అవినీతిపరుల చేరతిలోకి పోతుంది' అని నీతులు చెబుతారు. వీరికి వత్తాసుపలికేవారు కళ్లున్నకబోదులు. నిస్వార్థంగా, నిజాయితీగాపనిచేసేవారు గొప్పలు చెప్పుకోరని తెలుసుకోవాలి. తమ సొంత ప్రయోజనాల కోసం పదవిని అడ్డుపెట్టుకొని తమ పబ్బంగడుపుకునే వీరికి తగిన గుణపాఠం నేర్పాలి. నీతిమంతులం అని చెప్పుకొనే వీరే అసలు సిసలైన అవినీతిపరులు. అధికారం,ఐశ్వర్యం శాశ్వతం కాదు. మనచుట్టూ ఉన్నవారికి ప్రేమనుపంచడం,వారి నుండి అభిమానాన్ని పొందడం ముఖ్యమనితెలుసుకోవాలి.

-కె. నాగేంద్ర, హైదరాబాద్

## రిమోట్ ఓటింగ్‌తో కొత్త శకం

ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామిక వ్యవస్థ కలిగిన దేశం మనది. ప్రజాస్వామ్య వ్యవస్థకుమూలం ఓటుహక్కు. ఎన్నికల్లో ఓటింగ్‌శాతాన్నిపెంచేందుకు ఎన్నికలసంఘం రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించడం శుభపరిణామం. ఇవి అందుబాటులోకి వస్తేప్రజాస్వామ్యవ్యవస్థ మరింత బలోపేతమవుతున్నది.విశాలమైన మనదేశంలో ఎంతోమంది వివిధ కారణాలతో కుటుంబాలతో వలసవెళ్లిజీవిస్తున్నారు. వారుఎన్నికల సమయంలో ప్రయాణ ఖర్చులు భరించి సొంతూరికి వెళ్లి ఓటుహక్కు వినియోగించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. 2019లోక్‌సభ ఎన్నికల్లో దాదాపు 30కోట్లమంది ఓటు హక్కు వినియోగించుకోలేదు.వలసదారులంతా ఉన్నచోటు నుంచే తమ ఓటు హక్కు వినియోగించుకునేలా చేయాలన్న ఉద్దేశంతో రిమోట్ కంట్రోల్ ఓటింగ్ మిషన్ రూపొందించారు.

-సి.చంద్రశేఖర్‌రెడ్డి, నెల్లూరుజిల్లా

## ఇది ప్రజాస్వామ్యం

ఇటీవల కాలంలో కొన్నిరాష్ట్రప్రభుత్వాలు, ప్రతిపక్షాల గొంతులు నొక్కుతున్నాయి. ఇదిప్రజాస్వామ్యం.ప్రజాస్వామ్యబద్ధంగా పాదయాత్రలు,బహిరంగ సభలు, రాస్తారోకోలు, బంద్‌లు చేసుకొనే హక్కు అన్ని రాజకీయ పార్టీలకు ఉంది. మీరు అధికారంలోకి రాకముందు ఈ పనులు చేసే కదా అధికారంలోకి వచ్చింది. మరిఇప్పుడు ఈనియంతలుగా వ్యవహరించడం మంచిదికాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## జగత్ ప్రవక్త హజరత్ మహమ్మద్ ముస్తఫా (స.అ) వారి

# బోధనలు మార్గం అనుసరణీయం

. ఎఎఎంటికె దర్బార్ పీఠాధిపతి ఉద్బోధ

**ఎ కొండూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :**
ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలం చీమలపాడు ఎఎఎంటికె దర్బార్ బాబె ఎ బాగ్దాద్ షరీఫ్‌లో నాల్గో ధర్మరాజ్య పరిపాలకులు, విశ్వ విశ్వాస నాయకులు, ఔలియా అల్లా పరంపరకు ఆది పురుషులు, జగత్ ప్రవక్త హజరత్ ముహమ్మద్ ముస్తఫా సల్లాల్లాహు అలైహివ సల్లంకు అత్యంత ప్రీతిపాత్రులు హుజూర్ హజరత్ సయ్యద్ మౌలా అలీ ముష్కిల్ కుషా (ర.జి)



హుజూర్ హజరత్ ఫాతిమతు జహర ఆది దంపతుల కుమార్తె హుజూర్ హజరత్ సయ్యద జైనబ్ దివ్య స్మృతిని ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వీరి వంశ పరంపరలో సూఫీ పరంపరకు భారతదేశంలో అంకురార్పణ చేసిన మహా సమర్ధ సద్గురువు సూఫీయిజం, మూలపురుషులు, హుజూర్ హజరత్ సయ్యద్ ఖ్వాజా మొయినుద్దీన్ హజన్ చిష్టి సంజరి అజ్మీరి గరీబ్ నవాజ్ అజ్మీర్ షరీఫ్ మహాత్ముల జన్మదినోత్సవ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో పవిత్రంగా ఘనంగా నిర్వహించారు. ఎఎఎంటికె దర్బార్ అధికార ప్రతినిధి పీఠాధిపతి మొహమ్మద్ ఖాజా మొహియుద్దీన్ షాతాజ్ ఖాదరీ బాబా భక్తులనుద్దేశించి మాట్లాడుతూ జగత్ ప్రవక్త చూపిన మార్గం, జగత్ ప్రవక్త కుటుంబం, యావత్ ప్రపంచ శాంతి, సౌభాగ్యం కోసం శాంతి సౌభాగ్యం కలిగి యుగాంతరం వరకు ఉండాలనే అందరూ ధర్మం, సత్యం కోసం అమరత్వం పొందారని దయ, కరుణ, ప్రేమ, భక్తి పవిత్రత, సోధరభావం, శాంతి సామరస్యం, దేశ సమైక్యత మత సామరస్యానికి అజ్మీర్ షరీఫ్ హజరత్ ఖ్వాజా బాబా బోధనలు వారి జీవవిధానం అందరికి ఎప్పటికి ఆదర్శం అని పీఠాధిపతి ఉద్బోదించారు. అనంతరం (లంగర్‌షరీఫ్) అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కుల, మత వర్గ వైషమ్యాలకు తావు లేకుండా అందరూ ఎంతో భక్తిభావంతో పాల్గొని, మహనీయులు సూఫీ మహమ్మద్ అతావుల్లా షరీఫ్ షాతాజ్ ఖాదరీ బాబా సమాధిని దర్శించి దివ్య ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో అతావుల్లా బాబా తనయులు జాఫర్ సాధిఖ్, ఖాదర్‌బాబు తనయ బొగ్దాది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని భక్తిభావంతో పునీతులయ్యారు.

# వేమూరి బలరామ్‌కు అంతర్జాతీయ ఎన్టీఆర్ ఘంటసాల జీవన సాఫల్య పురస్కారం



**విజయవాడ, జనవరి 7, ప్రభాతవార్త :**
తెలుగుజాతి ముత్యం స్వాతి వార మాసపత్రిక సంపాదకులు వేమూరి బలరాం అంతర్జాతీయ ఎన్‌టిఆర్ ఘంటసాల జీవన సాఫల్య పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ నెల 25న దుబాయ్‌లో దుబాయ్ తెలంగాణ సొసైటీ కళా కలయిక సంయుక్త ఆధ్వర్యంలో జరగనున్న ఘంటసాల ఎన్‌టిఆర్ శతజయంతి ఉత్సవాల్లో ఐదు లక్షల రూపాయల నగదు పురస్కారంతో ఘనంగా సన్మానిస్తున్నట్లు ఉత్సవాల కమిటీ చైర్మన్ సీనియర్ పాత్రికేయులు డాక్టర్ మహమ్మద్ రఫీ వివరించారు. అలాగే ఎన్‌టిఆర్ స్మారక పురస్కారంతో ప్రముఖ హీరో రాజేంద్రప్రసాద్‌ను ఘంటసాల పురస్కారంతో ఘంటసాల కోడలు భరతనాట్యం కలైమామని ఘంటసాల పార్వతి ప్రముఖ గాయకుడు చంద్ర తేజలను సన్మానించనున్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వందమంది కళాకారులు హాజరవుతున్నారు.

# నూతనంగా వేయింగ్ మిషన్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి

: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ కార్పొరేషన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త
డంపింగ్‌యార్డులో నూతనంగా వేయింగ్ మిషన్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా ఆయన



మంగళవారం ఆటోనగర్, 6వ రోడ్డు లోని డంపింగ్ యార్డును పరిశీలించారు. ప్లాంట్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ నందలి చెత్త వాహనాలను నిల్చిపోవడం చూసి కొత్త వేయింగ్ మిషన్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పారిశుధ్యం, అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్వహణా విధానాన్ని పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలిచ్చారు. విధులలో పారిశుధ్య కార్మికులు, శానిటరీ సెక్రటరీల పనితీరును పరిశీలించారు. పర్యటనలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యన్నారాయణ, శానిటరీ ఇనస్పెక్టర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ వార్త

# సంస్కరణల సుపరిపాలనతో సకలజనులకు మేలు

**- కార్యకర్తల కృషి, త్యాగాలతోనే అధికారం- ప్రభుత్వ ఫలాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత కార్యకర్తలదే- ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, మంత్రి అంబటి**

**సత్తెనపల్లి, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :**
విప్లవాత్మకమైన సంస్కరణల సుపరిపాలనతో సకలజనులకు మేలు జరుగుతోందని, ప్రభుత్వం అందిస్తున్న ఫలాలను భవిష్యత్తు తరాలకు అందించే బాధ్యత గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, క్రియాశీలక కార్యకర్తలదేనని మాజీమంత్రి, ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కార్యాలయంలో పట్టణ గృహ సారధులు, సచివాలయాల కన్వీనర్ల సమీక్షా సమావేశంలో ఆయన రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డొక్కా మాట్లాడుతూ కార్యకర్తల కృషి, త్యాగాలతోనే రాజకీయ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ వ్యవస్థలో క్రియాశీలక కార్యకర్తలే కీలకమన్నారు. మీరు బాధ్యతాయుతంగా పని చేస్తే జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ సుపరిపాలన పునరావృతం అవుతుందన్నారు. ప్రభుత్వ విధానాలను పార్టీ ఆలోచనలను ప్రజల్లోకి వెళ్ళేలా సమిష్టి కృషితో పని చేయాలని సూచించారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్, పక్కన మంత్రి అంబటి రాంబాబు

మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ వాలంటీర్లు, గృహ సారధులు, సచివాలయ కన్వీనర్ల వ్యవస్థలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రూపొందించారన్నారు. కన్వీనర్లు వాలంటీర్లపై పెత్తనం చేయకుండా గృహ సారధులతో కలిపి పార్టీని బలోపేతం చేయాలని, ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయికి అందేలా చూడాల్సిన బాధ్యత మీపైనే ఉందన్నారు. నియోజకవర్గంలోనూ మీరు గ్వరంగా చెప్పుకునేలా పరిపాలన అందిస్తున్నామన్నారు. గత పాలకుల్లాగా దౌర్జన్యపూరితంగా వ్యవహరించడం లేదని ఇలాంటి వాస్తవాలు తెలుసుకొని ప్రజలకు తెలియచెప్పాల్సిన బాధ్యత మీపై ఉందన్నారు. కార్యక్రమంలో వైకాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ, పార్లమెంట్ మహిళా నాయకురాలు డాక్టర్ గీతాహసంతి, మున్సిపల్ నాయకులు, చల్లంచర్ల సాంబశివరావు, వైస్ ఛైర్మన్‌లు షేక్.నాగూర్ మీరాన్, రమావతు కోటేశ్వరరావు నాయక్, యువజన నాయకులు కౌన్సిలర్ అచ్యుత శివప్రసాద్, పలు గ్రామాల సర్పంచ్‌లు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్‌పి వెల్వడం మేజర్ కాల్వకు నీరు విడుదల చేయాలి..

ఆయకట్టు సన్న చిన్నకారు రైతుల డిమాండ్

**ఎ కొండూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** నాగార్జున సాగర్ మూడో జోన్ మైలవరం బ్రాంచ్ కాల్వ పరిధిలోని వెల్వడం మేజర్ కాల్వకు సాగర్ జలాలను అధికారులు వెంటనే విడుదల చేసి పంటలను రక్షించాలని సన్నచిన్నకారు ఆయకట్టు రైతులు, మామిడి రైతులు ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కృష్ణారావుపాలెం మైలవరం బ్రాంచ్ కాల్వ రెగ్యులేటర్ వద్ద మొక్కుబడిగా ఇటీవల అధికారులు నీరు విడుదల చేసి తిరిగి వెంటనే నిలిపివేశారని దీనివల్ల



వెల్వడం మేజర్ కాల్వ ఆయకట్టు కింద సాగులో ఉన్న జొన్న, మొక్కజొన్న, మిర్చి తదితర పంటలతో పాటు మామిడి తోటలకు నీరు లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇకనైనా ఈ మైలవరం బ్రాంచ్ కెనాల్‌కు వెంటనే సాగర్ జలాలు విడుదల చేసి జొన్న మొక్కజొన్న మిర్చి మామిడి తదితర పంటలను రక్షించి ఆదుకోవాలని కృష్ణారావుపాలెం, చీమలపాడు, రామచంద్రాపురం, మంగాపురం, వెల్వడం తదితర గ్రామాల రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**- ఎన్ఎస్‌పి మైలవరం డిఈఈబి బావసింగ్ వివరణ..**

ఈ మైలవరం బ్రాంచ్ కెనాల్ పరిధిలోని వెల్వడం మేజర్ కాల్వకు సాగర్ నీరు విడుదల విషయమై ఎన్ఎస్‌పి మైలవరం డిఈఈ బి.భావసింగ్‌ను మంగళవారం ప్రభాత'వార్త' చరవాణి ద్వారా వివరణ కోరగా ఈ మైలవరం బ్రాంచ్ కెనాల్‌కు ఈ నెల 13న వారబంధీ ప్రకారం సాగర్ జలాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విడుదల చేయడం జరుగుతుందని, ఒకవారం ఆంధ్రా మరోవారం తెలంగాణ రాష్ట్రాలకు ఈ నీరు వారబందీ ప్రకారం విడుదల చేస్తారని డిఈఈ భావసింగ్ పేర్కొన్నారు.

# నేటి నుండి మస్తానయ్య ఉరుసు మహోత్సవాలు

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలోనే పేరొందిన గుంటూరులోని హజరత్ కాలే మస్తాన్‌షా అవులియా 131వ ఉరుసు మహోత్సవాలు ఈనెల 8నుంచి 12వరకు వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ధర్మకర్త రావి రామ్మోహనరావు తెలిపారు. 8ఉదయం తెల్లవారుజామున చాందీని అలంకరణ, బాబా సమాధిపై గంధ మహోత్సవం, రాత్రి గంధం ఊరేగింపు, 9సాయంత్రం గంధం పంచడం, దీపారాధన, 10రాత్రి ఖురాన్ పఠనం, 11ఫకీర్లకు అన్నదానం, బాబాకు భక్తులు సమర్పించిన శేషవస్త్రాల పంపిణీ, 12న బాబా ఆశీసులైన కుర్చిని యధాస్థానంలో ఉంచడంతో ఈ వేడుకలు ముగుస్తాయన్నారు. ప్రతిరోజు భక్తులకు అన్నదాన సంతర్పణ జరుగుతుందన్నారు. ఉరుసు వేడుకలకు బాబా సమాధితోపాటు పరిసరాలను చూడముచ్చటగా అలంకరించినట్లు తెలిపారు. ఆయన తన సతీమణి దూండేశ్వరీతో కలసి ఉరుసు ఆహ్వాన గోడపత్రికను ఆవిష్కరించారు.

# డిబిపి ఆధ్వర్యంలో మాత రమాబాయి అంబేద్కర్ 125వ జయంతి

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** దళిత బహుజన పార్టీ డిబిపి ఆధ్వర్యంలో గుంటూరు లాడ్జిసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద స్వర్గీయ మాత రమాబాయి అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు. పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి కన్నీటి నివాళులర్పించారు. ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఎదగడానికి వెనుక ఆయన భార్య రమాభాయి అంబేద్కర్ కృషి త్యాగం ఎంతో ఉందన్నారు. తన నలుగురు పిల్లలు మరణించినా...ఆధైర్యపడకుండా అంబేద్కర్ చదువులకు తనకష్టంతో అంబేద్కర్ ఆశయాలకు అండగా నిలిచారని ఆమె త్యాగానికి గుర్తు రమాబాయి అంబేద్కర్ అని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జక్కుల నెలబాలుడు, పార్టీ గుంటూరు జిల్లా ఇన్‌చార్జీ కొరబండి ఆనందబాబు, జిల్లా యూత్ విభాగం కన్వీనర్ షేక్ ఖాదర్‌వలీ, పార్టీ నాయకులు బత్తుల శివకుమార్, వడ్డెర మహిళా నాయకురాలు తాడిగిరి రత్నాకర్, రజిని పాల్గొన్నారు.

# ఇంటింటికి రేషన్ వాహనం తనిఖీ

చాట్రాయి, ఫిబ్రవరి7, ప్రభాతవార్త
ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటికీ రేషన్ సరఫరా కార్యక్రమంపై చాట్రాయి తహిశిల్దారు విశ్వనాధరావు దృష్టిసారించారు. ఈ మేరకు మంగళవారం చాట్రాయిలో రేషన్ ఇస్తున్న వాహనాన్ని పరిశీలించటంతోపాటు స్టాకును కూడా పరిశీలించారు. రేషన్ ఇవ్వటంలో ఎక్కడైనా అవకతవకలు జరిగితే ఊరుకోబోమని ఆయన హెచ్చరించారు. ప్రతి ఇంటికీ ప్రభుత్వం అందిస్తున్న



రేషన్ సరుకులు అందాలని దీనిలో ఎటువంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదని ఆయన తెలిపారు. ప్రభుత్వం ఎన్ని నిబందనలు పెట్టి తనిఖీలు నిర్వహించినప్పటికీ రేషన్ బియ్యం మాత్రం పక్కదారి పడుతున్నాయనే విమర్శలు వినవస్తున్నాయి. ప్రభుత్వం అందించే రేషన్ సరుకులు కూడా అందరికీ అందటం లేదని కందిపప్పు, పంచదార నల్లబజారుకు తరలిపోతుండగా బియ్యం కూడా రేషన్ నడిపే వ్యక్తులే కొనుగోలు చేసి తిరిగి అమ్మకాలు చేస్తున్నారని తెలుస్తోంది. కార్డు పట్టుకొని రేషన్ కోసం రాగానే బియ్యం కావాలా, డబ్బులు ఇమ్మంటారా అని వాహనదారులే అడుగుతున్నారు. ఇటీవల చాట్రాయిలో సొసైటీ రోడ్డులో రేషన్ బియ్యం ఇచ్చే వాహనంపై ప్రభాతవార్త నిఘా పెట్టగా పదిమంది రేషన్ బియ్యం కోసం వస్తే 8 మందికి పైకం ఇచ్చి కొనుగోలు చేశారు. దీనిని ప్రభాతవార్త గమనించటంతో కొందరు సెల్‌ఫోన్‌లలో రికార్డు కూడా చేశారు. ఈ విధంగా మండలంలో చాలా గ్రామాలలో రేషన్ ఇచ్చే వాహనాల నుండి బియ్యం ఇబ్బంది లేకుండా తరలివెళ్తున్నట్లు తెలుస్తోంది. నిత్యం రేషన్ బియ్యం మండలం దాటి తరలిపోతోందని దీనిపై అధికారులు దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# సభ్యులకు తెలియకుండా నిధులు ఏలా కేటాయిస్తాం

చాట్రాయి, ఫిబ్రవరి7, ప్రభాతవార్త
చాట్రాయి మండల పరిషత్‌కు సంబందించిన నిధులు ఎం.పి.టి.సి.లకు తెలియచెప్పిన తర్వాతే గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయింపు చేస్తున్నామని మండల పరిషత్ అద్య క్షులు లంకా నిర్మల



చెప్పారు. మంగళవారం చాట్రాయి మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పి.టి.సి.లతో సమావేశం అయిన ఆమె సభ్యులకు తెలియకుండా నిధులు కేటాయింపులు జరుగుతున్నాయనే వార్తలు అవాస్తవమని ఖండించారు. కొన్ని దినపత్రికలలో పనికట్టుకొని ఆరోపణలు చేస్తున్నాయని వీటిని నిరూపించాలని ఆమె డిమాండ్ చేశారు. మండల పరిషత్ సమావేశానికి ముందుగానే ఎం.పి.టి.సి.లకు మండల పరిషత్‌లో ఉన్న నిధులు వాటి కేటాయింపుల గురించి స్పష్టంగా తెలియచేస్తున్నామని ఆ తర్వాత గ్రామాలలో ఉన్న ఇబ్బందులకు అనుగుణంగా కేటాయింపులు జరగుతున్నాయని చెప్పారు. వెనుకబడిన చాట్రాయి మండల పరిషత్ నిధులు కూడా కొద్ది మొత్తంలో రావటం వల్ల గ్రామాలలో పూర్తిస్థాయిలో కేటాయింపులు చేయలేకపోతున్నామని ఇందుకోసం జిల్లా పరిషత్ మండల పరిస్థితిని వివరిస్తున్నట్లు ఆమె చెప్పారు. అయితే మండలంలో ఉన్న ఎం.పి.టి.సి.లు కూడా హాజరై నిధులు కేటాయింపు పారదర్శకంగా జరుగుతోందని సభ్యులు తెలియటం లేదని ఎవ్వరు ఎక్కడ ప్రకటన చేసిన దాఖలాలు లేవని ఆవాస్తవమైన వార్తలు రాయవద్దని సభ్యులు ముక్తకంఠంతో చెప్పారు. మండల పరిషత్ అధ్యక్షురాలుకు పూర్తి స్థాయిలో మద్దతు పలుకుతున్నామని నిదులు గురించి వార్తలు రాసేటప్పుడు కనీసం ఎం.పి.పి., ఎం.డి.ఓ.లను అడిగి తెలుసుకొని వాస్తవాలను రాయాలని పలువురు ఎం.పి.టి.సి.లు సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఎం.పి.టి.సి.లు పాల్గొన్నారు.

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించడమే ఏకైకలక్ష్యం

**తాడేపల్లి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** మత విద్వేషాలను రెచ్చగొడుతున్న కేంద్రప్రభుత్వం, అవినీతి కుటుంబ పాలన చేస్తున్న రాష్ట్రప్రభుతా ్వలను గద్దె దించడమే ఏకైక లక్ష్యంగా రాహుల్‌గాంధీ పిలుపుమేరకు "హాత్ సే హాత్ జోడో యాత్ర"ను చేపట్టినట్లు కాంగ్రెస్ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం అన్నారు. మంగళవారం ఎంటిఎంసి పరిధిలోని కుంచనపల్లి ప్రాతూరు, చిర్రావూరులో షేక్ సలీం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పాదయాత్ర 4వ రోజుకు చేరింది. ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ నియోజవర్గఆల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ప్రతీ గడపకు తీసుకెళతామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి వస్తే పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్ నిత్యావసర సరుకులు ధరలు తగ్గిస్తామన్నారు. కార్యక్రమంలో కాం గ్రెస్ పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు పఠాన్ సుభాని, సీనియర్ నాయకులు గోలి సాంబశివరావు, అమరా సుధాకర్, షేక్ చాంద్‌బాషా, ప్రాతూరు గ్రామ అధ్యక్షులు సల్మాన్, చిర్రావూరు మోహన్, హరిబాబు, పి.రసూల్, శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

# గుణదల మేరీమాత ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ మళ్ళింపు

**విజయవాడ క్రైం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త**
గుణదల మేరీ మాత ఉత్సవాల సందర్భంగా ఈ నెల 8 రాత్రి నుండి 12వ తేదీ రాత్రి వరకు ట్రాఫిక్‌ను మళ్ళించనున్నట్లు సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. పండిట్ నెహ్రూ సిటీ బస్టాండు నుండి గన్నవరం, ఆటోనగర్ వైపుకు ఏలూరు రోడ్డు మీదుగా వెళ్ళే ఆర్టీసి బస్సులు పిసిఆర్ జంక్షన్, ఆర్‌టిసి వై జంక్షన్, స్వర్ణా హోటల్ జంక్షన్, అప్సరా జంక్షన్, విజయా టాకీసు, దీప్తి జంక్షన్, చుట్టుగుంట సెంటర్, కుడి విశాలాంధ్ర రోడ్డు వైపుకి తిరిగి, మెట్రోజంక్షన్, నైస్ బార్ జంక్షన్, జమ్మిచెట్టు, సిద్ధార్థ జంక్షన్, అమ్మ కళ్యాణ మండపం, క్రీస్తురాజపురం, సాయి హోటల్ జంక్షన్, డెంటల్ ఆస్పత్రి రోడ్, మహానాడు జంక్షన్ మీదుగా రామవరప్పాడు, ఆటోనగర్ వైపుకు వెళ్ళాలని తెలిపారు.

2.గన్నవరం, ఆటోనగర్ నుండి ఏలూరు రోడ్డు మీదుగా పండిట్ నెహ్రూ సిటీ బస్టాండు వైపుకు వచ్చే ఆర్టీసి, సిటీ బస్సులు రామవరప్పాడు రింగ్ వరకు వచ్చి ఏలూరు రోడ్డు లోఇయస్ఐ జంక్షన్ వద్ద నుండి ఎడమ వైపుకు తిరిగాలని, గుణదల పోస్టాఫీస్, మద్దె రావమ్మ గుడి జంక్షన్, సంగం డైరీ జంక్షన్, మాచవరం పోలీస్ స్టేషన్ మీదుగా అమ్మ కళ్యాణ మండపం, సిద్ధార్థ జంక్షన్, జమ్మిచెట్టు, మధుచౌక్, శిఖామణి సెంటర్, రెడ్ సర్కిల్, గోపాలరెడ్డి రోడ్, ఆర్ఐఒ జంక్షన్, సివిల్ కోర్ట్సు, మహంతి మార్కెట్, బందర్ లాకులు, పిసిఆర్ జంక్షన్, పండిట్ నెహ్రూ బస్టాండు వైపుకు వెళ్ళాలని పేర్కొన్నారు.

3.మేరీ మాత ఉత్సవాల కోసం స్పెషల్ ఆర్టీసి బస్సులు పండిట్ నెహ్రూ బస్టాండ్, పిసిఆర్ జంక్షన్, ప్రకాశం విగ్రహం, రైల్వే స్టేషన్ తూర్పు బుకింగ్, ఏలూరు లాకుల జంక్షన్, జియస్‌రాజు రోడ్డు, జింఖానా జంక్షన్, సీతన్నపేట గేటు జంక్షన్, బిఆర్‌టియస్ రోడ్డు లోకి తిరిగి శారదా కళాశాల జంక్షన్, ఫుడ్ జంక్షన్, మధురానగర్ జంక్షన్, మధురానగర్ కొత్త వంతెన వద్ద ఆర్టీసి వారిచే ఏర్పాటు చేసిన టెంపరరీ బస్టాండు వరకు అనుమతిస్తామని తెలిపారు. తిరిగి సదరు బస్సులు అదే మార్గంలో పియన్‌బియస్ సిటీ బస్టాండుకు చేరుకోవాలని తెలిపారు.



మాట్లాడుతున్న సిపి క్రాంతి రాణా టాటా

4.బిఆర్టీఎస్ రోడ్డు, మాచవరం డౌన్ వైపు నుండి రామవరప్పాడు రింగ్ వైపుకు వచ్చే వాహనాలు చుట్టుగుంట సెంటర్, విశాలాంధ్ర రోడ్డు, మెట్రో జంక్షన్, నైస్ బార్ జంక్షన్, జమ్మిచెట్టు, సిద్ధార్థ జంక్షన్, అమ్మ కళ్యాణమండపం, రమేష్ హాస్పటల్ జంక్షన్, మహానాడు జంక్షన్, రామవరప్పాడు రింగ్‌కు వెళ్ళాలని తెలిపారు.

5.రామవరప్పాడు రింగ్ వైపు నుండి బిఆర్‌టియస్ రోడ్డు, మాచవరం డౌన్ వైపుకు వెళ్ళే వాహనాలు రామవరప్పాడు రింగ్, మహానాడు జంక్షన్, రమేష్ హాస్పటల్ జంక్షన్, అమ్మ కళ్యాణ మండపం, సిద్ధార్థ జంక్షన్, జమ్మిచెట్టు, నైస్‌బార్ జంక్షన్, విశాలాంధ్ర రోడ్డు, చుట్టుగుంట సెంటర్, బిఆర్టీఎస్ రోడ్డు, మాచవరం డౌన్‌కు వెళ్ళాలని తెలిపారు.

6. ఈ నెల 9వ తేదీ రాత్రి నుండి 12వ తేదీ వరకు గుణదల పడవల రేవు జంక్షన్ నుండి గుణదల ఇఎస్ఐ జంక్షన్ వరకు ఏ విధమైన వాహనాలు అనుమతించమని ఆయన స్పష్టం చేశారు.

7.గుణదల గంగిరెద్దుల దిబ్బ వైపు నుండి బెత్లెహాం నగర్ రోడ్డు మీదుగా పడవల రేవు వైపుకు ఇరువైపులా ఏ విధమైన వాహనాలను అనుమతించమని పేర్కొన్నారు.

9.ఏలూరు రోడ్డులో ఆటో రిక్షాలను మాచవరం డౌన్ వరకు మాత్రమే అనుమతిస్తామన్నారు.

10.రామవరప్పాడు రింగ్ నుండి ఆటో రిక్షాలను ఏలూరు రోడ్డులో ఇఎస్ఐ జంక్షన్ వరకు మాత్రమే అనుమతిస్తామని తెలిపారు.

**పార్కింగ్ వివరాలు :** విజయవాడ సిటీ, తిరువూరు, నందిగామ, జగ్గయ్యపేట, ఇబ్రహీంపట్నం, హైదరాబాద్ నుండి వచ్చే వారు కార్లు, ఆటోలను పడవల రేవు వద్ద, మధురానగర్ వంతెన వద్ద, బిఆర్టీఎస్ రోడ్డు మధ్య రోడ్డులో పార్కింగ్ చేసుకోవాలని, డ్యూటీలో ఉన్న అధికారులు, సిబ్బంది వాహనాలు సెయింట్ జోసెఫ్ హైస్కూలు మైదానం లోను, మచిలీపట్నం, ఏలూరు, గన్నవరం, పటమట వైపు నుండి వచ్చే ద్విచక్ర వాహనాలు జియాన్ బైబిల్ కళాశాల మైదానం ఎదురుగా ఉన్న ఖాళీ స్థలం లోను, కార్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలు, ఇఎస్ఐ హాస్పటల్ మైదానం లోను, డాక్టర్ వైఎస్ఆర్ మెడికల్ కళాశాల మైదానం లోను పార్కింగ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

# ప్రజల నమ్మకాన్ని కోల్పోయిన వైకాపా

**పొన్నూరు, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో విఫలమైన వైకాపా ప్రభుత్వం ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయిందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. నిడుబ్రోలు 11వ వార్డులో మంగళవారం జరిగిన ఇదేం ఖర్మ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికి తీసుకెళ్ళారు. ఈ సందర్బంగా గత టిడిపి ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఈ నాలుగేళ్ళలో చేసిన అభివృద్ది ఏమీ లేదన్నారు. ప్రజలకు ఇచ్చిన పెన్షన్లను కూడా ఏవో కుంటి సాకులతో తీసేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం పూనుకొందన్నారు. గతంలో ఒంటి మహిళ పెన్షన్ టిడిపి ప్రభుత్వం ఇవ్వడం



జరిగిందన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఆ విధానాన్ని తీసేసిందన్నారు. దీంతో వారంతా జీవనాధారాన్ని కోల్పోయారన్నారు. పెద్దలు ఇచ్చిన ఇల్లు ఉన్నంత మాత్రానా పెన్షన్ నిలిపివేస్తారా..? ఇదెక్కడి న్యాయమని ప్రశ్నించారు. వైకాపా పూర్తిస్థాయిలో ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తుందన్నారు. ప్రజలంతా ఏకమై త్వరలోనే ప్రభుత్వానికి బుద్ది చెప్పేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. మునిసిపాలిటీ మౌళిక వసతులు కల్పించకపోగా చెత్త పన్ను అంటూ కొత్తరం వసూలు చేస్తూ ప్రజలను ఇబ్బందులు పాల్జేస్తుందన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడూ చూడలేదని ప్రజలు అనుకొంటున్నారన్నారు. కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, షేక్ బాజిసాహెచ్, పఠాన్ పిరోజ్‌ఖాన్, బొర్రు రామారావు, సుఖవాసి సుధీర్‌చంద్, జాగర్లమూడి సుధీర్, లక్ష్మీనారాయణచౌదరి, ఆరెవరప్రసాద్, బత్తిన శ్రీనివాసరావు, చలమశెట్టి సీతారామయ్య, గరిగంటి సాయిబాబు, నల్లమోతు రాధాకృష్ణ, సాయికృష్ణ, మాదల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జేఈఈఈ మెయిన్ పరీక్షలో విజ్ఞాన్ విజయభేరి

**పొన్నూరు, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** ఇటీవల నిర్వహించిన జేఈఈ మెయిన్ పరీక్షా ఫలితాల్లో అఖిల భారతస్థాయిలో విజ్ఞాన్ విద్యార్థులు విజయభేరి మోగించారని విజ్ఞాన్ విద్యాసంస్థల సమన్వయకర్త గుదిమెళ్ళ శ్రీకూర్మనాథ్ మంగళవారం తెలిపారు. చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో విజ్ఞాన్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జె.మోహనరావు



మాట్లాడుతూ మా వద్ద ఐఐటీ మెయిన్స్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో 25శాతం మంది విద్యార్థులు 90శాతంపైగా పర్సంటైల్ సాధించారని చెప్పారు. అందులో డి.నీరజ్‌బాబు(99.21), జి.జితేంద్ర మోహన్(98.48), జి.విష్ణువర్ధన్‌బాబు(97.69), ఎం.జస్వంత్‌సాయి(97.51), ఎం.పవన్‌సాయి(95.42), ఎ.సంపత్(95.27), ఎస్.శ్రీరామ్(95.15), వై.ఈశ్వర్ సుమంత్(94.96), ఎం.దిలీప్‌బాబు(94.84), ఎం.వరున్(94.75), జె.చంద్రశేఖర్(94.37), బి.ఓంసాయిచంద్(94.3), జె.వీరభద్ర(93.98), కె.వెంకటశివ ప్రణయ్(93.55), ఏ.లోకేష్(90) పర్సంటైల్ సాధించారని వెల్లడించారు. గత 44సంవత్సరాలుగా పరిమిత సంఖ్యలో ప్రవేశాలు కల్పిస్తూ ప్రతి ఒక్క విద్యార్థి విజయమే లక్ష్యంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. పోటీ పరీక్షలకు తగిన విధంగా తాము అందజేస్తున్న అత్యున్నత స్థాయి విద్యావిధానం వల్లనే తమ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారని పేర్కొన్నారు. అత్యుత్తమ పర్సంటైల్ సాధించిన విద్యార్థులు విజ్ఞాన్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య, వీసి పి.నాగభూషణ్ అధ్యాపకులు అభినందించారు.

# అక్రమార్కులపై స్పందించని కలెక్టర్

**- మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్**

**పొన్నూరు, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** అధికారపార్టీ ఎమ్మెల్యేలు, నాయకులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నా వాటిని పట్టించుకోకుండా అక్రమార్కులకు జిల్లా కలెక్టర్ అండదండలు అందించడం చాలా విచారకరమని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. పొన్నూరు నియోజకవర్గంలో అక్రమ క్వారీయింగ్ జరుగుతున్నా, తాము పర్యటించి అందుకు సంబంధించిన ఆధారాలు అందజేసినా వాటిపై చర్యలు చేపట్టకపోవడం అధికార పార్టీ నాయకులకు అండదండలు అందించడమేనన్నారు. శేకూరు, శలపాడు, వీరానాయకుని పాలెం, వడ్లమూడి



క్వారీలలో నిబంధనలకు విరుద్దంగా జరుగుతున్న అక్రమ గ్రావెల్ తరలింపుపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ కంటితుడుపు చర్యగా తెనాలి సబ్ కలెక్టర్ నేతృత్వంలో కమిటి వేసి తాము ఫిర్యాదు చేసిన క్వారీలను వదిలేసి ఎక్కడో ఉన్న క్వారీలపై విచారణ చేసి అక్రమార్కులుగా అండదండలు అందించడం సిగ్గుచేటన్నారు. గతంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు సక్రమంగా పనిచేయడంలేదని, ధాన్యం కొనేనాధుడే లేడని, మిల్లుల యజమానులను బస్తాకు రూ.100వసూలు చేస్తున్నారని ఫిర్యాదు చేసినా కలెక్టర్ పట్టించుకోలేదన్నారు. జొన్న, మొక్కజొన్న కొనుగోళ్ళలో పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలు జరిగాయని చెప్పినా కలెక్టర్ ఆ వైపు కూడా కన్నెత్తి చూడలేదన్నారు. అక్రమ క్వారీయింగ్ వల్ల పెద్ద పెద్ద లారీలు తిరగడం వల్ల రోడ్లు, కాలువలు, బ్రిడ్జీలు పాడైపోతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అక్రమార్కులకు, మైనింగ్ మాఫియాకు కొమ్ముకాస్తున్న అధికారులపై టిడిపి తరపున చర్యలు తీసుకొనేందుకు వివిధ రకాల ఫోరంలను ఆశ్రయిస్తామన్నారు. అధికారులు తీరు మార్చుకోకపోతే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. ఉద్యోగులు జీతాల కోసం ఎన్నడైనా గవర్నర్ కలవడం, సీఎస్‌ను కలవడం ఉందా..? అని ప్రశ్నించారు. సీఎస్ వివేకా హత్యకేసులో ముద్దాయిలను కారులో ఎక్కించుకొని తిరగడాన్ని చూస్తూ సీఎస్ పనితీరు అర్ధమవుతుందన్నారు. ఉద్యోగులు సీఎస్‌ను కలిసినా, బండరాయిని కలిసినా ఒక్కటేనన్నారు. సమావేశంలో జాగర్లమూడి సుధీర్, సుఖవాసి సుధీర్‌చంద్, బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, నన్నపనేని ప్రభాకరరావు తదితరులున్నారు.

# అభివృద్ధి పనుల వేగాన్ని పెంచాలి

**-ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య**

**పొన్నూరు, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగాన్ని పెంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. పంచాయితీరాజ్ నిధులు, గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో అవసరమైన చోట అభివృద్ధి పనులను చేపట్టాలన్నారు. మండలంలో 20సచివాలయాలకు గాను 12సచివాలయాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం పంచాయితీరాజ్‌లో ఎఈలు లేకపోవడం కూడా పనులు జాప్యానికి కారణంగా చెప్పారు. అధికారులు పనులు నిర్వహించే గ్రామాల్లో ఆ గ్రామానికి చెందిన సర్పంచి, ఎంపిటీసిలతో సమన్వయం



చేసుకోవాలన్నారు. గడప గడపకు కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన సమస్యలను సత్వరమే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించినప్పుడే ప్రభుత్వం, అధికారులపై నమ్మకం కలుగుతుందన్నారు. ముఖ్యమంత్రి స్థాయిలో సంక్షేమ పథకాల అమలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వాటిని నిధులు కేటాయింపులు చేస్తున్నారన్నారు. మనం కూడా మన స్థాయిలో వాటిని సద్వినియోగం అయ్యే విధంగా చూడాల్సి ఉందన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. వ్యవసాయశాఖ, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్ తదితర శాఖల పరిధిలోని సమస్యలను పరిష్కరించాలన్నారు. సమావేశంలో ఎంపిపి భవనం పద్మలీల, ఎంపిడిఓ భవనం మారుతీ శేషమాంబ, డిప్యూటీ తహశీల్దార్ నలబొట్ల వాసు, ఈఓపిఆర్డీ పూషడపు శివ సుబ్రహ్మణ్యం,అన్ని శాఖల అధికారులు, ఎంపిటీసిలు, సర్పంచులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

**బాపట్ల,ఫిబ్రవరి7,ప్రభాతవార్త :**

యువతరాన్ని చెడు మార్గాలలో నడిపిస్తున్న దురలవాట్లలో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రమైనదని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు పలుజిల్లాలోని పోలీసుస్టేషన్‌ల పరిధిలో మంగళవారం మాదకద్రవ్యాల వాడకం వలన కల్గు దుష్పరిణామాల పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా మార్చాలనే లక్ష్యంతో రాష్ట్ర డిజిపి కె.వి రాజేంద్రనాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు యువత మేలుకో భవితను మలచుకో ,డ్రగ్స్ వదులుకో అంటూ జిల్లాలోని వివిధ కళాశాలలు ,పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులకు మాదకద్రవ్యాల కు ఎలా దూరంగా ఉండాలో సూచనలు ఇస్తూ అవగాహన కార్యక్రమాలను నిర్వహించటం జరిగిందన్నారు. మాదకద్రవ్యాల వలన మానవ శరీరానికి హాని కల్గుతుందన్నారు. వాటిని వాడకం ఒక ప్రమాదమైన వ్యసనమని,యువతరాన్ని దారి మళ్ళించి చెడు మార్గాలలో నడిపిస్తున్న దురలవాట్లలో మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైనదన్నారు.బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే ఉద్దేశ్యంతో తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలో,కళాశాలలో చేరి ్పస్తున్నారన్నారు. స్నేహితులు ప్రభావంతో డ్రగ్స్ ఏవిధంగా ఉంటాయో అని తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో డ్రగ్స్ తీసుకోవడం ప్రారంబిస్తారన్నారు. ప్రారంభదశలో బాగానే ఉన్నట్లు అనిపిస్తుందన్నారు. ఒకసారి డ్రగ్స్‌కు అలవాటు పడితే అవి మీ జీవితాన్ని నాసనం చేస్తాయన్నారు. నల్లమందు, గంజాయి, మార్ఫిన్, హెరాయిన్, చరస్, మారిజువానా,కొకైన్,ఎల్ఎస్.డి మొదలైన వాటికి దూరంగా ఉండాలన్నారు. కొంతమంది స్వార్ధపరులు వారి స్వార్ధప్రయోజనాల కోసం మాదక ద్రవ్యాల అక్రమ రవాణాకు పాల్పడుతూ యువతను లక్ష్యంగా చేసుకుని మాదకద్రవ్యాలను విక్రయిస్తున్నారన్నారు. వీటికి అలవాటు పడిన విద్యార్థులు చదువులు వదిలి సర్వస్వం కోల్పోయి నాసనమవుతున్నారన్నారు. వీటికి బానిసలైన వారు నేరాలు చేయడానికి కూడా వెనకాడరన్నారు. మాదకద్రవ్యాల నిరోధానికి



భారత ప్రభుత్వం నార్కోటిక్స్,డ్రగ్స్ వంటి సైకోట్రాఫిక్ సబె ్షన్సస్ చట్టాన్ని చేసిందన్నారు.మాదకద్రవ్యాలు కల్గిఉన్నా,వినియోగించినా 10 నుంచి 20 సంవత్సరాల కఠిన కారాగారశిక్ష విధించటం జరుగుతుందన్నారు.పోలీస్‌శాఖ అధ్వర్యంలో జిల్లా లో మాదకద్రవ్యాలను నిర్మూలించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీనికి ప్రజలు కూడా సహాయ సహాకారాలు అందించాలన్నారు.

# విద్యారంగాన్ని కార్పోరేటీకరణ చేసే నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేయాలి




**బాపట్ల,ఫిబ్రవరి7,ప్రభాతవార్త :** విద్యారంగాన్ని కాషాయికరణ,కార్పోరేటీకరణ చేసే జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలని పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు యూ. గనిరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రజా వ్యతిరేక ఎన్ఈపి2020రద్దుచేయాలని కోరుతూ అఖిల భారత విద్యా హక్కు వేదిక,ఏపి విద్యా పరిరక్షణ కమిటిఇచ్చిన పిలుపు మేరకు పిడిఎస్‌యూ అధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర ్భంగా పిడిఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు యూ.గనిరాజ్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం 2020 ను వెంటనే రద్దు చేయాలన్నారు. మోదీ ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ప్రజా వ్యతిరేకమైనదన్నారు. రిజర్వేషన్‌లకు ఎగనామం పెడుతుందన్నారు. రాష్ట్రాల పెడరల్ హక్కులను హారిస్తుందని అయన అగ్రహం వ్యక్తం చేశారు. జగన్‌ప్రభుత్వం రా ష్ట్రంలో జాతీయ విద్యావిధానాన్ని అమలు చేస్తూ పాఠశాలలను ముక్కలు చేస్తుందని విమర్శించారు.3,4,5 తరగతులను హై స్కూల్స్‌లో విలీనం చేస్తూ సుమారు 3వేల ప్రాధమిక పాఠశాలలను రద్దు చేసిందన్నారు.విద్యాహక్కు చట్టానికి విరుద్దంగా మాతృభాషా మాద్యమాన్ని లేకుండా చేశారన్నారు. తెలుగుమీడియంలో చదువుకోవాలంటే ప్రక్క రాష్ట్రాలకు పోవాల్సిన దుస్ధితి వచ్చిందన్నారు. రాష్ట్రంలో 50వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్న మూడున్నర సంవత్సరాల కాలంలో ఒక్క పోస్టు కూడా భర్తి చేయలేదన్నారు. ఫిబ్రవరి 1 న ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 2,5 శాతం మాత్రమే కేటాయించారన్నారు. 1966లోనే కొఠారి కమీషన్ సూచించిన విధంగా కేంద్ర బడ్జెట్‌లో 10శాతం,రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.అదే విధంగా నూతనజాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్‌కు వినతీ ప త్రాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఎఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల ప్రసాద్,పిడిఎస్‌యూ జిల్లా కార్యదర్శి పి.ప్రసన్న,నాయకులు హాఫీ,సుద,శేషాద్రి,తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ వైద్యులు డాక్టర్ యడ్లబ్రహ్మాజీకి పితృవియోగం

**తెనాలి, ఫిబ్రవరి 7, ప్రభాత వార్త :** పట్టణంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ యడ్ల బ్రహ్మాజీ తండ్రి యడ్ల రాజారావు మంగళవారం తెల్లవారు ఝామున అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పలువురు పట్టణ ప్రముఖులు రాజారావు భౌతికాయం చెంత పుష్పగుచ్చాలుంచి నివాళులర్పించారు. బ్రహ్మాజీ కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సంతాపాన్ని తెలిపారు.

# టివి ఆర్టిస్టు కేసనకుర్తి రేవతిశంకర్‌కు ఎన్టీఆర్ పురస్కారం

**తెనాలి, ఫిబ్రవరి 7, ప్రభాత వార్త :** శకపురుషుని శత జయంతి ఉత్సవాలు సంవత్సర కాలం పాటు నిర్వహిస్తున్న నేపద్యంలో మాజీ మంత్రి వర్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ సారధ్యంలో బోసురోడ్డులోని పెమ్మసాని ధియేటర్‌లో ప్రతి రోజు ఎన్టీఆర్ ఉచిత చిత్రాల ప్రదర్శన కళాకారులకు, కళాభిమానులకు, సినీ ప్రేక్షకులకు ఆనందాన్ని పంచుతుంది. ఈ క్రమంలో మంగళవారం ఎన్టీఆర్ నటించిన ఇంటిగుట్టు చిత్రాన్ని ప్రదర్శించారు. చిత్రవిరామ సమయంలో ప్రముఖ గాయకురాలు, రేడియో, టివి ఆర్టిస్టు కేసనకుర్తి రేవతి శంకర్‌ను ఎన్టీఆర్ పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు సూరపనేని అనురాధ, పడవల కమల, ఎస్.ఉమ, దేవరపల్లి భవానిలు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించగా కార్యక్రమంలో డాక్టర్ అయినాల మల్లేశ్వరరావు, పెమ్మసాని పోతురాజు, ఎన్టీఆర్ జగన్, పడవల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన స్వామివారి వార్షిక బ్రహోత్సవాలు

**తెనాలి, ఫిబ్రవరి 7, ప్రభాత వార్త :** స్థానిక షరాఫ్ బజార్‌లో వేంచేసియున్న శ్రీ సువర్చలా సమేత శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహోత్సవాలు మంగళవారం ఘనంగా ముగిశాయి. ఉత్సవాలలో భాగంగా చివరి రోజైన మంగళవారం పుష్పోత్సవ



కార్యక్రమం కనుల పండుగగా నిర్వహించారు. వంశపారం పర్య అర్చకులు రొంపిచర్ల శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో ఎన్జీఎల్ రఘురాం, నాగ మారుతీలు వైదిక క్రతువులు శాస్త్రోక్తంగా జరిపారు. వివిధ రకాల పుష్పాలతో కార్యక్రమం కమనీయంగా రమణీయంగా నిర్వహించారు. శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి సంకీర్తన బృందం సభ్యులు ఆలపించిన భక్తి కీర్తనలు అందరిని అలరింప చేశాయి. ఆలయ వ్యవస్థాపక కుటుంబ సభ్యులు ఎస్‌బి శివ దంపతులు, నిఖిల్ శాండిల్య దంపతులు, ఆలయ ఈవో అవుతూ శ్రీనివాసరెడ్డిలు పూజాది కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు విశేష సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్దలతో స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో సంకీర్తన బృందం సభ్యులు, సంకీర్తన సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా వైకుంఠపుర వాసునికి పుష్పయాగం

**తెనాలి, ఫిబ్రవరి 7, ప్రభాత వార్త :** వైఖానస ఆగమ పండితుల స్వీయ పర్యవేక్షణలో శ్రీలక్ష్మీ పద్మావతి సమేతుడైన శ్రీ వెంకటేశ్వరస్వామివారికి ఆలయ ప్రధమ అర్చక స్వామి వైఖానస పండితులు గంజాం నరసింహాచారి జయంతోత్సవాన్ని పురస్కరించుకుని వైకుంఠపురం ఆలయ కళ్యాణ మండపంలో స్వామివారికి, అమ్మవార్లకు మంగళవారం నిర్వహించిన పుష్పయాగ కార్యక్రమం ఆధ్యంతం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపింది. ద్వితీయ తిరుపతిగా వైకుంఠపురం ఆలయ నిర్మాణ సమయం నుండి శ్రీ వెంకటేశ్వరస్వామి సేవలో తన జన్మను సార్ధం చేసుకున్న నరసింహాచార్యులు తెనాలి పట్టణ పరిసర ప్రాంత భక్తులకు పెద్ద ఆచార్యులుగా స్వామివారికి భక్తుడికి సంధాన కర్తగా అర్చక సేవలు అందించారు. నరసింహాచారి కుటుంబ సభ్యులు నేటికి స్వామివారి సేవలో కొనసాగుతున్నారు. ఈ క్రమంలో పుష్పయాగ క్రతువు ప్రత్యేకతను సంతరించుకుంది. సోమవారం సాయంత్రం అంకురార్పణతో ప్రారంభమైన ఉత్సవాలు మంగళవారం అన్నప్రసాద వితరణతో ముగిశాయి. గంజాం పున్నమాచార్యులు, గంజాం శ్రీనివాసాచార్యులు, సాయివరం, సాయితరుణ్, సాయిశ్రీకర్ పూజా



విధులను నిర్వహించగా వైఖానస ఆగమ పండితులు రొంపిచర్ల నాగమారుతీ, సాకేత్, విఖనస, దత్తసాయి, సాయిప్రవీణ్, అంజనీకుమార్, యాగ్నిక సేవలను నిర్వహించారు. విశ్వక్సేన పూజ, పుణ్యాహావచనం, అంకురారోపణ, వాస్తుహోమం, అగ్ని ప్రతిష్టాపన, పంచగవ్యాసన, స్వామివారికి పంచామృతాభిషేక పూజలు, యాగ్నిక క్రతువులో లక్ష్మీహోమం, ఆయుష్ హోయం, సుదర్శన హోమం, సర్వగాయత్రి హోమాలతో కలిపి మహాశాంతి హోమ క్రతువు పూర్ణాహుతితో ముగిసింది. అనంతరం పుష్పయాగ కార్యక్రమాన్ని భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల సువాసన భరితమైన పువ్వులు, తులసి దళాలతో నిర్వహించిన పుష్పయాగ సేవ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆలయ అర్చకులు తమ వంతు సేవలు అందించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ చేశారు.

# గణతంత్ర వేడుకల్లో పిబియన్ విద్యార్థి ప్రతిభ

**పొన్నూరు, ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:**



నిడుబ్రోలు పిబియన్ కళాశాలకు ఎన్‌సిసి విభాగానికి చెందిన ఎన్‌సిసి క్యాడెట్ ఎన్.మణికంఠ న్యూఢిల్లీలో జనవరి 26నుండి 28 వరకు జరిగిన 74వ గణతంత్ర వేడుకలకు ఎంపికై మంచి ప్రతిభను కనబరచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శివకుమారి తెలిపారు.

ఈ వేడుకల్లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారత జాతీయ జెండాను ఆవిష్కరించి త్రివిధ దళాలతోపాటు ఎన్‌సిసి క్యాడెట్స్ ఇచ్చే గౌరవ వందనం స్వీకరించే కార్యక్రమంలో పాల్గొనడంకళాశాలకు, పట్టణానికి గర్వకారణమన్నారు. ఈ సందర్భంగా మణికంఠను ప్రిన్సిపాల్ శివకుమారి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీకాంత్, ఎన్‌సిసి కేర్ టేకర్ షేక్ నాగూర్ బాషా తదితరులు అభినందించారు.

# అభ్యున్నతే లక్ష్యంగా జగనన్న సంక్షేమ సేవలు

**తెనాలి, ఫిబ్రవరి 7, ప్రభాత వార్త :** సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ స్థానికంగా ఉన్న నాయకులకు కొండంత ధైర్యాన్ని ఇస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 30వ వార్డు ఇందిరా కాలనీలో మంగళవారం ఎమ్మెల్యే శివకుమార్ మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్, వివిధ విభాగాల అధికారులు, పార్టీ శ్రేణులతో పర్యటించారు. ప్రతి గడపకు వెళ్ళి ప్రభుత్వం ద్వారా ఆ



కుటుంబాలకు అందుతున్న సంక్షేమ ఫలాల వివరాలను తెలుసుకుని వారికున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించే దిశగా అధికారులకు పలు సూచనలు చేశారు. గత మూడు సంవత్సరాల ప్రభుత్వ పాలనలో అర్హులైన అందరికి సంక్షేమ ఫలాలను చేరువ చేయడంలో తమ ప్రభుత్వం చిత్తశుద్దితో పని చేస్తుందని అందుకు నిదర్శనం ప్రతి చోట తమకు లభిస్తున్న ఆదరణేనని అన్నారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ ఈ ప్రభుత్వం ప్రజలకు చేయాలనుకుంటున్న మరిన్ని మంచి పనులను వారికి వివరిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విధానాలను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చినాక అమలు చేస్తున్న తీరు వివరించడం లక్ష్యంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని వివిధ స్థాయి నాయకులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# సకాలంలో ప్రజలు ఆస్తి పన్ను చెల్లించే విధంగా చర్యలు


**తెనాలి, ఫిబవరి 7, ప్రభాత వార్త :** పట్టణ ప్రజలు సకాలంలో వారు చెల్లించ వలసిన ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాల పన్నులు, మంచినీటి కుళాయి పన్నులు సకాలంలో చెల్లించి పురపాలక సంఘ అభ్యున్నతికి తోడ్పడాలని మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు అన్నారు. మంగళవారం పురపాలక సంఘ పరిధిలోని యార్డు అడ్మిన్ సెక్రటరీలు, రెవెన్యూ సిబ్బంది, ఇంజనీరింగ్



సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించిన మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు 2022=23 ఆర్ధిక సంవత్సరానికి సంబంధించిన బకాయిలు నూరు శాతం వసూళ్ళు చేసే కార్యచరణపై పలు సూచనలు చేశారు. సకాలంలో ఆస్తి పన్నులు చెల్లించని ఇంటి యజమానులకు వారి ఇంటికి సంబంధించిన అత్యవసర సర్వీసులను నిలుపుదల చేయడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్ళి విషయం వివరించాలని సూచించారు. ప్రజల నుండి పురపాలక సంఘానికి రావాల్సిన వివిధ రకాల టాక్సులను కార్యాలయం పని చేయని ఆదివారం కూడా, ఆస్తి పన్ను చెల్లింపు దారులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ప్రత్యేక కౌంటర్ ద్వారా చెల్లింపులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు.

# పేకాట స్థావరంపై రూరల్ పోలీసులు దాడి

**తెనాలి, ఫిబ్రవరి 7, ప్రభాత వార్త :** మండలంలోని సంగంజాగర్లమూడి గ్రామ శివాలయం వద్ద నిమ్మతోటల్లో పేకాట ఆడుతున్నట్లుగా లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం రూరల్ ఎస్ఐ చిరుమామిళ్ళ వెంకటేశ్వర్లు తమ సిబ్బందితో ఆ ప్రాంతానికి వెళ్ళి ఇద్దరు వ్యక్తులను, రూ.8,150నగదు, పేకలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో తమ రాకను గమనించి పారిపోయిన వారిపై కూడా కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. పేకాట స్థావరం



నిర్వహించే మరో వ్యక్తి కూడా పరారీలో ఉన్నట్లు గుర్తించామని, అతన్ని కూడా అరెస్టు చేయడం జరుగుతుందన్నారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై చట్టపరమైన చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఇటువంటి కేసుల్లో పదే పదే పట్టుబడిన నిందితులపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రౌడీషీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని ఎస్ఐ తెలిపారు.

# జెఇఇ మెయిన్స్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థుల ప్రతిభ

**తెనాలి, ఫిబ్రవరి 7, ప్రభాత వార్త :** జెఇఇ మెయిన్స్ 2023ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యా సంస్థలు గాంధీనగర్ తెనాలి వ్యాస్‌భవన్ విద్యార్థులు మెరుగైన ఫలితాలతో తమ ప్రతిభను చాటుకున్నారని సంస్థ ప్రిన్సిపల్ బి.తిరుపతిరావు మంగళవారం మీడియాకు వివరించారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులను కళాశాల ఎజిఎం ఈమని దుర్గాప్రసాద్, డీన్ చంద్రశేఖర్, సునీల్, శంకరరావులు ప్రత్యేకంగా అభినందించారు. కాగా కోట సంజయ్, ఆలూరి భరణి, మేడికొండ భరత్‌కుమార్, ఎన్.శివసాయి మణికంఠ, వి.మౌళి, నల్లూరి బాలాజీ తదితర విద్యార్థులు 90శాతం పైగా మార్కులతో తమ ప్రతిభను చాటుకున్నట్లు తిరుపతిరావు తెలిపారు.

# నియోజకవర్గంలో సమస్యలు కోకొల్లలు

## : డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గంలో సమస్యలు కోకొల్లలుగా ఉన్నాయని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. సమస్యలను పరిష్కరించేందుకు అధికారపార్టీ నాయకులకు ఏ మాత్రం తీరిక లేదన్నారు. మంగళవారం 4వ వార్డు పరిధిలోని పనసతోట, నాగూర్‌వలి టాకీస్, చిలకలూరి పేటరోడ్డు ప్రాం తాలలో డాక్టర్ అరవింద్ బాబు ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా



డాక్టర్ అరవింద్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, నియోజకవర్గంలోనూ అధికారపార్టీ నాయకులకు సొంత సంపాదనపై ఉన్న ఆసక్తి ప్రజా సమస్యలపై లేదన్నారు. ఎన్నిమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేదన్నారు. సాక్ష్యాత్తు జిల్లా ఉన్నతాధికారులకు విన్నవించుకున్నా బాధితులకు న్యాయం జరగడం లేదన్నారు. అన్నిశాఖల్లోనూ అధికారపార్టీ నాయకుల ఒత్తిళ్ళతో బాధితులకు అన్యాయం జరుగుతుందన్నారు. పట్టణంలోని టిడ్కో ఇళ్ళకు సంబంధించి రూ.50 వేలు డబ్బులు కట్టించుకొని వాళ్ళ పేర్లు లబ్దిదారుల లిస్టు నుండి తొలగించడం అక్రమమన్నారు. కనీసం దీనిపై వివరణ ఇచ్చే సమయం కూడా మున్సిపల్ అధికారులకు లేదన్నారు. అదే విధంగా ఎన్నో ఏళ్ళ నుండి జీవనం సాగిస్తున్న వారిపై, చిరు వ్యాపారులపై అధికారులు దౌర్జన్యం చేసి వారి జీవన భృతిని సైతం లేకుండా చేస్తున్నారని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలిపారు. భవిష్యత్తులో ప్రజలు తప్పకుండా అధికారపార్టీకి , వారికి వత్తాసు పలికిన అధికారులకు బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్దానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 1వతేదీనే ఉద్యోగుల జీతాలు చెల్లించాలి

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** ఏపి ప్రభుత్వ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా అధ్యక్షులు స్వర్ణ చిన్నరామిరెడ్డి, కార్యదర్శి ఎన్.రవి, చాంద్‌బాషా, సూర్యనారాయణ, సిద్ధాబత్తుని వెంకటేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, ఫ్లొరెన్స్, నాగేశ్వరరావు తదితరులు



పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగుల జీత భత్యాలపై చర్చావేదికలు నిర్వహించడం జరిగిందన్నారు. ఉద్యోగుల అనుమతి లేకుండా ప్రభుత్వం డ్రా చేసిన నగదును తిరిగి వారి ఖాతాలలో జమ చేయాలన్నారు. సరెండర్ లివ్‌లు చెల్లించాలన్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడం వలనే గవర్నర్ వద్దకు వెళ్ళాల్సి వచ్చిందని ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు తెలియజేశారు.

# ఆపదమిత్ర శిక్షణా కార్యక్రమం

**నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కోటప్పకొండలోని ఎస్ఆర్‌టిపి శిక్షణా కేంద్రంలో మంగళవారం 12 రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజనల్ పంచాయితీ అధికారి జయకృష్ణ పాల్గొని మాట్లాడారు. నదీ పరివాహక ప్రాంతంలో వాలంటీర్లను ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ ఆపదలో ఉన్నవారికి సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ శ్రీనివాసరావు మాట్లాడుతూ వరదలు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వాలంటీర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి విజయ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శులు కె.వి.శివప్రసాద్, మస్తాన్‌వలి, స్వర్ణలత, నాగేశ్వరరావు, సుందర్, శ్యామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ సూపర్ స్పెషాలిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు

**నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ ఆధ్వర్యంలో వినుకొండలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఛైర్మన్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి మంగళవారం తెలిపారు. ఈ నెల 12వతేదీ ఆదివారం వినుకొండలోని మహాత్మాగాంధీ క్లినిక్స్ ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసిందన్నారు. చిన్నపరెడ్డి హాస్పటల్ పక్కన వైద్య శిబిరం జరుగుతుందన్నారు. శిబిరంలో గుండె వ్యాధులకు సంబంధించి, నెఫ్రాలజీకి సంబంధించి, డెర్మటాలజీకి సంబంధించి, నూరాలజీ విభాగాలలో వైద్యసేవలు అందిస్తారన్నారు. అదే విధంగా ఇసిజి, షుగర్, బ్లడ్ ప్రెజర్ వంటి పరీక్షలను ఉచితంగా నిర్వహించి మందులు కూడా అవసరమైనంత మేరకు ఉచితంగా అందిస్తామని ఛైర్మన్ డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి తెలియజేశారు. ఉచిత వైద్య శిబిరంలో అందించే వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రసిద్ధిచెందిన సంస్థలో 50 మంది తిరుమల విద్యార్థులకు ఉద్యోగాలు

**నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థులు హైదరాబాద్‌కు చెందిన సూర్యటెక్ సొల్యూషన్స్ సంస్థలో ఉద్యోగాలు సాధించారు. వివరాలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలియజేశారు. వివిధ బ్రాంచ్‌ల నుండి 110 మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికలకు హాజరయ్యారు. వ్రాత పరీక్ష, బృంద చర్చ, టెక్నికల్ రౌండ్‌లలో



విజయం సాధించి 50 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. వారి వార్షిక వేతనం రూ.2.56 లక్షలు ఉంటుందని తెలిపారు. తమ కళాశాల నుండి 50 మంది విద్యార్థులు అత్యధిక వేతనాలతో ఉద్యోగాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థుల అభినందన కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ, ప్లేస్‌మెంట్ అధికారి శ్రీకాంత్, ఛైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు, సంస్థ ప్రతినిధులు వినోద్, సతీష్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జనసేన కార్యకర్తకు ఆర్థికసహాయం

**నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** జనసేన పార్టీకి చెందిన అడపాల మహేష్‌కు ఆ పార్టీ నాయకులు మంగళవారం ఆర్థికసహాయం అందజేసినట్లు నియోజకవర్గ కన్వీనర్ సయ్యద్ జిలానీ తెలియజేశారు. కాకాని గ్రామంలో అగ్ని ప్రమాదంలో జనసేన కార్యకర్త మహేష్ గాయపడ్డారు. సమాచారం తెలుసుకున్న జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ మహేష్‌కు అండగా నిలవాలని నాయకులను ఆదేశించారు. ఈ మేరకు



మంగళవారం రూ.50 వేలను సయ్యద్ జిలానీ, జిల్లా నాయకులు గాదె వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు మహేష్‌కు అందజేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయబ్ కమల్, మార్కండేయబాబు, రవికాంత్, మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ కనకదుర్గ అమ్మవారి దేవాలయ ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా కళ్యాణి

**నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రసిద్ధిచెందిన విజయవాడ ఇంద్రకీలాద్రిపై వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయ ట్రస్ట్ బోర్డు మెంబర్‌గా నిడమనూరి కళ్యాణి – సురేంద్ర నియమితులయ్యారు. నరసరావుపేటకు చెందిన కళ్యాణి నియామకం పట్ల పట్టణానికి చెందిన పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళ్యాణి – సురేంద్రలు మాట్లాడుతూ కనకదుర్గమ్మ అమ్మవారి దేవాలయం బోర్డు మెంబర్‌గా తమకు అవకాశం రావడం భగవంతుణ్ణి దీవెనలుగా భావిస్తున్నామన్నారు.



తమకు బోర్డులో అవకాశం కల్పించేందుకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి ఈ సందర్భంగా వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాలకు తమవంతుగా కృషి చేస్తామని నిడమనూరి కళ్యాణి – సురేంద్రలు తెలియజేశారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ప్రభల మార్గం ఏర్పాటు ...వన్ వే రహదారులు సిద్ధం

**నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** కోటప్పకొండ తిరునాళ్ళకు వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో తరలివచ్చే ప్రభలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మార్గాలను సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. యల్లమంద వద్ద నిర్మిస్తున్న హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంలో ఉండగా ప్రభల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అప్రోచ్ రోడ్డును 45 అడుగుల మేర నిర్మించామన్నారు. ఎటువంటి భయాందోళన లేకుండా ప్రభల నిర్మాణ కమిటీ సభ్యులు కొండకు తమ ప్రభలను తరలించవచ్చని తెలిపారు. ఫోర్‌వీలర్స్, ఆర్టీసీ బస్ సర్వీసులు వన్ వే లో కొండకు వచ్చేందుకు జెఎన్‌టియు కళాశాల మీదుగా పమిడిమర్రు మార్గంలో రోడ్డు



సిద్ధమవుతుందన్నారు. అదే విధంగా కాలువకట్ట మార్గం, పెట్లూరివారిపాలెం, అచ్చమ్మపాలెం మీదుగా మార్గాలను సిద్ధం చేశామన్నారు. అదే విధంగా కొండపై పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అన్నదాన కాంప్లెక్స్, డార్మేటరీ, గుడి చుట్టూ నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయన్నారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ఎస్పీ, ఇతర శాఖల అధికారుల సహకారంతో పనులను సకాలంలో పూర్తి చేస్తామన్నారు. ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వెంట ఆర్‌అండ్‌బి, పంచాయితీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్, దేవాదాయ, అటవీ, విద్యుత్, సి.ఐ.భక్తవత్సలరెడ్డి, ఎస్.ఐ. బాలనాగిరెడ్డి తదితరులు ఉన్నారు.

# మహాశివరాత్రికి సకల ఏర్పాట్లు

**నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :** మహాశివరాత్రి పర్వదినాన ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ వద్ద నిర్వహించే తిరునాళ్ళకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఈఓ వేమూరి గోపి తెలిపారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విఐపీలతో పాటు సామాన్య భక్తులకు ప్రశాంత వాతావరణంలో స్వామివారి దర్శనం అందే విధంగా ఏర్పాట్లు చేశామన్నారు. చలువ పందిళ్ళు, గుడ్డ పందిళ్ళు ఏర్పాటు చేసి క్యూలైన్లలో ఉన్నవారికి త్రాగునీరు, మజ్జిగ, పాలు అందించేందుకు తగిన చర్యలు తీసుకున్నామన్నారు. 70 వేలకు పైగా అరిసె ప్రసాదం, లక్షా 50 వేలకు పైగా లడ్డు ప్రసాదం



అందుబాటులో ఉందన్నారు. అదే విధంగా డార్మేటరీ, అన్నదాన కాంప్లెక్స్, రెండు సూట్ రూములు నిర్మాణంలో ఉన్నట్లు తెలిపారు. పాత కోటయ్యస్వామి వద్దకు రెండు వేల మెట్లు నిర్మాణం కొరకు పనులు జరుగుతున్నట్లు వేమూరి గోపి తెలియజేశారు. ఫిబ్రవరి 16న ఏకాదశి, ఫిబ్రవరి 18న మహాశివరాత్రి తిరునాళ్ళను విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సహకారంతో ముందుకు వెళ్తున్నట్లు ఆలయ ఈఓ వేమూరి గోపి తెలియజేశారు.

# ఓయాసిస్ ఆధ్వర్యంలో సిఆర్ కళాశాల నందు విద్యార్థులకు అవగాహన సదస్సు

**నాదెండ్ల, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఓయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సిఆర్ కళాశాల అవరణలో ప్రముఖ సైకాలజి నిపుణులు డాక్టర్ భాష కళాశాల విద్యార్థిని, విద్యార్థులకు దుర్వసనాలను రూపు మాపటం గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎర్పాటు చేసిన సదస్సుకు ఓయాసిస్ సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ అధ్యక్షత వహించారు. డాక్టర్ భాష తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ డ్రగ్స్, ఆల్కహల్, సిగిరెట్, పాన్‌పరాగ్ వంటి



మత్తు పదార్థాలు సేవించడం వలన యువతలో జరిగే శారీరక, మానసిన మార్పులు గురించి వివరించారు. అదేవిధంగా సోషల్‌మీడియా, ప్రేమ వ్యవహారాలవలన వారి చదువులు, ఉపాధి అవకాశాలు ఎలా కోల్పోతున్నారో వాటివలన వారి కుటుంబసభ్యులకు ఎర్పడే మానసిన వ్యాకులతలు, మానసిన వ్యాధుల గురించి చాలా విపులంగా విద్యార్థులకు వివరించారు. డాక్టర్ కందిమళ్ల జయమ్మ విద్యార్థిని, విద్యార్థులచే దుర్వసనాలకు బారిన పడకుండా మంచి పౌరులుగా ఉంటామని ప్రమాణం చేయించారు. అనంతరం డాక్టర్ భాషాను సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓయాసిస్ కార్యదర్శి కరణం విజయలక్ష్మి, మెడికల్ డైరక్టర్ డాక్టర్ ప్రపుల్లాదేవి, ఉపాధ్యక్షురాలు కోలా విజయలక్ష్మి, డైరక్టర్ కందిమళ్ల నారాయణమూర్తి, సిఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మానం శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ చైతన్య, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మిరాజ్యం, ఇన్నర్‌వీల్ క్లబ్ అధ్యక్షురాలురాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

# క్రీడాకారులకు మెడల్స్, ట్రోఫీలు అందచేత

**చిలకలూరిపేట, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** జాతీయ చౌక్‌బాల్ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు స్దానిక మోడరన్ విద్యాసంస్దల అధినేత చేబ్రోలు మహేష్, మద్దుకూరి ఫౌండేషన్ అధినేత మద్దుకూరి అశోక్ సంయుక్తంగా మెడల్స్, ట్రోఫీలు అందచేశారు. మంగళవారం మోడరన్ విద్యాసంస్దలలో ఎర్పాటుచేసిన అభినందన సభలో చౌక్‌బాల్



అసోసియేషన్ సెక్రటరి ఎస్ సుధాకర్ మాట్లాడుతూ ఈ నెల 4వ తేదీన తెలంగాణా రాష్ట్రంలో 5వ సౌత్‌జోన్ చౌక్‌బాల్ పోటీలలో ఆంధ్రప్రదేశ్‌నుండి బాల,బాలికల విభాగంలో ఆంధ్రప్రదేశ్ జట్టు మొదటిస్ధానాన్ని సాధించిం దని, బాలుర విభాగంలో తృతియస్దానాన్ని సంపాదించిందని తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనపరిచి ఆంధ్రప్రదేశ్ జట్టు విజయానికి కృషిచేసిన కోచ్ మనోహర్, లక్ష్మిప్రసన్నలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రీన్‌వ్యాలి ప్రిన్సిపల్ రాజేష్, పల్నాడుజిల్లా చౌక్‌బాల్ సెక్రటరి పిలిప్‌రాజు, పిడి ప్రవీణ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా ఫేర్‌వెల్‌డే వేడుకలు

**చిలకలూరిపేట, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:**

పట్టణంలోని శ్రీ సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌నందు మంగళవారం ఫేర్‌వెల్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మహ్మద్ అస్లా, దంతవైద్య నిపుణులు మురకొండ రాజశేఖర్‌బాబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు పోటీలలో విజేతలకు ముఖ్య అతిధులు బహుమతులు అందచేశారు. అనంతరం వీరిరువురిని ధనలక్ష్మి గ్రూప్ సంస్దల డైరక్టర్ సాదినేని హనుమంతరావు, మాదినేని లింగయ్యచౌదరి, పంగులూరి సుబ్బారావు, స్కూల్ డైరక్టర్ డాక్టర్ సి ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ భాషాలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చౌక్‌బాల్ పోటీలలో ప్రతిభ చాటిన ఎయంజి కళాశాల విద్యార్థినులు

**చిలకలూరిపేట, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్రంలో ఈనెల 4,5 తేదీలలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల చౌక్‌బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఎయంజి మహిళా డిగ్రి కళాశాల విద్యార్థినులు తమ ప్రతిభను చాటారు. మహిళా విభాగంలో జరిగిన ఈ పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు ప్రధమస్దానం సాధించింది. ఆ జుట్టులో ఎయంజి కళాశాలకు చెందిన విద్యార్దినిలు పి జ్యోతిర్మయి, యం హదసా, టి అంజలిలు పాల్గొన్నారు. వీరు ఆ జుట్టును ప్రధమస్దానంలో ఉంచేందుకు అత్యంత ప్రతిభను కనపరిచారు. మంగళవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈ విద్యార్థులను ఎయంజి సంస్ద డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కంటి మహంతి, డిప్యూటి డైరక్టర్ కెజియా మహంతి, ప్రిన్సిపల్ లావణ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.



# కేంద్ర బడ్జెట్‌పై బీజేపీ కార్యకర్తలకు అవగాహన సదస్సు

**వినుకొండ, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** కేంద్ర బడ్జెట్‌పై బీజేపీ కార్యకర్తలకు అవగాహన సదసు స పట్టణంలోని గంగినేని ఫంక్షన్ హాలు నందు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా బీజేపీ అధ్య క్షులు ఆలోకం సుధాకర్‌బాబు బడ్జెట్ గురించి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టిన 2023 కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసేలా ఉందని హర్షం



వ్యక్తం చేశారు. అన్ని రంగాలకు ప్రాధాన్యం ఇస్తూ కేటాయింపులు చేశారని కొనియాడారు. తదనంతరం బడ్జెట్‌లోని వివిధ అంశాలను జిల్లా కన్వీనర్ రవిశంకర్ కార్యకర్తలకు వివరించారు. సమావేశంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి లెనిన్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు రాఘవులు, నూజెండ్ల, శావల్యాపురం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జనసేన కార్యకర్తలకు పవన్ అండగా ఉంటారు

## జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు

**వినుకొండ, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** జనసేన పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు, నాయకులకు పవన్ కళ్యాణ్ వెన్ను దన్నుగా నిరంతరం అండగా ఉంటారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. నర్స నాయుని పాకాలు గ్రామానికి చెందిన జనసేన క్రియాశీలక కార్యకర్త చదలవాడ శ్రీను ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. జిల్లా కమిటీ ద్వారా సమాచారం తెలుసుకున్న అధినేత పవన్ కళ్యాణ్ రూ. 5లక్షలు మృతి చెందిన కార్యకర్త కుటుంబ సంక్షేమాభివృద్ధి నిమిత్తం మంజూరు చేశారు. ఈ మేరకు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి నిశ్శంకరావు శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మార్కండేయబాబు తదితర నాయకులు మృతుని



కుటుంబసభ్యులను కలిసి పరామర్శించారు. పార్టీ తరుపున రూ. 5లక్షలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార ్యకర్తలను, అభిమానులను, ప్రజలను పవన్ సొంత కుటుంబసభ్యులుగా భావిస్తారని కష్టపడి పార్టీ కోసం పని చేసే ప్రతి కార్యకర్తకు భరోసాగా ఉంటారని అన్నారు. స్వార్ధ రాజకీయ ప్రయోజనాలకు కార్యకర్తలను బలి చేసే రాజకీయ పార్టీలను వీడి యువత మార్పు కోసం జనసేన వైపు చూడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ, పట్టణ జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు ఢీ

## ఐదుగురికి గాయాలు

**మాచర్ల క్రైం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్తః** రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఐదుగురికి గాయాలైన సంఘటన మాచర్ల పట్టణంలో మంగళవారం జరిగింది. బీహార్ రాష్ట్రానికి చెందిన ముగ్గురు పట్టణంలో డెకరేషన్ పనులు చేసుకునేందుకు వచ్చారు. వీరు మధ్యాహ్న సమయంలో స్నానం చేసేందుకు ద్విచక్రవాహనంపై కుడికాలువ వద్దకు బయలుదేరారు. మార్గ మధ్యంలోని రామప్ప దేవాలయం వద్దకు రాగానే ఎదురుగా వినాయకుని గుట్టకు చెందిన ఇరువురు ద్విచక్రవాహనంపై వస్తున్నారు. వీరివురి వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ సంఘనటలో ఐదుగురికి గాయాలుకాగా వీరిని ఆటోలో పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పట్టణానికి చెందిన అబ్బిశెట్టి ఆనంద్ పరిస్థితి విషమంగా ఉండడంతో గుంటూరు రిఫర్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఉపాధిహామీ పనుల పరిశీలన

**మాచర్ల, ఫిబ్రవరి 7 ప్రభాతవార్తః** మాచర్ల మండలంలోని సుబ్బారెడ్డిపాలెంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను మంగళవారం ఎంపీడీవో కోటేశ్వర రావు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి, ఉపాధిహామీ కూలీలకు పలు సూచనలు




చేశారు. పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. సిబ్బంది శ్రీనివాసరావు, సర్పంచ్ వెంకట్రావమ్మ, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మెరుగైన విద్యుత్ సరఫరాను అందించాలి

**దుర్గి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :**

విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించాలని ఆ శాఖ యస్.సి మురళీకృష్ణయాదవ్ అన్నారు. మంగళవారం ఆయన దుర్గి విద్యుత్ సబ్‌స్టేషన్‌లో జరుగుతున్న మరమ్మత్తులను స్థానిక విద్యుత్ అధికారులతో కలసి పరి శీలించారు. సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. విద్యుత్ వినియోగదారులకు ఎల్లవేళల అందుబాటులో ఉండి మెరుగైన విద్యుత్ సరఫరాకు కృషి చేయాలన్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కారించాల న్నారు. బిల్లుల వసూళ్ళు నూటికి



నూరుశాతం వసూళ్ళు అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారులు మరమ్మత్తులను సొంతంగా చేసుకోవద్దని విద్యుత్ సిబ్బందికి సమాచారం ఇచ్చి మరమ్మత్తులను చేసుకోవాలన్నారు. దీని వలన విద్యుత్ ప్రమాదాలను నివారించవచ్చన్నారు. మరమ్మత్తులు రేపు కూడా ఉంటాయని ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని కోరారు. సిబ్బంది కొరతను ఆయన దృష్టికి తీసుకురాగా ఆ విషయాన్ని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. ఆయన వెంట ఈఈ జె.హరిబాబు, డిఈఈ ఎ.రామయ్య, ఎఈ రాంబాబు, సిబ్బంది ఉన్నారు.

# ప్రాణహాని ఉందంటూ ఎస్పీకి ఫిర్యాదు

**నరసరావుపేట, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :**

తనకు ప్రాణహాని ఉందంటూ పట్టణంలోని ఎన్‌జిఓ కాలనీకి చెందిన పామిశెట్టి విజయకుమారి జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. తన ఫిర్యాదులో తమ కుటుంబం సత్తెనపల్లికి చెందినదిగా తెలిపారు. కాగా తనతో పాటు తన సోదరి లక్ష్మిసుశీలను నరసరావుపేట వాసులకు ఇచ్చి వివాహం చేయడం జరిగిందన్నారు. తమ కుటుంబం ఎన్‌జిఓ కాలనీలో ఉంటుండగా, తమ సోదరి కుటుంబం పాతూరులో ఉంటున్నట్లు తెలిపారు. తన సోదరి కుమార్తె లక్ష్మిప్రియ విదేశాలకు వెళ్ళేందుకు తమ సహాయం కోరడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలోనే సత్తెనపల్లిలోని తమ తల్లిదండ్రుల నుండి వచ్చిన ఐదు సెంట్ల స్థలం, డాబా ఇళ్ళు లక్ష్మిప్రియ విదేశాలకు వెళ్ళేందుకు ఆమె పేరుతో రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. తిరిగి తమ ఆస్తిని ఇవ్వకుండా సోదరీ లక్ష్మిసుశీల, వారి కుటుంబం తనను మోసం చేశారని తెలిపింది. అంతేగాక తనకు న్యాయం చేయమని కోరగా తనపై దాడిచేసి చంపుతామని బెదిరిస్తున్నట్లు ఈ సందర్భంగా తన ఫిర్యాదులో బాధితురాలు పామిశెట్టి విజయకుమారి తెలిపారు.

# మహిళలకు ఉచితంగా 'రైటర్ పద్మభూషణ్' ప్రదర్శన

## -దిస్వీట్ సర్‌ప్రైజ్ ఈవెంట్‌లో యూనిట్

మహిళలకు రైటర్ పద్మభూషణ్ గౌరవంతో ఇచ్చే కానుకను యూనిట్ ప్రకటించింది.. బుధవారం తెలుగు రాష్ట్రాల్లోని 39 థియేటర్లలో ఈచిత్రాన్ని మహిళలకు ఉచితంగా చూపిస్తున్నామని మేకర్స్ ప్రకటించారు. వివరాలిలా ఉన్నాయి.. టాలెంటెడ్ యాక్టర్ సుహాస్ హోల్బమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రైటర్ పద్మభూషణ్ నూతన దర్శకుడు షణ్ముఖ ప్రశాంత్ దర్శకత్వం వహించిన ఈచిత్రంలో టీనా శిల్పరాజ్ హీరోయిన్‌గా నటించారు.. ఛాయ్ బిస్కట్ ఫిల్మ్ బ్యానర్‌పై అనురాగ్ రెడ్డి , శరత్ చంద్ర, చంద్రుమనోహర్ నిర్మించారు,. ఈచిత్రాన్ని జి.మనోహర్ సమర్పిస్తున్నారు.




ఫిబ్రవరి 3న ప్రపంచ వ్యాప్తంగా థియేటర్లలో ఈచిత్రం బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకుంది. తాజాగా యూనిట్ ది స్వీట్ సర్‌ప్రైజ్ పేరిట మీడియాతో మాట్లాడింది. నిర్మాత శరత్ మాట్లాడుతూ, ఈచిత్రం విడుదైన తర్వాత ఓ మంచి ఆలోచన వచ్చిందన్నారు. ఈ ఆలోచన ఎవరి ద్వారా జనాల్లోకి వెళ్లాలి అని ఆలోచించినపుడు తెలుగ రాష్ట్రాల ప్రజలు ముఖ్యంగా మహిళలు ఎంతో గౌరవించి, ఆదరించే సుమ గారి ద్వారా ఈ ఆలోచన చెప్పటం మంచిది అని భావించామన్నారు. సుమగారు అందరికీ తెలుసని, మేం పిలవగానే వచ్చిన సుమగారికి థాంక్స్ అన్నారు. ఈచిత్రం చాలా పెద్ద బ్లాక్‌బస్టర్ అయ్యిందన్నారు. ఇది ఫ్యామిలీస్ అందరూ కలిసి చూసేసినిమా అన్నారు. మొదటి నుంచి మేం ఇదే చెబుతున్నామని అన్నారు. చాలా అద్భుతంగా స్పందన వస్తోందన్నారు. ముఖ్యంగా మహిళలు చాలా గొప్పగా స్ఫూర్తిపొందుతున్నారని అన్నారు. చాలామంది ఫ్యామిలీతో వస్తున్నారని చెప్పారు. సినిమా చూసిన తర్వాత థియేటర్‌లో మా మా అమ్మగారు నన్ను గట్టిగా హత్తుకున్న క్షణం నా జీవితంలో బెస్ట్ మూమెంట్ అన్నారు. ఇంతలా ఆకట్టుకుంటోందన్నారు. బుధవారం ఇరు తెలుగు రాష్ట్రాలతో దాదాపు 39 థియేటర్లలో నాలుగు షోలను మహిళలకు ఉచితంగా చూపిస్తున్నామన్నారు. చాలా గౌరవంగా ప్రేమతో ఇన్వాల్వ్ చేస్తున్నామని తెలిపారు. మహి ళలు తప్పకుండా చూడాల్సిన సినిమా అన్నారు. సుహాస్ మాట్లాడుతూ, బుధవారం మహిళలం దరికీ ఉచితంగా ఈచిత్రాన్ని చూపిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో అనురాగ్, షణ్ముఖ ప్రశాంత్ తదితరులు మాట్లాడారు.

# 'దేశం కోసం' రిలీజ్ డేట్

రవీంద్ర గోపాల దర్శకత్వంలో ఆయనే హీరోగా నటించిన చిత్రం దేశం కోసం.. ఈచిత్రం ఆడియో విడుదలై మంచి స్పందన అందుకుంది. ఈచిత్రం షూటింగ్ కార్యక్రమాలు అన్ని పూర్తి చేసుకని ఈనెల 10న విడుదలకు సిద్ధమైంది., రవీంద్ర గోపాల్ ఈసినిమాలో ఏకంగా 14 మంది స్వాతంత్ర్య యోధుల పాత్రలు చేశారు. ఎంతో నమ్మకం ఉంటే కానీ ఇదిసాధ్యం కాదన్నారు.



ఈసినిమా తన కోసం కాదని, దేశం కోసం చేసిన సినిమా అన్నారు. నేటి తరానికి గాంధీ, భగత్‌సింగ్ అంటే ఎవరో తెలియని పరిస్థితి అన్నారు. కాబట్టే ఇలాంటి సినిమాలు వస్తే ఎంతో మంది త్యాగఫలం మన స్వాతంత్ర్యం అనే విషయం తెలియజేయటం ఈచిత్ర కథాంశమన్నారు. ఫిలిం ఛాంబర్‌లో ఘనంగా జరిగిన మీడియా సమావేశంలో యూనిట్ సభ్యులు మాట్లాడారు. ముఖ్యఅతిథిగా ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ మాట్లాడుతూ, ట్రైలర్ చాలా బాగుందన్నారు.



సబ్‌టైటిల్స్ కూడ చాలా ఆసక్తికరంగా ఉన్నాయన్నారు. ఈ టైటిల్ దాసరి నారాయణరావు కోసం నేను రిజిస్టర్ చేయించి టైటిల్ కానీ, రవీంద్రబాబుగారు ఫోన్‌చేసి అడిగారన్నారు. ఈచిత్రం బయటకు రావటానికి ఎంతో ఇబ్బంది పడ్డారో తెలుసన్నారు. 14 క్యారెక్టర్లు ఒక వ్యక్తి చేయటం అంటే టెన్షన్ మామూలుగా ఉండదన్నారు. ఈనెల 10న విడుదల అవుతోందన్నారు. దేశంమీద ప్రేమ మీకు ఉంటే ఈచిత్రం తప్పకుండా చూడాలన్నారు. ఈమూవీ మంచి విజయం సాధిస్తుందని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో రామసత్యనారాయణ, సూర్యప్రకాష్,సంగీత దర్శకుడు , రాఘవేంద్ర, రవీంద్ర గోపాల్, డిస్ట్రిబ్యూటర్ శంకర్ తదితరులు మాట్లాడారు.

# 'శాకుంతలం' రిలీజ్ డేట్ వాయిదా



సౌత్ స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు , దేవ్ మోహన్ హీరో, హీరోయిన్లుగా నటించిన చిత్రం శాకుంతలం.. గుణశేఖర్ దర్శకత్వం వహిస్తున్నారు. భారీ పాన్‌ఇండియా మూవీగా తెరకెక్కుతోంది. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈ మూవీలో శకుంతలగా సమంత నటించగా, దుష్యంతుడి పాత్రలో దేవ్ మోహన్ నటించారు.. తాజాగా చిత్రం విడుదలతేదీ వాయిదా పడింది.. ఇదే విషయాన్ని తాజాగా మేకర్స్ ప్రకటించారు.. ఈమేరకు మేకర్ ప్రకటన జారీ చేశారు.. రాబోయే రోజుల్లో కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపారు. ఈసినిమాలో మోహన్‌బాబు దుర్వాసుడిగా నటిస్తున్నారు. అల్లు అర్జున్ కుమార్తె అర్హ భరతుడిగా కన్పించనుంది.. గుణటీం వర్క్స్ బ్యానర్‌పై దిల్ రాజు ప్రొడ క్షన్స్ బ్యానర్‌పై సంయుక్తంగా చిత్ర నిర్మాణం జరుపుకుంటోంది. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు.

# సిఎస్ఐ సనాతన్...రిలీజ్ డేట్

హీరో ఆదిసాయికుమార్ క్రైమ్ సీన్ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌గా క్రైమ్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కిన చిత్రం సిఎస్ఐ సనాతన్. మార్చి 10న ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌తో చిత్రంపై అంచనాలు పెరిగాయి. విక్రమ్ అనే ప్రముఖ పారిశ్రామికవేత్త యువకుడి హత్య కేసును ఛేదించే వరకు రంగంలోకి దిగిన క్రైమ్‌సీన్ ఆఫీసర్‌గా ఆది సాయికుమార్ ఇంటెన్స్




పెర్ఫామెన్స్ తో గ్లిప్పింగ్ సన్నివేశాలు ఉండనున్నాయి. ఉత్కంఠభరితంగా సాగనున్న ఈచిత్రానికి శివశంకర్ దేవ్ దర్శకత్వం వహిస్తున్నారు.,. మార్చి 10న థియేటర్లలో విడుదల కానుంది. ఈసినిమాపై నిర్మాతలు చాలా నమ్మకంగా ఉన్నారు.




# 'హెబ్బులి' గీతాలు విడుదల

సిఎంబి ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎం,మోహన శివకుమార్ సమర్పణలో సి.సుబ్రహ్మణ్యం నిర్మించిన చిత్రం హెబ్బులి.. ఎస్.కృష్ణ ఈసినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. కిచ్చసుదీప్ , అమలా పాల్ నటించారు..ఈచిత్రం కన్నడలో విడుదలై మంచి ప్రశంసలు అందుకుంది. ఈచిత్రం బాక్సాఫీసు వద్ద కమర్షియల్ యాక్షన్ థ్రిల్లర్‌గా విజయం సాధించింది.. ప్రస్తుతం ఈచిత్రం తెలుగులో డబ్బింగ్ పనులు , సెన్సార్ కార్యక్రమాలన్నీ పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది. ఈమేరకు



నిర్మాతలు ప్రకటించారు. ఈసందర్భంగా యూనిట్ ఆడియోను విడుదలచేసింది. ట్రైలర్‌ను సి. కల్యాణ్ విడుదల చేశారు. మొదటి పాటను ప్రసన్నకుమార్ విడుదల చేశారు.. తుమ్మలపల్లి సత్య నారాయణ రెండో పాటను విడుదల చేశారు. ఈసందర్భంగా మీడియాతో మాట్లాడారు. నిర్మాత సుబ్ర హ్మణ్యం మాట్లాడుతూ, కన్నడలో హెబ్బులి సూపర్ కలెక్షన్లు సాధించిందన్నారు కాబట్టి నేను కూడ ఓ ఫ్యాన్సీ రేటు ఇచ్చి ఇక్కడకు తీసుకొచ్చానన్నారు. బాపిరాజు మాట్లాడుతూ, విక్రాంత్ రోణా కంటే పెద్ద హిట్ కావాలని కోరుకుంటున్నానని అన్నారు. ఫిబ్రవరి 25న రెండు రాష్ట్రాల్లో విడుదల చేస్తున్నామన్నారు. మరో నాలుగైదు చిత్రాలు విడుదల కావాల్సి ఉందన్నారు. అవన్నీ కూడ హిట్ అవ్వాలని కోరుకుంటున్నానని తెలిపారు. కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ బాపిరాజు, సి,కళ్యాణ్, ప్రసన్నకుమార్, నిర్మాత సురేష్ కొండేటి, తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడారు. ఈచిత్రంలో వి.రవిచంద్రన్, పి.రవిశంకర్, కబీర్ నటించారు. కబీర్ దుహస్ సింగ్,. రవికిషన్ తదితరులు ప్రసంగించారు. కన్నడలో విడుదలై బాక్సాఫీసు వద్ద సంచలన విజయం సాధించిన ఈచిత్రం పక్కా కమర్షియల్ మూవీ అన్నారు. డబ్బింగ్ , సెన్సార్ కార్యక్రమాలన్నీ పూర్తిచేసుకేసుకుని తెలుగులో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది.

# అమిగోస్.. అన్నయ్యకు మైలురాయి

మా కుటుంబంలో ఎంతమంది నటీనటులున్నా అందరి కంటే ఎక్కువ ప్రయోగాత్మక చిత్రాలు చేసింది ..అన్నయ్య కళ్యాణ్‌రామ్ అన్నారు. కథానాయకుడు ఎన్టీఆర్ ఆయనతాజాగా హైదరాబాద్‌లో జరిగిన అమిగోస్ విడుదల ముందస్తు వేడుకల్లో ఈ వ్యాఖ్యలు చేశారు. కళ్యాణ్ రామ్ త్రిపాత్రాభినయం చేసిన చిత్రమిది . రాజేంద్రరెడ్డి తెరకెక్కించారని అన్నారు. మైత్రీ మూవీ




మేకర్స్ సంస్థ నిర్మించింది.. అషికా రంగనాథ్ హీరోయిన్‌గా నటించింది. ఈసినిమా ఈనెల 10 ప్రేక్షకల ముందుకు రాబోతోంది, ఈసందర్భంగా మీడియాతో మేకర్స్ మాట్లాడారు. ఎన్టీఆర్ మాట్లాడుతూ, నేను జై లవకుశలో త్రిపాత్రాభినయం చేశానని అన్నారు. అది ఇతం కష్టమో నాకు తెలుసన్నారు. ఏప్రిల్ 10న విడుదల చేస్తున్నామన్నారు. మైత్రీ మూవీస్ అంటే నాకుటుంబ మని పేర్కొన్నారు,. వాళ్ల నుంచి వస్తున్న అమిగోస్ విజయం సాధించాలని అన్నారు. . కార్యక్రమంలో హీరో కణ్యాణ్‌రామ్, తదితరులు పర్యవేక్షిస్తున్నారు.మార్చి 20లోగా రెగ్యులర్ షూటింగ్ మొదలు పెడతామన్నారు. వచ్చే నెల్లో ఏపిల్ అమిగోస్ విజయం సాధిస్తున్ననే ధీమా వర్క్ అవుతుందన్నారు. కార్యక్రమంలో హీరో సుహాస్‌లో కల్యాణ్‌రామ్ తో ఎప్పట్నుంచో సినిమా చేయాలను కున్నామని అన్నారు. ఇది కచ్చితంగా ఆడియెన్స్‌ను సమకూరుస్తుందని తెలిపారు.

# సిద్ధు జొన్నలగడ్డ కొత్త చిత్రం



యాక్టర్ స్క్రీన్ రైటర్‌గా క్రియేటివ్ ప్రొడ్యూసర్ గా మీరు తీర్పు తీసుకున్నారని అఆన్నరు. యంగ్ టాలెంటెడ్ హీరో సిద్ధు జొన్నలగడ్డ ఆయన సతీమణి డీజ టిల్లు స్పెషల్ ప్లేస్ ఉంటుందన్నారు. ఇసిద్ధు జొన్నలగడ్డ మంళవారం అందిస్తున్నారు. శిల్ప జొన్నలగడ్డ నటించి 8వ సినిమా అన్నారు. బివిఎస్ఎన్ ప్రసాద్ గారు మాట్లాడారు. సిద్ధు జొన్నలగడ్డ పుట్టిన రోజు సందర్భంగా శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై ప్రముఖ నిర్మాత బివిఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ రైటింగ్స్ ఈ చిత్రంలో యూనిట్ బర్త్‌డే వేడుకలను జరుపుకుంది. సిద్ధు జొన్నలగడ్డ నటించిన 8 సినిమా ఇది. తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు.

# 'టైగర్ నాగేశ్వరరావు' ఫస్ట్‌లుక్

మాస్ మహారాజా రవితేజ హీరోగా టైగర్ నాగేశ్వరరావు బయోపిక్ రాబోతోంది. ఇండియన్ రాబిన్‌హుడ్ గా పేరుగాంచిన సువార్టుపురంకు చెందిన వ్యక్తిని ఈ టైగర్ నాగేశ్వరరావు .. ఈసినిమా షూటింగ్ ప్రస్తుతం భారీ స్థాయిలో జరగుతోంది.. త్వరలో ఈసినిమా నుంచి ఫస్ట్‌లుక్ ను రిలీజ్ చేయనున్నారు. కాగా ఈసినిమాలో దొంగతనం చేసే సన్నివేశాలు చాలా బాగుంటాయని, అలాగే టైగర్ నాగేశ్వరరావు పాత్ర తాలూకు సన్నివేశాల్లో మంచి ఫన్ ఉంటుందన్నారు.. గజదొంగ



గా రవితేజ కామెడీ బాగా చేస్తాడనే నమ్మకం ఉందన్నారు. సువర్ట్‌పురంకు చెందిన ఈ టైగర్ నాగేశ్వరరావు 1980-90ల్లో స్టూవర్ట్‌పురం గజదొంగగా నేషనల్ స్థాయిలో పేరు తెచ్చుకున్నారన్నారు. మరిఅలాంటి టైగర్ నాగేశ్వరరావు బయోపిక్ అంటే అప్పటి విషయాలు బాగానే ఇంట్రెస్టింగ్ గా ఉంటాయన్నారు. ఈసినిమాకు ప్రముఖ మాటల రచయిత సాయిమాధవ్ బుర్రా మాటలు రాశారన్నారు. ఈసినిమాలో రేణుదేశాయ్ చాలా కాలం తర్వాత కీలకపాత్రలో నటిస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. హేమలత లవణం అనే పాత్రలో ఆమె నటిస్తోందన్నారు. పాన్‌ఇండియా సినిమాగా తెరకెక్కనున్న ఈచిత్రానికి వంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ బ్యానర్‌పై అభిషేక్ అగర్వాల్ అత్యంతప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జీవి ప్రకాష్ సంగీతం అందిస్తున్నారు.

# ఘనంగా తెలుగు సినిమా పండుగ

నేస్తం ఫౌండేషన్ తెలుగు సినిమా వేదిక ఆధ్వర్యంలో జివి మోహన్ గౌడ్, పి.విజయశర్మ , ఆంవిఎన్ వరప్రసాద్ . మిత్రాన ఈశ్వరరావు నిర్వహణలో తాజాగా తెలుగు సినిమా పుట్టినరోజు వేడుకను హైదరాబాద్ ప్రసాదల్ ల్యాబ్స్‌లో నిర్వహించారు. మురళీ మోహన్, ఆలీ, తెలంగాణ ఎఫ్‌డిసి ఛైర్మన్ అనిల్ కూర్మాచలం, తెలుగుఫిల్మ్ అధ్యక్షుడు కొత్త బసిరెడ్డి, సుఖీభవ ప్రాపర్టీస్



అత్తారి గురురాజ్, తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ అనుపమ్‌రెడ్డి చేతులమీదుగా అందరూ సీనియర్స్‌కు అవార్డులను అందజేశారు. అవార్డు గ్రహీతల్లో 2022 జాతీయ అవార్డు గ్రహీతల్లో కలర్‌ఫొటో టీం, బెస్ట్‌కొరియోగ్రఫీ సంధ్యారాజు బెస్ట్ మేకప్‌మెన్ రాజబాబుతోపాటు సీనియర్ ఆర్టిస్టులు శివకృష్ణ, నరసింహరాజు, సంగీత, అన్నపూర్ణ, నిర్మాతలు కెవివి సత్యనా రాయణ, కాకర్ల కృష్ణ, దర్శడకుడు దవళ సత్యం., పి.సాంబశివరావు, ఎగ్జిబిటర్స్,పంద గోపాల్, లక్ష్మీనరసింహం, డిస్ట్రిబ్యూటర్లు డి.రామాచారి, వి.జనార్ధనరావు, స్టూడియో విభాగంలో సారధి స్టూడియోస్, సేవా విభాగంలో ఎస్,గోపాలకృష్ణ , జర్నలిస్టు కె.ఉమామహేశ్వరరావు, రైటర్ తోటపల్లి సాయినాథ్, కెమెరామెన్ యం.వి.రఘు, ఎడిటర్ కోటగిరి వెంకటేశ్వరరావు, మేకప్ మాధవరావు తదితరలు సహకారం అందించారు.

## మరోసారి దుర్బుద్ధిని చాటుకున్న పాకిస్థాన్

### టర్కీ, సిరియాకు సాయం చేసే విమానాలను అనుమతించని వైనం

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 7:** ఆర్థికంగా తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నా, పాకిస్థాన్ తాజాగా వ్యవహరించిన తీరుపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. టర్కీ, సిరియాకు సాయం చేసేందుకు మంగళవారం తెల్లవారుజామున టర్కీకి వెళ్తున్న భారత వైమానిక దళానికి చెందిన విమానాలను పాకిస్థాన్ తన గగనతలం నుంచి వెళ్లేందుకు పాక్ నిరాకరించింది. దీంతో పాక్‌పై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వస్తున్నాయి. సోమవారం తెల్లవారుజామున టర్కీ, సిరియాలో



7.9 తీవ్రతతో కూడిన భూకంపం వచ్చింది. ఈ తీవ్ర భూకంపంతో టర్కీ, సిరియా అతలాకుతలమయ్యాయి. భారీ ప్రాణ నష్టంతో పాటు తీవ్ర ఆస్తి నష్టం కూడా సంభవించింది. ఈ భూకంపం కారణంగా దాదాపు 4,800 మందికిపైగా మరణించినట్లు తెలిసింది. 20వేల మందికిపైగా గాయపడినట్లు తెలుస్తోంది. ఇప్పటికే చాలా మంది శిథిలాల కిందే ఉన్నట్లు సమాచారం. దీంతో ఐక్యరాజ్యసమితి టర్కీ, సిరియాలకు సాయం చేయాలని ప్రపంచదేశాలను కోరాయి. అప్పటికే టర్కీ, సిరియాకు సాయం చేయాలని నిర్ణయించిన భారత్ ఇండియన్ నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్ ఎఫ్) బృందాలు, ఆధునిక డ్రిల్లింగ్ పరికరాలు, మెడిక్స్, రెస్క్యూ డాగ్‌లతో టర్కీవెళ్లాయి. అదానా విమానాశ్రయంలో దిగాయి. అయితే పాకిస్థాన్ తన గగనతలాన్ని ఉపయోగించడానికి విమానానికి అనుమతి నిరాకరించినందుకు భారత బృందాలు మరో మార్గంలో వెళ్లాల్సి వచ్చింది. మంగళవారం తెల్లవారుజామున ఉత్తరప్రదేశ్‌లోని హిండెన్ ఎయిర్‌బేస్ నుంచి బయలుదేరిన విమానం పాకిస్థాన్ మీద వెళ్లేందుకు అనుమతి అడిగారు. దానికి పాక్ నిరాకరించడంతో మరో మార్గంలో వెళ్లాల్సి వచ్చిందని తెలిసింది. ఇప్పటికే టర్కీ చేరుకున్న భారత బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న బాధితులను రక్షించే పనిలో నిమగ్నమయ్యాయి. టర్కీ కేంద్రంగా పనిచేసే డిజాస్టర్ అండ్ ఎమర్జెన్సీ మేనేజ్‌మెంట్ అథారిటీ శిథిలాల కింద చిక్కుకున్న ప్రజలను రక్షించడంలో ఇబ్బందులను ఎదుర్కొంటోంది. సిరియాలో సిబ్బంది కొరత, సరైన పరికరాలు లేకపోవడంతో బాధితులను రక్షించేందుకు సమయం పడుతుంది. భారత్‌లోని టర్కీ రాయబార కార్యాలయం అందించిన సహాయానికి భారత ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపింది టర్కీ. ఎన్‌డిఆర్‌ఎఫ్ ప్రత్యేక శోధన అండ్ రెస్క్యూ బృందాలు, శిక్షణ పొందిన డాగ్ స్క్వాడ్‌లతో పాటు భూకంప సహాయక సామగ్రి మొదటి బ్యాచ్ ఇప్పుడే టర్కీకి చేరుకుంది. మీ మద్దతు, సంఘీభావానికి భారత్‌కు ధన్యవాదాలు అని టర్కీ రాయబార కార్యాలయం ఒక ట్వీట్‌లో పేర్కొంది. అయితే భారత్‌ను ఇతర దేశాలకు సహాయం చేయకుండా పాక్ ఆపడం ఇది రెండోసారి. 2021లో ఆఫ్ఘనిస్తాన్‌ను తాలిబన్లు స్వాధీనం చేసుకున్న సమయంలో ఆఫ్ఘనిస్తాన్ దెబ్బతిన్నది. ఆ దేశాన్ని ఆదుకోవడానికి భారత్ ఆఫ్ఘనిస్తాన్‌కు 50వేల మెట్రిక్ టన్నుల గోధుమలను పంపాలని భారత్ నిర్ణయించింది. ఇస్లామాబాద్ మీదుగా ఆఫ్ఘనిస్తాన్‌కు వస్తువులను వాఘా సరిహద్దు పాయింట్ నుంచి పాకిస్థాన్ ట్రక్కులలో రవాణా చేయాలని ప్రతిపాదించింది. కానీ దీనికి పాకిస్థాన్ ఒప్పుకోలేదు.

## గత ఇరవై యేళ్లలో 5 భారీ భూకంపాలు

**టర్కీ, ఫిబ్రవరి 7:** వరుస భూకంపాలతో టర్కీ అతలాకుతలం అవుతోంది. వందలాది బిల్డింగ్‌లు నేలమట్టమయ్యాయి. క్షణక్షణానికి మృతుల సంఖ్య పెరుగుతోంది. సోమవారం నుంచి మంగళవారం ఉదయం వరకు 100 సార్లు భూకంపం సంభవించింది. టర్కీలో రిక్టర్ స్కేలుపై 5.6 పాయింట్ల తీవ్రతతో భూమి కంపించింది.



టర్కీతో పాటు సిరియాలో భూకంపం వల్ల చనిపోయిన వారి సంఖ్య 4,300లకు చేరింది. భవనాల శిథిలాల కింద ఇప్పటికీ వేలాది మంది చిక్కుకున్నట్లు అధికారులు చెబుతున్నారు. గడయిన 20యేళ్లలో అత్యంత వినాశనం సృష్టించిన భూకంపాలలో ఇదొకటని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గత 20యేళ్లలో భారీ వినాశనానికి కారణమైన టర్కీ, సిరియా సహా ఐదు భూకంపాల వివరాలు ఇలా ఉన్నాయి.

**2004లో సుమత్రా దీవులు:** ఇండోనేషియాలోని సుమత్రా దీవుల్లో 2004వ సంవత్సరంలో భారీ భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై 9.2 తీవ్రతతో భూమి కంపించింది. దీంతో సుమత్రా దీవుల్లో కనీవినీ ఎరుగని విధ్వంసం నెలకొంది. ఈ దుర్ఘటనలో 2,30,000 మంది ప్రాణాలు కోల్పోయారు.

**2011లో జపాన్:** జపాన్‌లోని తొహకు ఏరియా 2011వ సంవత్సరంలో వణికిపోయింది. భూకంపం ధాటికి భారీ నిర్మాణాలు నేలమట్టమయ్యాయి. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 9.1 పాయింట్లుగా నమోదైంది. ఈ విధ్వంసంలో 15,899 మంది చనిపోయినట్లు జపాన్ ప్రభుత్వం తెలిపింది.

**పాకిస్థాన్:** 2013వ సంవత్సరంలో వెస్టన్ పాకిస్థాన్‌లో భారీ భూకంపం ఏర్పడింది. రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత 7.7గా నమోదైంది. ఈ భూకంపం ధాటికి వేలాది ఇళ్లు నేలకూలాయి. పెద్ద సంఖ్యలో జనం నిరాశ్రయులయ్యారు. మొత్తంగా 350 మంది చనిపోయినట్లు అధికారులు అంచనా వేశారు.

**నేపాల్‌లో:** 2015వ యేడాది నేపాల్‌లోని గోర్ఖా వాసులకు ఎంతో విషాదాన్ని మిగిల్చిన సంవత్సరంగా నిలిచింది. ఉన్నట్టుండి కాళ్లకింద భూమి కంపించడంతో ప్రజలు వణికిపోయారు. కళ్లముందే పెద్దపెద్ద భవనాలు నేలకూలుతుంటే భయంతో ఆర్తనాదాలు చేశారు. ఈ దుర్ఘటనలో మొత్తం 8,964 మంది ప్రాణాలు కోల్పోగా 21,952 మందికి గాయాలపాలయ్యారు. సుమారు 35 లక్షల మంది నిరాశ్రయులయ్యారని నేపాల్ ప్రభుత్వం వెల్లడించింది.

## అదానీ కోసం రూల్స్ మార్చేశారు

### ప్రధాని మోడీ వల్లే గౌతమ్ అదానీ కుబేరుడయ్యారు

### ముంబయి విమానాశ్రయం అప్పగించడానికి జివికెపై సిబిఐ, ఇడిలను ప్రయోగించారు

### లోక్‌సభలో నిప్పులు చెరిగిన రాహుల్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ప్రధాని మోడీతో సన్నిహిత సంబంధాల వల్లే గౌతమ్ అదానీ అతికొద్ది కాలంలోనే ప్రపంచ కుబేరుడిగా అవతరించారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ విమర్శించారు. అదానీ కోసం ప్రభుత్వ నిబంధనలనే మార్చేశారని రాహుల్ దుయ్యబట్టారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై లోక్‌సభలో రాహుల్‌గాంధీ మంగళవారం మాట్లాడారు. ఈ సందర్భంగా గౌతమ్ అదానీ అంశాన్ని ప్రధానంగా రాహుల్ ప్రస్తావించారు. విమానాశ్రయాల నిర్వహణలో పూర్వ అనుభవం లేనివారికి వాటి బాధ్యతలను అప్పగించకూడదని నిబంధనలున్నాయి. కానీ, ఆ నిబంధనలను కేంద్ర ప్రభుత్వం మార్చివేసింది. ఏకంగా దేశంలోని ఆరు విమానాశ్రయాలను అదానీకి కట్టబెట్టింది. అత్యంత లాభదాయక విమానాశ్రయాల్లో ఒకటైన ముంబయి ఎయిర్‌పోర్టును అదానీకి అప్పగించింది. అందుకోసం జివికె గ్రూప్‌పై సిబిఐ, ఇడిలను ప్రయోగించింది అంటూ ప్రభుత్వంపై రాహుల్ విరుచుకుపడ్డారు. 2014లో 8 బిలియన్ డాలర్లుగా ఉన్న అదానీ సంపద, 2022నాటికి 140 బిలియన్ డాలర్లకు ఎలా పెరిగిందని యువత అడుగుతున్నారు. భారత్ జోడో యాత్రలో భాగంగా తమిళనాడు, కేరళ, హిమాచల్‌ప్రదేశ్. ఇలా పాదయాత్ర చేపట్టిన ప్రతి



చోటా.. అదానీ పేరు వినిపించింది. ఆయన అడుగు పెట్టిన ప్రతి వ్యాపారంలోనూ ఎలా సక్సెస్ అవుతున్నారంటూ ప్రజలు ఆశ్చర్యపోతున్నార్ను అని రాహుల్ అన్నారు. ప్రధాని మోడీ ఆస్ట్రేలియాకు వెళితే అదానీ గ్రూప్‌నకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక బిలియన్ డాలర్ల రుణం ఇచ్చింది. ప్రధాని బంగ్లాదేశ్ వెళితే అక్కడి పవర్ డెవలప్‌మెంట్ బోర్డు అదానీకి 25 యేళ్ల కాంట్రాక్టు ఇచ్చింది. ఇదేం మ్యాజిక్ అని రాహుల్ ప్రశ్నించారు. శ్రీలంకలో అదానీకి విండ్ పవర్ ప్రాజెక్ట్ ఇవ్వాలని ప్రధాని మోడీ నుంచి అధ్యక్షుడు రాజపక్సపై ఒత్తిడి ఉన్నదని 2022లో శ్రీలంక విద్యుత్ బోర్డు చైర్మన్ ఆ దేశ పార్లమెంటరీ కమిటీకి సమాచారమిచ్చారని రాహుల్ ఆరోపించారు. ఇప్పటివరకు అదానీతో కలిసి ఎన్నిసార్లు విదేశాలకు వెళ్లారు. విదేశాల్లో ఎన్నిసార్లు అదానీని కలిశారు..? బిజెపికి గత 20 యేళ్లలో అదానీ ఎంతిచ్చారు..? అంటూ రాహుల్ ప్రశ్నించారు. అగ్నివీర్ స్కీంను రాహుల్ తప్పు పట్టారు. ఆర్మీని ఈ పథకం బలహీనపరుస్తుందని సీనియర్ సైనికాధికారులు ఆవేదన వ్యక్తం చేశారని రాహుల్ తెలిపారు. అగ్నివీర్ యోజన అనేది సైనికాధికారుల ఆలోచన కాదని, అది ఆర్ఎస్ఎస్, హోంమంత్రిత్వశాఖ ఆలోచన అని రాహుల్ అన్నారు. లోక్‌సభలో రాహుల్ ప్రసంగిస్తుండగా.. అధికారపక్ష సభ్యుల నుంచి పలుమార్లు అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నిరాధారమైన ఆరోపణలు చేయొద్దంటూ కేంద్రమంత్రి కిరణ్ రిజీజ్..రాహుల్‌కు సూచించారు.


## ఒక్కరోజులో కరోనా కేసులు 89

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,83,543

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి7:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 89 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,83,543 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,51,027మంది కోలుకోగా 1771 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,745కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,212కి చేరగా, 79,88,713 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.

## 2001 గుజరాత్ భూకంపాన్ని గుర్తు చేసుకొని కన్నీటి పర్యంతమైన ప్రధాని

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ప్రధాని నరేంద్రమోడీ మంగళవారం జరిగిన బిజెపి పార్లమెంటరీ బోర్డు సమావేశంలో కన్నీళ్లు పెట్టుకున్నారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. టర్కీ, సిరియాల్లో సోమవారం



సంభవించిన భూకంపాల్లో వేలాదిమంది ప్రాణాలు కోల్పోవడం పట్ల ప్రధాని భావోద్వేగానికి గురయ్యారని వారు పేర్కొన్నారు. 2001లో గుజరాత్‌లో సంభవించిన భూకంపం వల్ల జరిగిన నష్టాన్ని ఆయన గుర్తు చేశారని బిజెపి ఎంపి మనోజ్ తివారీ తెలిపారు. సమావేశం వివరాలను మనోజ్‌తివారీ వెల్లడించారు. టర్కీ, సిరియాల్లో జరిగిన నష్టం గురించి తమకు ప్రధాని వివరించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని భావోద్వేగానికి గురై కన్నీటిపర్యంతమయ్యారని పేర్కొన్నారు. 2001లో గుజరాత్‌లో సంభవించిన భూకంపంలో దాదాపు 13వేలమంది చనిపోయిన విషయాన్ని ప్రధాని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆ విషాదానుభవం టర్కీ ప్రజల కష్టాలను అర్థం చేసుకునేలా చేసిందన్నారు. పలు దేశాలు భూకంపం వల్ల బాధలు పడుతున్న ఆ రెండు దేశాలకు సహాయమందిస్తున్నాయి. భారత్ నుంచి ఎన్‌డిఆర్ ఎఫ్ బృందాలతోపాటు మందులు, డాగ్‌స్క్వాడ్స్, ఇతర సామగ్రిని ఆ దేశాలకు పంపించారు.

## నాకు ఉద్దేశపూర్వకంగానే పాస్‌పోర్టు తిరస్కరిస్తున్నారు!

### జమ్మూకాశ్మీర్ మాజీ సిఎం కూతురు ఇల్తిజాముఫ్తీ ఆరోపణ



**శ్రీనగర్, ఫిబ్రవరి 7:** తన పోలీస్ ధ్రువీకరణపై ఆరు నెలలకుపైగా సిఐడి ఆర్.ఆర్ స్వాయిన్, అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు (ఎడిజిపి) ఎటువంటి స్పష్టత ఇవ్వడం లేదని పిడిపి అధ్యక్షురాలు మెహ బూబా ముఫ్తీ కూతురు ఇల్తిజా ముఫ్తీ ఆరోపణలు చేశారు. అలాగే తన పాస్‌పోర్టును ఉద్దేశపూర్వకంగానే తిరస్కరిస్తున్నారని ఆమె అన్నారు. ఈ మేరకు గత నెల 9న ఎడిజిపికి ఆమె లేఖ రాశారు. విదేశీ ప్రయాణం చేసే హక్కు అనేది తన ప్రాథమిక హక్కు అని, ప్రతివాది, విచారణ ఏజెన్సీలు సుదీర్ఘకాలంగా విచారణ నిర్వహిస్తూ తనను నిరేతుకంగా నిర్బంధించడం తగదని ఆ లేఖలో ఆమె పేర్కొన్నారు. తన ప్రాథమిక హక్కులను కాలరాస్తున్నారని, దాంతో తాను ఎంతో మనోవేదన చెందుతున్నాననే విషయాన్ని లేఖ ద్వారా మీకు విన్నవిస్తున్నానని ఇల్తిజాముఫ్తీ అన్నారు. తానెప్పుడూ చట్టాన్ని ఉల్లంఘించలేదని, చట్టానికి, న్యాయానికి కట్టుబడిన ఓ పౌరురాలినని ఈ దృష్టికి తెస్తున్నానని అన్నారు. అయితే ఇల్తిజాముఫ్తీ పాస్‌పోర్టు గడువు గత యేడాదిలోనే ముగిసిపోగా, పాస్‌పోర్టు రెన్యువల్ కోసం గత యేడాది జూన్ 8వ తేదీన ఆమె దరఖాస్తు చేసుకున్నారు. అయితే తనకు ఇంతవరకు కొత్త పాస్‌పోర్టు అందలేదని, దాంతో తాను తీవ్ర అసంతృప్తికి లోనయ్యాయని, తన దరఖాస్తు తాజా పరిస్థితిని ఆన్‌లైన్‌లో వెతకగా, అది ఇంకా పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసింది. బద్గామ్ జిల్లా ఎస్పీ కార్యాలయంలో వ్యక్తిగత పోలీసు ధ్రువీకరణ జరగాల్సి ఉందని తేలిందని, దాంతో తాను తీవ్ర నిరాశకు గురయ్యాయని ఎడిజిపి కార్యాలయానికి రాసిన లేఖలో ఇల్తిజాముఫ్తీ పేర్కొన్నారు. జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి, తన తల్లి అయిన మెహబూబాముఫ్తీని 2019 పోలీసులు అరెస్టు చేసిన నిర్బంధంలో ఉంచినప్పుడు ఆ సందర్భంగా ఇల్తిజాముఫ్తీ వెలుగులోకి వచ్చారు. ఇకపోతే.. జమ్మూ కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మెహబూబాముఫ్తీ సహా కుటుంబసభ్యులందరి పాసుపోర్టులను తిరస్కరించారు. దాంతో మాజీ సిఎం తల్లి గుల్ షన్ నాజిర్ గత యేడాది వెళ్లాల్సిన మక్కా ప్రయాణం కూడా పాస్‌పోర్టు తిరస్కరణ కారణంగా నిలిచిపోయింది.

కాగా, ఈ విషయమై స్పందించిన జమ్మూ కాశ్మీర్ హైకోర్టు నాజిర్‌కు కొత్తగా పాస్‌పోర్టు జారీ చేసే విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాలని గత నెల లో పాస్‌పోర్టు ఆఫీసర్‌ను ఆదేశించింది.

## న్యాయమూర్తిగా ఎల్సీవీ గౌరి నియామకం సరైందే: పిటిషన్ కొట్టివేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** మహిళా న్యాయవాది లక్ష్మణ చంద్ర విక్టోరియా గౌరీని మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమించడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం కొట్టివేసింది. సరైన కారణాలు లేకుండా వేసిన ఈ పిటిషన్‌ను తాము అంగీకరించబోమని జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్ గవాయ్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. మరోవైపు సుప్రీంకోర్టులో విచారణ జరుగుతుండగానే, మంగళవారం ఉదయం మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా గౌరీ ప్రమాణస్వీకారం చేశారు. మద్రాసు హైకోర్టుకు చెందిన మదురై ధర్మాసనం విచారించే కేసుల్లో న్యాయవాది గౌరి కేంద్రం తరపున వాదించారు. ఆమెకు బిజెపితో రాజకీయ సంబంధాలున్నాయనే విమర్శలతో పాటు క్రిస్టియన్లు, ముస్లింల గురించి విద్వేష ప్రసంగాలు చేశారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆమెను మద్రాసు హైకోర్టు అదనపు న్యాయమూర్తి పదవికి సిఫార్సు చేయడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. సోమవారం ఆమె నియామకానికి కేంద్రం నోటిఫికేషన్ జారీచేసిన నేపథ్యంలో ఈ పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం మంగళవారం అసాధారణ రీతిలో ప్రత్యేక ధర్మాసనం ఏర్పాటు చేసి అత్యవసర విచారణ చేపట్టింది. ఈ పిటిషన్‌లో లేవనెత్తిన అంశం గౌరీ అర్హతలకు సంబంధించినది కాదు. ఆమె అనుకూలమైన వ్యక్తి కాదా అన్నదాని గురించి. ఈ రెండింటి మధ్య తేడా ఉంది. అర్హతలను సవాల్ చేయొచ్చు. కానీ అనుకూలతల విషయానికొస్తే కోర్టు అందులో జోక్యం చేసుకోదు. ఇక ఆమె రాజకీయ సంబంధాల విషయానికి వస్తే, అవన్నీ పరిశీలించిన తర్వాతే కొలీజియం ఆమె పేరును సిఫార్సు చేసింది. అంతేకాకుండా ప్రస్తుతం ఆమెను అదనపు న్యాయమూర్తిగానే నియమించారు. ఈ పదవీకాలం పూర్తయిన తర్వాత ఆమెను శాశ్వత న్యాయమూర్తిగా సిఫార్సు చేసే సమయంలో కొలీజియం తన నిర్ణయాన్ని పునఃపరిశీలించుకోవచ్చు. అదనపు న్యాయమూర్తుల పనితీరు సంతృప్తికరంగా లేకపోతే వారిని శాశ్వత జడ్జీలుగా నియమించని సందర్భాలు గతంలో చాలా ఉన్నాయి' అని ధర్మాసనం వెల్లడించింది. ఆమె జడ్జీగా ప్రమాణస్వీకారం చేయకుండా తాము ఆదేశాలు జారీచేయలేమని స్పష్టం చేస్తూ, పిటిషన్‌ను కొట్టివేసింది.

## కనిపించకుండా పోయిన కిమ్



**ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 7:** ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్ దాదాపు నెల రోజుల నుంచి బాహ్య ప్రపంచానికి కనిపించడం లేదు. ఈ వారం ఆ దేశ రాజధాని ప్యాంగ్యాంగ్‌లో కొరియన్ పీపుల్స్ ఆర్మీ 75వ వార్షికోత్సవ పరేడ్ జరగనుంది. ఈ సమయంలో దేశాధినేత సుదీర్ఘకాలం పాటు కనిపించకపోవడం అనుమానాలు రేకెత్తిస్తోంది. ఇప్పటికే ఆయన ఆరోగ్యం బాగోలేదని ప్రచారం జరుగుతోంది. 2014 తర్వాత కిమ్ దాదాపు 40 రోజుల పాటు అదృశ్యం కావడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఆదివారం జరిగిన పొలిట్ బ్యూరో సమావేశానికి కూడా ఆయన హాజరుకాలేదు. ప్యాంగ్యాంగ్‌లో ఉత్తరకొరియా సైన్యం సైనిక కవాతుకు ఏర్పాట్లు భారీగా జరుగుతున్నాయి. ఆ సైన్యం ఏర్పడి 75 యేళ్లు పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలకు ప్రాధాన్యం ఏర్పడింది. ఆ దేశం సొంతంగా తయారు చేసిన క్షిపణులు, అణ్వాయుధాలను ఈ పరేడ్‌లో ప్రదర్శించే అవకాశాలున్నట్లు నిపుణులు భావిస్తున్నారు. ఇప్పటికే ఉత్తరకొరియా సాధన చేస్తున్న దృశ్యాలను వాణిజ్య ఉపగ్రహాలు గుర్తించాయి. సోమవారం జరిగిన మిలటరీ కమిషన్ సమావేశానికి మాత్రం కిమ్ అధ్యక్షత వహించినట్లు పేర్కొన్నారు. కానీ ఎలాంటి ఫోటోలను విడుదల చేయలేదు. కీలక రాజకీయ సైనిక అంశాలపై ఆయన చర్చించినట్లు వెల్లడించింది. యుద్ధ సన్నద్ధతను మరింత పెంచుకోవాలని ఆయన పేర్కొన్నట్లు కొరియన్ పీపుల్స్ ఆర్మీ పేర్కొంది. అమెరికా రక్షణ మంత్రి లాయిడ్ ఆస్టిన్ దక్షిణ కొరియా సందర్శించడాన్ని ఉత్తరకొరియా తప్పుబట్టింది.

## బెంగళూరులో అదుపు తప్పి పలు వాహనాలను ఢీకొట్టిన కారు

### ఇద్దరు మృతి.. వాహనంపై బిజెపి ఎమ్మెల్యే స్టిక్కర్

**బెంగళూర్, ఫిబ్రవరి 7:** బెంగళూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించగా, నలుగురు గాయపడ్డారు. రద్దీగా ఉండే రహదారిలో సోమవారం ఈ ప్రమాదం జరిగింది. ఎస్‌యువి వాహనం అదుపుతప్పి పలు వాహనాలను ఢీకొట్టడంతో ఈ ఘోరం జరిగింది. ప్రమాదానికి కారణమైన వాహనంపై బిజెపి ఎంఎల్ఎ హర్తాల్ హలప్పకు



సంబంధించిన స్టిక్కర్ ఉంది. అయితే, ప్రమాద సమయంలో ఎంఎల్ఎ అందులో లేరు. వాహనం కూడా ఆయనది కాదు. ఆయన కుమార్తె సుస్మితా హలప్ప మామ రామూసురేశ్ పేరుతో ఆ వాహనం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. కిమ్స్ ఆస్పత్రిలో పని చేసే సుస్మితను తీసుకొచ్చేందుకు వాహనం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ మోహన్(48)ను పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రమాద సమయంలో డ్రైవర్ తాగినట్లు ఏమీలేదని పోలీసులు తెలిపారు. వాహనాన్ని అదుపు చేసే క్రమంలో బ్రేకులు వేయకుండా యాక్సలేటర్‌ను తాకడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. అదుపు తప్పిన కారు పలు వాహనాలను ఢీకొట్టింది.

## యుపిలో మరో ఘోరం ఓ వ్యక్తిని 10 కిలోమీటర్లు ఈడ్చుకెళ్లిన కారు

**మథుర, ఫిబ్రవరి 7:** ఇటీవల ఢిల్లీలో ఓ యువతిని కారు దాదాపు 20 కిలోమీటర్లు లాక్కెళ్లిన ఘటనలాంటిదే తాజాగా ఉత్తర్‌ప్రదేశ్‌లోనూ జరిగింది. కారు కింద చిక్కుకుపోయిన వ్యక్తిని 10 కిలోమీటర్లమేర ఈడ్చుకెళ్లారు. మథురలో యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై మంగళవారం తెల్లవారుజామున ఈ ఘటన జరిగింది. ఈ కేసులో వాహనం నడిపిన ఢిల్లీవాసి వీరేంద్రసింగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే, కారు కింద ఉన్న వ్యక్తి వేరే ప్రమాదంలో చనిపోయాడని, పొరపాటున తన వాహనం కింద చిక్కుకున్నాడని నిందితుడు అంటున్నాడు. వీరేంద్రసింగ్ మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు యమునా ఎక్స్‌ప్రెస్‌వేపై ఆగ్రా నుంచి నోయిడాకు వెళ్తుండగా.. మథుర సమీపంలోని టోల్‌గేట్ వద్ద అతని కారు కింద ఓ వ్యక్తి మృత దేహం ఇరుక్కుపోయి ఉన్నట్లు అక్కడి సిబ్బంది గుర్తించారు. అప్పటికే మృతదేహం ఛిద్రమైంది. దట్టమైన పొగమంచు వల్ల దారి సరిగ్గా కనబడలేదని, ఈ క్రమంలోనే వేరే వాహనం కింద పడి చనిపోయిన వ్యక్తి తన కారు కింద చిక్కుకుపోయాడని నిందితుడు పోలీసులకు తెలిపాడు. దీనిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరపనున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడి వివరాలు తెలుసుకునేందుకు సిసి కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

## సెస్సులు,సర్ ఛార్జీలలో రాష్ట్రాలకు వాటా లేదు కేంద్ర

### ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** కేంద్రం వసూలు చేసే సెస్సులు,పన్నులపై విధించే సర్ ఛార్జీలు, ఇతర సుంకాలలో రాష్ట్రాలకు వాటా ఉండదని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ స్పష్టం చేశారు. రాజ్యసభలో మంగళవారం వైఎస్‌ఆర్‌సిపి ఎంపి విజయసాయిరెడ్డి అడిగిన ప్రశ్నకు ఆమె సమాధానమిచ్చారు. సెస్సులు,సర్ ఛార్జీలు, ఇతర సుంకాల పేరుతో వసూలు చేసే మొత్తాలను కేంద్ర ప్రభుత్వమే వినియోగిస్తుందని ఆమె తెలిపారు. 2014..15 నుంచి 2021..22 వరకు సెస్సుల రూపంలో కేంద్రం వసూలు చేసిన మొత్తాలను ఆమె పేర్కొన్నారు. 2014..15లో సెస్సుల కింద కేంద్రం వసూలు చేసిన మొత్తం రూ.82,914 కోట్లు కాగా, 2021..22 ఆర్థిక సంవత్సరంలో సెస్సుల కింద వసూలైన మొత్తం 3 లక్షల 52 వేల 728 కోట్లు అని ఆమె తెలిపారు. కేంద్రం వసూలు చేసే పన్నుల్లో రాష్ట్రాల వాటాల గురించి అడిగిన మరో ప్రశ్నకు కూడా ఆమె సమాధానమిచ్చారు. 15వ ఆర్థిక సంఘం సిఫారసుమేరకు కేంద్ర పన్నుల్లో 41 శాతం రాష్ట్రాలకు పంపిణీ చేస్తామని తెలిపారు. 2020..21 నుంచి 2025..26 వరకు రాష్ట్రాలకు పన్నుల వాటా విషయంలో 15వ ఆర్థిక సంఘం చేసిన సూచనలను ఆమె వివరించారు. రాష్ట్ర జనాభాకు 15 శాతం, భౌగోళిక విస్తీర్ణానికి 15 శాతం, అటవీ, పర్యావరణానికి 10 శాతం, ఆదాయ వనరులకు 45 శాతం చొప్పున వెయిటేజీ ఇవ్వాలని ఆర్థిక సంఘం ప్రతిపాదించిందని ఆర్థికమంత్రి తెలిపారు. ఈ ప్రాతిపదికన పన్నుల పంపిణీలో బీహార్‌కు 10 శాతం, ఉత్తర్‌ప్రదేశ్‌కు 17 శాతం, మధ్యప్రదేశ్‌కు 7 శాతం, ఆంధ్రప్రదేశ్‌కు 4 శాతం దక్కనున్నాయి.

## టర్కీ భూకంపం శిథిలాల కింద సజీవంగా స్టార్ ఫుట్‌బాలర్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** టర్కీ, సిరియా దేశాల్లో సంభవించిన భూకంపం ప్రపంచాన్ని ఉలిక్కపడేలా చేసింది. పావుగంట వ్యవధిలో రెండుసార్లు భూమి కంపించడంతో వేలాది మంది శిథిలాల కింద చిక్కుకుని ప్రాణాలు వదిలారు. తాజా సమాచారం ప్రకారం 4800కు పైగా మృతదేహాలను శిథిలాల నుంచి రెస్క్యూ టీంలు వెలికి తీశాయి. వందల సంఖ్యలో భారీ బిల్డింగ్‌లు కూలిపోవడం, అర్ధరాత్రి కావడంతో గాఢనిద్రలో ఉండడంతో ప్రజలు బయటకు పరుగులు తీసేందుకు కూడా వీల్లేకుండా పోయింది. వేలాది మంది ఇంకా శిథిలాల కిందే చిక్కుకున్నట్లు తెలుస్తోంది. టర్కీ, సిరియాలో ఎంతెంత మంది మరణించారనే సమాచారంపై స్పష్టత రావాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఘనా స్టార్ ఫుట్‌బాల్ క్రిస్టియన్ అట్సు ప్రాణాలతో బయటపడ్డాడు. ప్రస్తుతం అతను టర్కీష్ సూపర్ క్లబ్ హాట్సేపోర్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. భూకంపం సంభవించిన సమయంలో క్రిస్టియన్ అట్సు సదరన్ ప్రావిన్స్ ఆఫ్ హాటే ప్రాంతంలో శిథిలాల కింద చిక్కుకున్నాడు. అయితే దేవుని దయవల్ల అతనికి ఏం జరగలేదు. రెస్క్యూ టీం వచ్చి అట్సాను శిథిలాల నుంచి బయటికి తీసి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని ఆరోగ్యం బాగానే ఉన్నట్లు వైద్యులు పేర్కొన్నారు. ఇదే విషయాన్ని ఘనాకు చెందిన రేడియో కమ్యూనికేషన్ స్టేషన్ మార్నింగ్ బులెటిన్‌లో వెల్లడించింది.



మీకొక గుడ్‌న్యూస్. మాకు అందిన సమాచారం ప్రకారం ఘనా స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియన్ అట్సూ ప్రాణాలతో బయటపడ్డాడు. భూకంపం సంభవించిన టర్కీలోని సదరన్ ప్రావిన్స్ ఆఫ్ హాటేలో అతను ఉంటున్న బిల్డింగ్ కూలింది. దీంతో శిథిలాల కింద చిక్కుకున్నాడు. రెస్క్యూ సిబ్బంది అతన్ని రక్షించారు. అంటూ పోస్ట్ చేసింది. ఇక అట్సు చెల్సియా ఫుట్‌బాల్ క్లబ్‌కు కూడా గతంలో ప్రాతినిథ్యం వహించాడు. న్యూక్యాసిల్‌కు అయిదేళ్లపాటు ఆడిన క్రిస్టియన్ అట్సు 2021లో సౌదీ అరేబియా క్లబ్‌కు ప్రాతినిథ్యం వహించాడు. ఇటీవలే టర్కీష్ ఫుట్‌బాల్ క్లబ్‌కు మారాడు. ఇక ఘనా తరఫున 65 మ్యాచ్‌లాడిన అట్సూ 9 గోల్స్ చేశాడు.

## గడప గడపకూ వెళ్లండి : బిజెపి ఎంపిలకు ప్రధాని మోడీ సలహా

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల వాతావరణ వచ్చేస్తోంది. ముఖ్యంగా రాష్ట్రాలతో పాటు కేంద్రంలోనూ ప్రజా వ్యతిరేకతను అధిగమించేందుకు ప్రభుత్వాలు, అధికారంలో ఉన్న పార్టీలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నాయి. ఇదే క్రమంలో ఎపిలో వైసిపి వంటి పార్టీలు గడప గడపకూ ప్రభుత్వం వంటి కార్యక్రమాలు చేపడుతుండగా, ఇప్పుడు జాతీయస్థాయిలో ప్రధాని మోడీ బిజెపి ఎంపీలకు దాదాపు ఇలాంటి పిలుపే ఇచ్చారు. మంగళవారం బిజెపి ఎంపీలతో నిర్వహించిన భేటీలో ప్రధాని మోడీ వారికి కీలక సూచనలుచేశారు. వచ్చే యేడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకతను అధిగమించేందుకు బిజెపి ఎంపీలు జనంలోకి విస్తృతంగా వెళ్లాలని ప్రధాని మోడీ సూచించారు. ఓటర్లకు బిజెపి ఎంపీలు చేరువకాగలిగితే ప్రజా వ్యతిరేకత అనేదే ఉండదని మోడీ వారికి స్పష్టం చేశారు. ఇందుకోసం తక్షణం ఎంపీలు తమ నియోజకవర్గాలకు వెళ్లి జనంతో మమేకం కావాలన్నారు. తాజాగా పార్లమెంట్‌లో కేంద్ర బడ్జెట్ ప్రసంగం తర్వాత ఎంపీలతో పార్లమెంటరీ పార్టీ భేటీలో మాట్లాడిన ప్రధాని మోడీ ఇది ఎన్నికల బడ్జెట్ అని చెప్పే ధైర్యం ఎవరికీ లేదన్నారు. ఓటర్లను చేరువకావడం వల్ల లభించే ప్రయోజనాలపై ఎంపీలకు పలుమార్లు మోడీ దిశానిర్దేశం చేస్తూనే ఉన్నారు. కేవలం 400 రోజులు మాత్రమే ఉందని, ఈ సమయంలో ప్రజా సేవలు మెరుగుపర్చడంతో పాటు వారికి అన్ని విధాలా చేరువ కావాలని మోడీ కోరారు. సమాజంలో ప్రతీ వర్గానికి చేరువ కావాలని మోడీ సూచిస్తున్నారు.

# బోయల చరిత్రను తిరగరాయండి



**- వాల్మీకులను ఎస్టీల్లో చేర్చండి**
**- అందరి చూపు మోడీ వైపే**
**ఎంపి రంగయ్య**

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో:** వాల్మీకుల చరిత్రను తిరిగరాసే విధంగా బోయలను ఎస్టీలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఇందుకు ప్రధాని మోడీ హోం మంత్రి అమిత్‌షా చొరవ చూపాలని వైసీపీ నేత అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్యలు విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఎంపి రంగయ్య లోక్ సభలో మాట్లాడుతూ.. కర్నాటకలో బోయలను ఎస్టీలుగా మార్చారని అదే తరహాలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కర్నాటకలో బోయలను ఎస్టీల్లోకి మార్చారని, ఆయా ఎస్టీ కుటుంబాలతో ఆంధ్రలోని ముఖ్యంగా అనంతపురం, కర్నూలును చెందిన వారు వివాహాలు చేసుకుంటున్నారని ఆయన గుర్తు చేశారు. భారతదేశంలో శ్రీరాముడికి గుడికట్టించి ఒక సమస్య పరిష్కరించారన్నారు. రాముడిని దేవుడిగా వ్యాప్తి చెందేందుకు వాల్మీకి మహర్షి రామాయణం రచించారన్నారు. అలాంటి వాల్మీకులు 150 సంవత్సరాలుగా అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. అనాగరికంగా ఆటవిక జాతుల్లా ఉన్నారని నేరాలు చేసే వారు, చేస్తున్న వారు వాల్మీకులే ఎక్కువగా ఉంటున్నట్లు పోలీసు రికార్డులు చెబుతున్నాయన్నారు. లాకప్‌డెత్ కేసులు, కోర్టులో శిక్షపడిన కేసులు తదితర వాటిని పరిశీలిస్తే.. వాల్మీకులే ఎక్కువగా ఉంటున్నారన్నారు. ఈ పరిస్థితి కర్నూలు, అనంతపురం జిల్లాల్లో ఎక్కువగా ఉందన్నారు. బ్రిటీష్ కాలంలోకానీ, పాలెగాళ్ల కాలంలోగానీ నక్సలైట్లలోనూ, ఫ్యాక్షనిజంలోనూ వాల్మీకులే అటు ఇటు నష్టపోతున్నారన్నారు. ఈ సమస్య పరిష్కారం కోసం వాల్మీకుల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు వాల్మీకులను ఎస్టీలుగా మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన విజ్ఞప్తి చేశారు. గిరిజనులకు ఏ మాత్రం నష్టం వాటిల్లకుండా బోయలను ఎస్టీలుగా మార్చాలని, ఎస్టీల రిజర్వేషన్ల శాతాన్ని పెంచాలని ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. భారతదేశం అభివృద్ధి పథంలో పయనిస్తోందని అందుకు ప్రపంచ దేశాలన్నీ ప్రధాని మోడీ వైపే చూస్తున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో వాల్మీకులను ఎస్టీలుగా చేర్చే సమస్య పరిష్కారం కోసం ప్రజలు మోదీవైపు చూస్తున్నారని ఎంపి రంగయ్య విజ్ఞప్తి చేశారు.

# విద్యలో ప్రపంచంతో పోటీ పడుతున్నాం : మంత్రి బొత్స



ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ తాడేపల్లిగూడెం క్యాంపస్‌లో కొత్త భవనాలను ప్రారంభిస్తున్న ఉన్నత విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి07,ప్రభాతవార్త:** మన పిల్లలు ప్రపంచ స్థాయి పోటీని తట్టుకునే విధంగా తీర్చిదిద్దేందుకు విద్యా వ్యవస్థను రూపకల్పన చేస్తున్నామని రాష్ట్ర ఉన్నత విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం లోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ క్యాంపస్‌లో నూతనంగా నిర్మించిన బి.ఫార్మసీ, మహిళల వసతి గృహం భవన సముదాయాలను మంగళవారం స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, దేవాదాయ,ధర్మాదాయ శాఖా మంత్రి కొట్టు సత్యనారాయణ, రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావులతో కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రసాదరాజు అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కి విద్య,వైద్యం,వ్యవసాయం ప్రాధాన్యత అంశాలని మంత్రి బొత్స పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక యూనివర్సిటీ నెలకొల్పి ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చారన్నారు. నేడు ఆయన తనయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి మరో అడుగు ముందుకు వేసి పాఠశాల స్థాయి నుంచి విద్యా రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చారన్నారు. మూడవ తరగతి నుంచి సబ్జెక్టు టీచర్ల విధానాన్ని ప్రవేశపెట్టారన్నారు. ధనికులు, పేదలు అనే తేడా లేకుండా వైకాపా ప్రభుత్వం అందరికీ సమాన విద్యా అవకాశాలు కల్పిస్తుందన్నారు. జాతీయ విద్యా విధానాన్ని అవలంబిస్తూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చిన దేశంలోనే ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని మంత్రి బొత్స తెలియజేశారు. చదువు పూర్తి చేసుకుని క్యాంపస్ నుంచి బయటకు వెళ్లగానే ఉద్యోగం వచ్చేలా జాబ్ ఓరియంటెడ్ కోర్సులను ఉన్నత విద్యలో ప్రవేశపెట్టామన్నారు. మన పిల్లలు ప్రపంచంతో పోటీ పడేలా విద్యా వ్యవస్థ రూపకల్పన చేస్తున్నామని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా వైకాపా ప్రభుత్వం విద్యా రంగానికి బడ్జెట్‌లో రూ.30 వేల కోట్లు కేటాయించిందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి జీవిత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. తాడేపల్లిగూడెం క్యాంపస్‌ను ప్రత్యేకంగా ఒక యూనివర్సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తామని ప్రకటించారు. స్థానిక శాసనసభ్యులు, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కోరిన విధంగా ఇక్కడ ఎం.సి.ఎ., ఎం.ఎస్.సి. డేటా సైన్స్ అండ్ బిజినెస్ అనలిటిక్స్, ఎం.ఫార్మసీ కోర్సులను నూతనంగా ప్రవేశపెడుతున్నట్లు ప్రకటించారు. అలాగే ఈ క్యాంపస్‌లో ఆట స్థలం అభివృద్ధికి తక్షణ చర్యలు తీసుకోవాలని వైస్ ఛాన్సలర్‌కు సూచించారు. తాడేపల్లిగూడెంలో మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు అంశాన్ని కూడా పరిశీలిస్తామని చెప్పారు. ఇంకా ఈ సభలో ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ, పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, వైస్ ఛాన్సలర్ ప్రసాదరాజు లు మాట్లాడారు. రిజిస్ట్రార్ అశోక్, ప్రిన్సిపాల్ రమేష్, జాయింట్ కలెక్టర్ జె.వి.మురళి, జిల్లా ఎస్.పి. రవిప్రకాష్ లు వేదికనలంకరించారు. ఉన్నత విద్యా శాఖ అధికారులు, యూనివర్సిటీ అధికారులు, విద్యార్థినీ, విద్యార్థులు, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మంత్రులను, జె.సి, ఎస్.పి.లను వైస్ ఛాన్సలర్ సత్కరించగా, వైస్ ఛాన్సలర్‌ను మంత్రులు చేతులు మీదుగా సత్కరించారు.

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు రూ.50 కోట్లు

**రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ పరిపాలన అధికారి రఘురామశర్మ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** బ్రాహ్మణ సంక్షమ పరిషత్తు పథకాల అమలు కోసం ప్రభుత్వం ఇప్పటి వరకు రూ.232 కోట్లు కేటాయించిందని బ్రాహ్మణ పరిషత్ పరిపాలన అధికారి రఘురామశర్మ అన్నారు. తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ వివిధ సంక్షేమ పథకాల కింద 7091 మంది లబ్ధిదా రులను గుర్తించి వారికి రూ.211 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగిందన్నారు.

## రామగిరి మండలం కలికివాండ్లపల్లి 1000 జామచెట్లకు నిప్పు పెట్టిన దుండగులు

**- మూడు లక్షల రూపాయల దాకా నష్టం**
**- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతు**

**అనంతపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త బ్యూరో** రామగిరి మండలం కలిగివాండ్లపల్లి గ్రామంలో ఓ రైతు పొలంలో దుండగులు దుశ్చర్యకు పాల్పడ్డారు. యువరైతు శెట్టిపల్లి రవీంద్రరెడ్డికి చెందిన సుమారు 1000 జామ చెట్లకు నిప్పు పెట్టారు. ఘటనా స్థలాన్ని పరిశీలిస్తే ఉద్దేశ పూర్వకంగానే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని తెలుస్తోంది. రవీంద్రారెడ్డి ఐదు ఎకరాల పొలంలో మూడేళ్ల కిందట 3000 జామ చెట్లను సాగు చేశాడు. డ్రిప్పు సౌకర్యం కల్పించాడు. జామచెట్లు ఆశాజనకంగా ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో సోమవారం సాయంత్రం తోటలోని గడ్డికి నిప్పు పెట్టారు. మంట తీవ్రతకు 1000 జామ చెట్లతోపాటు డ్రిప్ మొత్తం కాలి బూడిదైంది. సమాచారం అందుకున్న రైతు, గ్రామస్తులు అక్కడికి చేరుకునేలోపు మొత్తం కాలిపోయింది. దాదాపు 3 లక్షల రూపాయల వరకు నష్టం వాటిల్లిందని రైతు వాపోయారు. ప్రభుత్వం స్పందించే ఆదుకోవాలని కోరుతున్నాడు.

## తిరుపతి-గుంతకల్లు పాసింజర్ రైలు వేళల మార్పు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త** ప్రజల, ప్రయాణికుల సౌకర్యార్థం తిరుపతి-గుంతకల్లు మధ్య తిరిగే నెంబర్ 07565 ప్రత్యేక పాసింజర్ రైలు వేళలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మార్చాలని పేర్కొంటూ తిరుపతి పార్లమెంట్ సభ్యుడు మద్దిల గురుమూర్తి చేసిన విజ్ఞప్తిని దృష్టిలో ఉంచుకుని ఈ రైలు వేళలను ఈ నెల 21 నుంచి సవరిస్తూ రైల్ల జోనల్ నిర్వహణ విభాగం సంబంధిత ఉన్నతాధికారులు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి నుంచి గుంతకల్లు వెళ్లే నెంబర్ 07656 ప్రత్యేక పాసింజర్ రైలు ఈ నెల 21 నుంచి ప్రతి రోజూ 8:10 గంటలకు తిరుపతి నుంచి బయల్దేరి తిరుపతి పడమర 08:14/15, చంద్రగిరి 8:25/26, కోటల 08:30/31, పానపాకం 8:43/44, పాకాల 08:53/55, దామళచెరువు 9:04/05, మంగళంపేట 9:11/12, పులిచెర్ల 9:24/25, పీలేరు 9:34/35, కలికిరి 9:48/49, వాయల్పాడు 10:01/02, మదనపల్లె 10:14/15, కురబలకోట 10:23/24, మొలకల చెరువు 10:43/44, తనకల్లు 10:53/54, నల్లచెరువు ఈస్ట్ 10:59/11:00, నల్లచెరువు 11:05/06, కదిరి 11:26/27, కాలసముద్రం 11:40/41, మలకవేముల 11:47/48, ముదిగుబ్బ 11:55/56, చెన్నేకొత్తపల్లి 12:19/20, ధర్మవరం మధ్యాహ్నం 01:18/20, చిగిచెర్ల 01:33/34, జంగాలపల్లి 1:42/43, ప్రసన్నాయనపల్లి 1:51/52, అనంతపురం 01:58/02:00, తాటిచెర్ల 2:07/08, గార్లదిన్నె 02:16/17, కల్లూరు 02:27/28, ఖాదర్‌పేట 02:37/38, ఇమాంపురం 02:42/43, వెంకటంపల్లె 02:49/50, గూళ్యపాళెం 02:59/3:00, హనుమాన్ స్టేషన్ 03:06/07, గుంతకల్లుకు సాయంత్రం 5:00 గంటలకు చేరుకుంటుంది.



స్విమ్మర్ యన్నాకుల ఉషారాణి రాంబాబులను అభినందిస్తూ సన్మానిస్తున్న వాసవి వనితా క్లబ్, వాసవి నందనవనం క్లబ్ ప్రతినిధులు

## జాతీయస్థాయి ఈత పోటీల్లో మూడు పతకాలు సాధించిన ఉషారాణి రాంబాబు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట డ్రీమర్స్ స్విమ్మర్స్ అసోసియేషన్ స్విమ్మర్ యన్నాకుల ఉషారాణిరాంబాబు హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన 5వ మాస్టర్స్ ప్రీమియర్ లీగ్ ఈతల పోటీల్లో రెండు స్వర్ణం, ఒక రజిత పతకాలను సాధించటంపట్ల అభినందిస్తూ వాసవి వనితా క్లబ్, వాసవి నందనవనం క్లబ్ ప్రతినిధులు మంగళవారం జగ్గయ్యపేటలో ఘనంగా సన్మానించారు. డ్రీమర్స్ స్విమ్మర్స్ కోచ్ దంపతులు పొట్టాబత్తిన పాండురంగారావు-లక్ష్మిలను సభ్యులు అభినందించారు. గృహిణిగా కర్తవ్యాలను నిర్వర్తిస్తూ, ఈత శిక్షణ పొందటంతోపాటు జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని మూడు విభాగాల్లో రెండు స్వర్ణం పతకాలు, ఒక రజిత పతకం సాధించటం ప్రశంశనీయమని కీర్తిస్తూ ఉషారాణి, రాంబాబు దంపతులను పూలమాలలు, శాలువ, జ్ఞాపికలతో సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నోముల స్వప్న, క్లబ్స్ ప్రతినిధులు అలేఖ్య, నాగార్జున, రాయపూడి కోటేశ్వరి, కురివెళ్ళ నాగమణి, టి లక్ష్మి, చిట్టూరి ప్రమీల, మధు భారతి, రాయపూడి మాధవి, తుమ్మలపొడి సుష్మ, అరుణకుమారి, చెక్కా లక్ష్మీ ప్రియాంక, శ్వేతలు పాల్గొన్నారు.

# శివయ్య దర్శనం కోసం అడ్డదారులు

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనం కోసం దేశ నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం అధికారులు అందించిన సమాచారం మేరకు 25 వేల మంది దర్శనం చేసుకున్నట్లు సమాచారం అలాగే రాహుకేతుదోష నివారణ పూజలు 4వేలు జరిగాయి. అధికారులు, ధర్మకర్తల మండలి, అధికారులు శివరాత్రి ఏర్పాట్లు, సమీక్షా సమావేశంలో తలమునలకలు కాగా దళారులు, అడ్డదారి దర్శనాలతో సామాన్య భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. అంతేకాక స్వామిగర్భాలయంలో కొందరు దళారులు తమ హవా నడపగా సామాన్య భక్తులు భోళాశంకరుని కనురెప్పపాటు దర్శనం కోసం తిప్పలు పడ్డారు. అయినా పట్టించుకునే దిక్కులేదు. మంగళవారం అధికారులు అందించిన సమాచారం మేరకు 25 వేలమంది దర్శనం చేసుకున్నట్లు అలాగే నాలుగువేల మంది రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకోగా రికార్డు స్థాయిలో 45 మహాన్యాసపూర్వక ఏకాదశ పూజలు జరిపించుకున్నట్లు ప్రకటించారు. శివయ్యకు ఎనలేని కానుకల్ని అందిస్తున్నారు. అయితే ఇక్కడ దేవాలయం మీద ఆధారపడి జీవిస్తున్న వారు వచ్చిన భక్తుల్ని నిలువదోపిడికి గురి చేస్తూ భక్తిభావంతో వచ్చిన వారు ఎందుకొచ్చామా? అని నొచ్చుకుంటున్నారు. ఇక ఇక్కడ పూజల్లో వచ్చిన సంభావనలను పంచుకోవటానికి పని చేస్తున్న వారు పడుతున్న గొడవలు పరిశీలకులను ఆశ్చర్యపరుస్తున్నాయి.

**ఎవరైనా విఐపినే రాజమార్గంలో దర్శనాలే:కొత్త నిబంధనలు గాలికి . . .**



శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఇటీవల కాలంలో దళారుల దందా పెరిగింది. ఉద్యోగులుకాని వారు. ఎలాంటి సంబంధం లేని వారి పెత్తనం పెచ్చుపెరిగింది. ఇక్కడ దళారుల పరిస్థితి ఎలా మారిందంటే భక్తి భావంతో వచ్చిన భక్తులు గంటల తరబడి క్యూలైన్లలో భోళాశంకరుని దర్శనం కోసం నిరీక్షిస్తుంటే కాసులు వసూలు చేసుకునే వారు 'రాజమార్గం' గుండా తాము వ్యాపార లావాదేవిలు చేసుకున్న వారు' విఐపి' అంటూ తీసుకెళుతుంటే పట్టించుకునే దిక్కులేదు. అయితే దేవాదాయశాఖకొత్తగా నిబంధనలు రూపొందించి అమలుకుఆదేశించింది. దాంతో ఇక్కడి దళారుల పరిస్థితి కుడితిలో పడ్డ బల్లి వలే మారింది. విఐపిలతో వచ్చే వారు కూడా టిక్కెట్లు కొనాలనే నిబందనలతో గందరగోళంగా మారింది. ఈ నిబంధనలు రికార్డులకే పరిమితమైంది. ఎవరైనా ప్రశ్నిస్తే ఏ రాజకీయ నాయకుని వత్తిడిని ఎదుర్కొవాల్సి వస్తుందో అని భయపడుతున్నారు. దేవాదాయ శాఖ ఉత్తర్వులు ఇచ్చినా సిబ్బందిలో ధైర్యం చాలటం లేదు. ఇక భక్తుల మొర ముక్కంటీశునికే ఎరుక. సాక్షాత్తు పిఆర్ఓ కార్యాలయం వద్దనే దళారులు తిష్ట వేసి 'సుదర్శనం సత్వర దర్శనం అంటూ' పార్టీలను ఫిక్స్ చేసుకొని రేటు ఖరారు చేసుకుంటున్నారు. ఇక తమదైన శైలిలో దర్శనం చేయించుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. గతంలో పిఆర్ఓ వ్యవస్థ ఉండేది. నేడు ఆలయం అంతా పిఆర్ఓలే. విఐపిలే. శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తులు ప్రశాంతంగా ఇక దర్శనాలు చేసుకుంటారా? అనేది ప్రశ్నార్థకంగా మారింది.

# అద్దంకి ప్రాంతంలో అక్రమంగా మద్యం వ్యాపారం

**- బాపట్ల, అద్దంకి ప్రాంత ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారుల అలక్ష్యంపై పలు విమర్శలు**
**- మొక్కుబడిగా జిల్లా అధికారుల దాడులు**



**అద్దంకి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** అద్దంకి ప్రాంతంలో గోవా నుండి తెచ్చిన అక్రమ మద్యం రెండు నెలలుగా కుప్పలు తెప్పలుగా బయటపడుతుంది. అది కూడ ఉమ్మడి గుంటూరు జిల్లా ఎక్స్‌యిజ్ ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారుల దాడులలో బయట పడటం విశేషం. అంటే కొత్తగా ఏర్పడిన బాపట్ల జిల్లాలోని ఎక్స్‌యిజ్ ఉన్నతాధికారులు గాని, అద్దంకి ప్రాంతంలోని ఎక్స్‌యిజ్ అధికారులు గాని పట్టీనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. గోవాకు చెందిన ఈ అక్రమ మద్యం మూలాలు గుంటూరు జిల్లాలలోని మంగళగిరి ప్రాంతాలలో వుండటం, అందుకు ఆ ప్రాంతంలో వారు అద్దంకి ప్రాంతానికి చెందిన వారికి చేర్చడం గత రెండు నెలలుగా నిరాటంకంగా జరుగుతుంది అనేది స్పష్టం అవుతుంది. నెల రోజుల ముందు నరసరావుపేట ఈఎస్ ఆధ్వర్యంలో కొరిశపాడు, అద్దంకి పట్టణంలోని పలు ప్రాంతాలలో ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు దాడులు చేసి అధిక మొత్తంలో గోవా మద్యం అక్రమ నిల్వలను కనుగొని వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఏకంగా కొరిశపాడు వద్ద ఆటోలో తరలిస్తున్న మద్యాన్ని వాహనంతో సహ స్వాధీనం చేసుకొని ఈఎస్ నరసరావుపేట తరలించారు. ఆనాటి దాడుల విషయంలో ఈఎస్ వినుకొండ ప్రాంతంలోని ఒక అక్రమ మద్యం వ్యాపారి నుండి వచ్చిన సమాచారంతో కొరిశపాడు, అద్దంకి పట్టణంలో దాడులు నిర్వహించారు. ఇది ఇలా వుండగా అదే ఉమ్మడి గుంటూరు జిల్లాకు చెందిన ఎన్‌ఫోర్స్ మెంటు అధికారులు సోమవారం అద్దంకి మండలంలోని తిమ్మాయిపాలెంలో 5లక్షల విలువ చేసే గోవా అక్రమ మద్యం నిల్వలను గుర్తించి, ఒకరిని అరెస్టు చేసి, మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. దీనికి సంబంధించిన సమాచారం కూడ గుంటూరు ప్రాంతంలోని వారి నుండి ఎన్‌ఫోర్స్‌మెంటు రావడం విశేషం. అంటే అద్దంకి ప్రాంతంలో అక్రమ మద్యం నిల్వలు, అమ్మాకాలు విషయం ఇటు అద్దంకి ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులకు గాని, అటు జిల్లా కేంద్రమైన బాపట్లలోని ఉన్నతాధికారులకుగాని, తెలియకపోవడంపై పలు విమర్శలు వెల్లువెత్తున్నాయి. అద్దంకి పట్టణంతోపాటు తిమ్మాయిపాలెం, కొరిశపాడులలో గుంటూరు జిల్లా అధికారులు వచ్చి, గోవాకు చెందిన అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుంటే స్థానిక జిల్లాకు చెందిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు రాక తప్పదు. అద్దంకి ప్రాంతంలో రాష్ట్ర, అంతరాష్ట్ర, రహదారుల ఇరువైపులా పెద్ద ఎత్తున రెస్టారెంట్‌లను, ఖాక హోటళ్లను నిర్వహిస్తున్నారు. అద్దంకి పట్టణంలోని దర్శిరోడ్డు, తదితర ప్రాంతాలలో నిర్వహిస్తున్న చిన్న చిన్న ఖాకా హోటళ్లలో కూడ గోవా నుండి తెచ్చిన అక్రమ మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇప్పటికైనా స్థానిక జిల్లా అధికారులు అద్దంకి ప్రాంత ఎన్‌ఫోర్స్‌మెంటు అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, గోవా నుండి తెస్తున్న అక్రమ మద్యం తరలింపుపై అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టాల్సిన అవశ్యకత ఎంతైనా వుంది. ఇది ఇలా వుండగా మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంటు ఉన్నతాధికారులు మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించినుట్ల సమాచారం.

# జ్యుడీషియల్ విచారణకు హాజరైన టిడిపి నేతలు

**కందుకూరు,ఫిబ్రవరి7,ప్రభాతవార్త** గత ఏడాది డిశంబర్ 28న శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కందుకూరులో టిడిపి కార్యక్రమంలో జరిగిన తొక్కిసలాటకు సంబంధించి మంగళవారం విజయవాడలో ఏకసభ్య కమీషన్ విచారణ చేపట్టింది. ఈ విచారణకు టిడిపి నేతలు ఇంటూరి నాగేశ్వరరావు, ఇంటూరి రాజేష్‌లు ఏకసభ్య కమీషన్ ఛైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ శేషశయనారెడ్డి ముందు హాజరైయ్యారు. కమీషన్ అడిగిన ప్రశ్నలకు వారు జవాబిచ్చారు. టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు డిశంబర్ 28న ఇదేంఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమంపై కందుకూరు వచ్చారు. భారీ ర్యాలీ నిర్వ హించారు. ఆ సభకు వేలాది మంది ప్రజలు, కార్యకర్తలు తరలిరాగా తొక్కిసలాట జరిగి 8మంది టిడిపి కార్యకర్తలు మృతిచెందిన సంఘటన విధితమే. ఈ సంఘటన దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దీనిని ఆసరగా తీసు కుని ప్రభుత్వం జివో నెం1 ని కూడా తెచ్చింది. అయితే ప్రభుత్వం జ్యుడిషియల్ విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. ఇప్పటికే జస్టిస్ శేషశయనారెడ్డి కందుకూరు వచ్చి విచారణ చేశారు. ఘటన గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా కమీషన్ నేతృత్వంలో తెలుగుదేశం నేతలకు నోటీసులు జారీ చేశారు. ఫిబ్రవరి 7న కమీషన్ ముందుకు హాజరు కావాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్య క్షులు ఇంటూరి రాజేష్‌కు వర్తమానం పంపారు. దీంతో వారు కమీషన్ ముందు హాజరైయ్యారు. వారిని రెండు గంటల పాటు విచారించారు. అనుమతి తీసుకున్న దానికంటే ఎక్కువ ఫ్లెక్సీలు ఎందుకు కట్టారని కమీషన్ ఛైర్మన్ వారు ఇరువురిని ప్రశ్నించినట్లు సమాచారం. ఇవేకాక పలు అంశాలను కమీషన్ అడిగి తెలుసుకున్నారు. మళ్లీ ఫిబ్రవ రి 15వ తేదీన విచారణకు రావాల్సిందిగా టిడిపి సభ్యులను ఏకసభ్య కమీషన్ ఆదేశించింది. ఈ రెండు గంటల పాటు జరిగిన విచారణలో క్షేత్రస్థాయిలో కమీషన్ సేకరించిన వివరాలపై టిడిపి నేతలను వివరాలు అడిగారు. ఆ వివరాలు మీదగ్గర ఉన్నాయి అంటూ కమీషన్ ప్రశ్నించినట్లు సమాచారం. తమ దగ్గర సమాచారం లేదని, కొంత సమయం కావాలని టిడిపి నేతలు కమీషన్‌ను అభ్యర్తించారు. దీంతో 15వ తేదీ వరకు గడువు ఇచ్చారు. కాగా కమీషన్ కందుకూరులో పర్యటించినప్పుడు రకరకాల అభిప్రాయాలు వ్యక్తం చేయడం జరిగింది. అధికారులు ఒక విధంగా, ప్రజలు మరో విధంగా, మృతుల కుటుంబీకులు మరో విధంగా అభిప్రాయాలు వ్యక్తపరచడం జరిగింది.

కమీషన్ ఛైర్మన్ జస్టిస్ శేషశయనారెడ్డి అందరి అభిప్రాయాలు పరిగణలోకి తీసుకుని తుది నివేదికను తయారు చేయడానికి టిడిపి నేతలకు కూడా పిలిపించి మాట్లాడారు. మరోసారి వారు విచారణకు హాజరై అభిప్రాయాలు వెల్లడించిన తర్వాత నివేదికను తయారు చేసి రాష్ట్రప్రభుత్వానికి అందజేయాల్సి ఉంటుంది. కాగా ఇదే తెలుగు దేశం నేతలపై సంఘటన జరిగిన వారం రోజుల తర్వాత కేసు నమోదు చేశారు. కోర్టు కూడా వారికి బెయిల్ మంజూరు చేయడం జరిగింది. మరోవైపు పోలీసులు విచారణ కొనసాగిస్తూ ఉండటం గమన్హారం.

# చంద్రబాబుతో కలిసి వస్తే బహిరంగ చర్చకు సిద్ధమే

**ఎప్పుడు ఎక్కడికి రావాలో మీరే నిర్ణయించండి**
**దళితులపై దాడుల నుంచి దళిత సంక్షేమం వరకు చర్చిద్దాం**
**నారా లోకేష్ సవాల్‌పై స్పందించిన మంత్రి మేరుగు నాగార్జున**

**సచివాలయం, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** రాష్ట్ర సచివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాగార్జున నారా లోకేష్‌పై నిప్పులు చెరిగారు. రాష్ట్ర మంత్రిగా ఉన్న తనను చర్చకు రావాలని సవాల్ చేయడానికి లోకేష్‌కు ఉన్న అర్హత ఏమిటని ప్రశ్నించారు. ఏనాడు కూడా ప్రజలతో కనీసం వార్డు మెంబర్‌గా కూడా ఎన్నుకోబడని వ్యక్తి, మంగళగిరిలో ఓడిపోయిన సన్నాసి, చేతకాని దద్దమ్మ అని దుయ్యబట్టారు. ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలనుకుంటారా అన్న మీ బాబు, కొడుకుగా పుట్టి దళితుల గురించి మాట్లాడే అర్హత మీకు ఎక్కడిది అని నిలదీసారు. ఒక గిరిజన పోలీస్ అధికారిని నిందిస్తే ఎస్సీ, ఎస్టీ అట్రోసిటీ చట్టం కింద కేసు పెట్టరా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను చంద్రబాబు నాశనం చేశారని, సబ్ ప్లాన్ నిధులతో పొలంబడి, చంద్రన్న రైతు క్షేత్రాలు, డ్వాక్రా మహిళలకు శానిటరీ నాప్‌కిన్లు, చంద్రన్న పెళ్లి కానుక, మా ఇంటి మహాలక్ష్మి లాంటి పథకాలను అమలు చేశారని ఇవన్నీ ఏ దళితుల కోసం చేశారని నాగార్జున నిలదీసారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ గడువు ముగిసిపోగా దాని స్థానంలో ఎస్సీ ఎస్టీ కాంపోనెంట్ పేరుతో దళితులకు జనాభా ప్రాతిపదికన రావాల్సిన నిధుల కంటే ఎక్కువ నిధులనే ఖర్చు చేయడం జరిగిందన్నారు. చంద్రబాబు ఆయన ఐదేళ్ల కాలంలో రూ.46,117 కోట్లు ఖర్చు చేస్తే మూడున్నరేళ్ల కాలంలో తమ ప్రభుత్వం రూ.74,013 కోట్లు ఖర్చు పెట్టిందని వివరించారు. అమరావతి పేరుతో దళితుల భూములను కొల్లగొట్టారని.. దళిత జాతికి అక్కడ చోటు లేదని సామిజిక నిషేధశం విధించారని.. అలాంటి చంద్రబాబును నమ్మితే తమ జాతిని మళ్లీ పాత కాలంలో మాదిరిగా ఊరు అవతలికి తరిమేస్తారని అందుకే దళిత జాతి చంద్రబాబును ఎన్నటికీ నమ్మదన్నారు. దళితుల కోసం ఎవరేం చేశారో తనతో చర్చకు రావాలని లోకేష్ చేసిన సవాల్‌ను స్వీకరించిన నాగార్జున ఈ చర్చకు లోకేష్ తన తండ్రి చంద్రబాబుతో రావాలని షరతు విధించారు.



# ఆలయ నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారం



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 7, ప్రభాతువార్త" :** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో మంగళవారం 15 మందిని పాలక మండలి సభ్యులుగాను, ఆలయ ప్రధాన అర్చకుల వారు -1 మొత్తం 16 మంది సభ్యులతో ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం నిర్వహించడమైనది. వారిలో కర్నాటి రాంబాబు, కేసరి నాగమణి, కట్టా సత్తయ్య, బుద్దా రాంబాబు, దేవిశెట్టి బాలకృష్ణ, చింతా సింహాచలం, బచ్చు మాధవీకృష్ణ, అనుమోలు ఉదయలక్ష్మి, నిడమానూరి కళ్యాణి, నంబూరి రవి, చింకా శ్రీనివాసరావు, కొలుకులూరి రామ సీత, మారం వెంకటేశ్వరరావు, అల్లూరి కృష్ణవేణి, తొట్టడి వేదకుమారి, ఎక్-అఫీషియో సభ్యులుగా ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ రుహుల్లా, విజయవాడ నగర్ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఆలయ మాజీ చైర్మన్ పైలా సోమినాయుడు, ఏపిఐఐసి ఛైర్మన్ పుణ్యశీల, దేవినేని అవినాష్ తదితరులు పాల్గొన్నారు. ముందుగా వేద పండితులు ప్రమాణ స్వీకార కర్తలకు వేదాశీర్వచనం అందచేసి ప్రమాణ స్వీకారం జరిపించడమైనది. ఈ ప్రమాణ స్వీకారమునకు కొలుకులూరి రామ సీత పాల్గొనలేదు. ప్రమాణ స్వీకారం అనంతరం పాలక మండలి సభ్యులు కేసరి నాగమణి, చింతా సింహాచలం'లు పాలకమండలి ఛైర్మన్‌గా కర్నాటి రాంబాబును ప్రతిపాదించగా శేష సభ్యులు ఏకగ్రీవముగా బలపరచి ఛైర్మన్‌గా ఎంపిక చేసుకోవడమైనది.

# బిజెపి వల్లే దేశాభివృద్ధి: రాష్ట్ర అధ్యక్షుడు సోమువీర్రాజు

**పత్తికొండ,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:** దేశం అభివృద్ధి చెందాలంటే అది ఒక్క బీజేపీ పార్టీతోనే సాధ్యమని బీజేపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు సోమువీర్రాజు అన్నారు. మంగళవారం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పార్టీ బలోపేతం చేస్తున్నమన్నారు. వచ్చే 2024ఎన్నికల్లో లో బీజేపీ-జనసేన అధికారం చేపడుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని సంక్షేమ పథకాలకు నిధులు కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని కాని రాష్ట్ర ప్రభుత్వం తామే నిధులు ఇస్తున్నట్లు చెప్పుకుంటున్నారని ఆయన ఎద్దేవా చేశారు. పేదలకు కేంద్ర ప్రభుత్వం గరీబ్‌యోజన కింద అందిస్తున్న బియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు. కొన్ని జిల్లాల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బియ్యాన్ని పంపిణీ చేయకుండా ప్రభుత్వంలోని కొంత మంది పెద్దలు అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నరన్నారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నిధులు ఇస్తే ఆ నిధులను ఇతర పథకాలకు వాడుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బీజేపీ ప్రభుత్వంతోనే ప్రాజెక్టుల నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. ముఖ్యమంత్రి పరిపాలన చేయలేక కేంద్రప్రభుత్వ సంక్షేమ పథకాల నిధులతో నవరత్నాల పథకాలకు మళ్లిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇలాంటి ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో ప్రజలే గుణపాఠం చెబుతారన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో రోడ్లు కూడా ఈ ప్రభుత్వం వేయలేకపోతుందని రా ష్ట్ర రహదారులన్ని గుంతలమయంగా ఉన్నాయని వీటి స్థానంలో కొత్త రోడ్లు వేయలేకపోతుందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేకపోయిందని కేంద్ర ప్రభుత్వం గ్రామ



పంచాయతీలకు ఇచ్చిన నిధులను విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలకు వాడుకుంటుందని దీంతో గ్రామ పంచాయతీల్లో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారిందన్నారు. పశ్చిమ రాయలసీమ పట్టభద్రులు బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్ర తరుపున పత్తికొండ పట్టణంలో సోమువీర్రాజు ప్రచారం నిర్వహించారు. అనంతరం కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు సి.సి.రంగన్న ఇంటిలో సోమువీర్రాజు అల్పాహారం అనంతరం చాకలి వీధిలో ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి రాఘవేంద్రకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పత్తికొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఈడిగ రంగగౌడ్, బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు మల్లికారు ్జన, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, శంకరయ్య, నరేష్, కర్ణం చంద్ర, నాగరాజు, లక్ష్మణస్వామి, రామాంజ నేయులు తదితరులు పాల్గొన్నారు.

# భయం అంటే ఏమిటో చూపిస్తా!

## ఒక్క ఛాన్స్ ఇవ్వడంతో రాష్ట్రం సర్వనాశనం - మోసానికే మానవరూపం సిఎం వైఎస్ జగన్

## రాయలసీమకు పట్టిన శని - డ్రగ్స్, గంజాయి, మైన్స్ దోపిడి, అప్పుల్లో రాష్ట్రం నెం.1

## సిఎం వైఎస్ జగన్‌పై టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఫైర్

**చిత్తూరు, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** ప్రస్తుత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి 2024 ఎన్నికల అనంతరం భయం ఏమిటో తాను చూపిస్తానని జాతీయ తెలుగుదేశం ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. తనపై ప్రభుత్వం ఎన్ని కేసులు పెట్టినా సహిస్తానని తమ పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఎవరిని వదలి పెట్టనని హెచ్చరించారు. చిత్తూరు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయ ఆవరణలోని ఓ ప్రైవేటు స్థలంలో మంగళవారం జరిగిన బహిరంగ సభలో నారా లోకేష్ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. తమ కార్యకర్తలు తప్పు చేయకపోయినా వారిపై పోలీసులు హత్యాయత్నం కేసులు నమోదు చేస్తున్నారని, అన్ని కేసులపై తాము జ్యుడిషియన్ విచారణ కోరుతున్నామని, తప్పు చేసిన వారిపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఒక్క ఛాన్స్ ఇవ్వాలని అడిగి సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి గత మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రం సర్వనాశనం చేశారన్నారు. సిఎం వైఎస్ జగన్ మోసానికికే మానవ రూపం అని ఎద్దేవా చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని సిఎం వైఎస్ అమలు చేయలేదన్నారు. ప్రతి ఏడాది డిఎస్సీ, 2.30 లక్షల పెండింగ్ పోస్టుల భర్తీ, జాబ్ క్యాలెండర్ మేరకు ఉద్యోగ నియామకాలు అంటూ సోది చెప్పిన సిఎం అధికారంలోకి వచ్చి వీటిలో ఏ ఒక్కటి చేపట్టలేదని ఆరోపించారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదాను సిఎం వైఎస్ జగన్ సొంత కేసుల కోసం ఢిల్లీలో తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. అలాగే కడప ఉక్కు కార్మాగారం ప్రారంభించకుండా యువతను మోసం చేశారన్నారు. అధికారంలోకి వస్తే సంపూర్ణ మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చిన సిఎం మద్యం తయారీ నుండి విక్రయాల వరకు బినామీలు పెట్టి కోట్ల రూపాయలు దండుకొంటున్నారని ఆరోపించారు. తాను అధికారంలోకి వస్తే పెంచుకొంటూ పోతానని చెప్పిన సిఎం వైఎస్ జగన్ పెట్రోల్, డిజీల్, గ్యాస్, కరెంటు, చెత్తపై పన్ను, ఇంటి పన్నులు పెంచి ప్రజల నడ్డి విరిచారన్నారు.

సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాయలసీమకు పట్టిన శని అని ఆయన ఆరోపించారు. రాయలసీమకు సిఎం వైస్ జగన్ తీరని అన్యాయం చేశారన్నారు. గత మూడున్నర సంవత్సరాలుగా ఒక్క సాగు, తాగునీటి ప్రాజెక్టును రాయలసీమలో చేపట్టలేదన్నారు. హంద్రీ-నీవా పనులను నిలిపివేశారన్నారు. 20 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఆదుకొనే అమర్‌రాజా ఫ్యాక్టరీ ఇతర రాష్ట్రానికి తరలించేలా చేశారన్నారు. ప్రస్తుతం వైనాట్ 175 అని అంటున్న సిఎం వైఎస్ జగన్ వైనాట్ స్పెషల్ స్టేటస్, వైనాట్ పోలవరం, వైనాట్ కడప స్టీల్



ప్లాంట్, వైనాట్ సిపిఎస్ రద్దు చేయకూడదని ఆయన ప్రశ్నించారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఇంట్లో కూర్చొని కలలు కనడం కాదని ప్రజల్లోకి వస్తే బాధ తెలుస్తుందన్నారు. సిఎం వైఎస్ జగన్ పాలనలో డ్రగ్స్, గంజాయి, గనుల దోపిడి, అప్పుల్లో నెంబర్ వన్‌గా నిలిచిందన్నారు.

ఇప్పటికీ పలుమార్లు ఢిల్లీ వెళ్ళిన సిఎం వైఎస్ జగన్ అక్కడ రాష్ట్రం గురించి ఎవరికి ఏమి చెప్పారనే విషయం ఇప్పటి వరకు ఎవరికి చెప్పలేదన్నారు. ఢిల్లీలో రాష్ట్ర ప్రయోజనాలను ప్రక్కన పెట్టి తనపై వున్న కేసులను మాఫీ చేయాలని కేంద్ర పెద్దలతో మంతనాలు చేసి వస్తారన్నారు. గతంలో సిఎంగా వున్న చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమంగా చేపట్టారని, 6 లక్షల ఉద్యోగాలు కల్పించారని, మహిళలకు పసుపు కుంకుమ పేరిట 20 వేల కోట్ల రూపాయలు, వృద్ధులకు పెన్షన్ 2 వేల రూపాయలకు పెంచారని, ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చారని, ప్రతి నెలా ఒకటవ తేదీ ఉద్యోగులకు జీతాలు క్రమం తప్పకుండా ఇచ్చేవారన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు అనేది ఒక బ్రాండ్ అని వైఎస్ జగన్ అంటే జైలు అన్నారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి అమరనాధరెడ్డి, ఎమ్మెల్సీ బిఎన్.రాజసింహులు, మాజీ మేయర్ కఠారి హేమలత తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రణాళికల్లో వాగ్దానాలను అమలు చేయమని రాజకీయపార్టీలను ఆదేశించలేము

## - కాపు రిజర్వేషనుల్లో అంశంలో వెల్లడించిన హైకోర్టు

**విజయవాడ,ఫిబ్రవరి7,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రణాళికల్లో ప్రకటించిన.చేసిన వాగ్దానాలను అమలు చేయాలని తాము ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేమని ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. కాపులకు 5శాతం రిజర్వేషన్లు ఇస్తామంటూ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న అధికార పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసాక,ఆ దిశలో స్పందించడం లేదని కాపు సంక్షేమ సంఘం నాయకులు చేగోండి హరిరామ జోగయ్య ఏపీ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో వైఎస్ జగన్మోహనరెడ్డిని బాధ్యుడిగా పేర్కొంటూ ఆయనను వ్యక్తిగత హోదాలో ప్రతివాదిగా చేర్చడంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది. ఆయన పేరును తొలిగించాలని ఫిర్యాదిదారున్ని ఆదేశించింది. అందుకు ఆయన తరపు న్యాయవాది పోలిశెట్టి రాధాకృష్ణ అంగీకరించడంతో ఈ వ్యాఖ్యానికి నెంబరును కేటాయించాలని రిజిస్ట్రీని హైకోర్టు ఆదేశించింది.

# గూడెంలో మహిళా ఇంజినీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలి

## డిప్యూటీ సిఎం కొట్టు సత్యనారాయణ

**తాడేపల్లిగూడెం,ఫిబ్రవరి07,ప్రభాతవార్త** పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఉన్నత విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణను స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ కోరారు. ఆదికవి నన్నయ్య యూనివర్శిటీ క్యాంపస్‌లో నూతనంగా నిర్మించిన భి.ఫార్మసీ, మహిళల వసతి గృహ సముదాయ భవనాలను మంగళవారం పౌర సరఫరాల శాఖా మంత్రి కారుమూరి నాగేశ్వరరావుతో కలిసి మంత్రులు బొత్స, కొట్టు లు ప్రారంభించారు. అనంతరం వైస్ ఛాన్సలర్ ప్రసాదరాజు అధ్యక్షతన జరిగిన సభలో మంత్రి కొట్టు మాట్లాడుతూ వ్యాపారపరంగా రాష్ట్ర ఖ్యాతి నార్జించిన తాడేపల్లిగూడెం విద్యాపరంగా వెనుకబడి ఉండేదని, అలాంటిది తాను 2004లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక విద్యాపరంగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. 2004 జూలై 11న ఆనాటి ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి రాజీవ్ పల్లెబాటకు ఇక్కడకు వచ్చినపుడు ఈ క్యాంపస్‌కు శంకుస్థాపన చేసారని గుర్తు చేసారు. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు దీనిని పూర్తిగా నిర్లక్ష్యం చేసాయని, ఒకానొక దశలో రాజమండ్రి తరలించేందుకు కూడా కుట్ర పన్నాయన్నారు. తిరిగి తాను 2019 లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలిచాక క్యాంపస్‌కు వైభవం తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకున్నానని చెప్పారు. ఇందులో భాగంగానే అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇపుడు కొత్తగా బి.ఫార్మసీ, మహిళల వసతి గృహ భవన సముదాయాలను నిర్మించామని చెప్పారు. దీనికంటే వెనకాల ప్రారంభించిన విజయనగరం క్యాంపస్‌కు పూర్తి స్థాయిలో క్యాడర్ స్ట్రెంత్‌ను ఇచ్చి ఉద్యోగులను నియమించారని, కాని ఇక్కడ మాత్రం నేటికీ అడ్‌హాక్ పద్ధతిలోనే సిబ్బంది కొనసాగడం చాలా అభ్యంతకరమన్నారు. కాబట్టి తక్షణమే ఇక్కడ కూడా క్యాడర్ స్ట్రెంత్‌ను ఇచ్చి పూర్తిస్థాయిలో ఉద్యోగులను నియమించాలని మంత్రి కొట్టు కోరారు. రూ.150 కోట్లు విలువైన భూములను యూనివర్శిటీ క్యాంపస్ కోసం ఇవ్వడం జరిగిందన్నారు. గత విద్యా శాఖా మంత్రి ఆదిమూలపు సురేష్ ఈ క్యాంపస్ అబివృద్ధికి ఎంతో సహకరించారని చెప్పారు. ప్రస్తుత ఉన్నత విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ కూడా ఈ క్యాంపస్ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని ఆయన కోరారు.

# జెఇఇ మెయిన్-2023(సెషన్-1)లో చరిత్ర సృష్టించిన నారాయణ!

## 100 పర్సంటైల్ సాధించిన విద్యార్థి విశ్వజిత్

## 285 ఆపైన సాధించిన ఆ విద్యాసంస్థ విద్యార్థులు ఐదుగురు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఫిబ్రవరి 7:** జెఈఈ-మెయిన్



2023 జనవరిలో నిర్వహించిన తొలి విడత ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ వెల్లడించింది. 300 మార్కులకు గాను 285 మార్కులతో నారాయణ విద్యార్థి ఎన్.కె.విశ్వజిత్(అప్లికేషన్ నంబర్: 230310366546) 100 పర్సంటైల్‌తో నారాయణ విజయప్రస్థానాన్ని కొనసాగించగా, యు.హేమంత్‌రెడ్డి(అప్లికేషన్ నంబర్: 230310125263), బి.రుత్విక్(అప్లికేషన్ నంబర్:230310276153), జాయిల్ టెన్ని(అప్లికేషన్ నంబర్:230310413898), సాయిదుర్గారెడ్డి(అప్లికేషన్ నంబర్: 230 31027 3976) 285 పైన మార్కులు సాధించి రికార్డ్ సృష్టించారు. 17 మంది నారాయణ విద్యార్థులు 99.99 పర్సంటైల్ సాధించటం ఎంతో గర్వకారణమని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు డాక్టర్ పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ తెలియజేశారు. ఆలిండియా బాలికల విభాగంలో రామిరెడ్డి మేఘన(అప్లికేషన్ నంబర్: 230310174 215), పి.తేజశ్రీ(అప్లికేషన్ నంబర్:230310130947) ఇద్దరూ విద్యార్థినులు టాప్ 10లో స్థానం దక్కించుకున్నారు. ఈ సంవత్సరం ఎగ్జామ్ పేపర్ చాలా కష్టతరమైనప్పటికీ సబ్జెక్టుల వారీగా 72 మంది 100 పర్సంటైల్ సాధించినట్లు తెలిపారు.

వీరిలో ఎక్కువ మంది నారాయణ స్కూల్స్ విద్యార్థులు కావటం గమనార్హం. ఇలా ఎందరో విద్యార్థులు నారాయణలో చదివి తమ కలలను సాకారం చేసుకుంటున్నారని చెప్పారు.

యావత్ భారతదేశం నుంచి మరి ఏ ఇతర విద్యాసంస్థ ఈ అరుదైన ఘనతను సాధించలేరని నారాయణ విద్యాసంస్థల డైరెక్టర్లు తెలియజేశారు. ఆన్‌లైన్ ఎగ్జామ్స్ కోసం ప్రత్యేకంగా రూపుదిద్దిన ఎన్-లెర్న్ యాప్ ద్వారానే ఈ విజయం సాధ్యపడిందని వివరించారు.

# ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థుల విజయభేరి

**గుంటూరు విద్య, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :**
ఐఐటీ మెయిన్ ్స మొదటి ఫేస్ పరీక్షా ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు విజయభేరీ మోగించారని ఎస్ఆర్ విద్యాసంస్థల జోనల్ మేనేజర్ పూర్ణచంద్రరావు తమ హర్షాన్ని వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన



విలేకర్ల సమావేశంలో జోనల్ మేనేజర్ మాట్లాడుతూ షేక్ అబ్దుల్ సమీర్ 99.78శాతం, షేక్ ఆసీఫ్ 99.10శాతం సాధించారన్నారు. కేవలం గుంటూరు క్యాంపస్ నుండి 11మంది విద్యార్థులు 90శాతం పైన సాధించారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు. అనంతరం మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులకు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఇలాంటి ఘన విజయానికి కారణమైన విద్యార్థులను, సిబ్బందిని ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, సీఈవో సురేంద్రరెడ్డి, జీఎం రాజేంద్రప్రసాద్, జీఎం గోవర్ధనరెడ్డి అభినందించారు. సమావేశంలో డీన్ అప్పిరెడ్డి అసిస్టెన్స్ జోనల్ ఇన్‌చార్జ్ మహేంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ సురేష్, ఉదయ్‌కుమార్, పద్మాకర్, రమేష్, శశిధర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిఐఆర్‌పై బహిరంగ చర్చకు సిద్ధమా?

## మంత్రి కెటిఆర్‌కు బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు సవాల్

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభు త్వం ఐటిఐఆర్ ఇవ్వడం లేదంటూ విమర్శలు చేయ డం సరికాదంటూ దుబ్బాక బిజెపి ఎమ్మెల్యే రఘు నందన్‌రావు మండిపడ్డారు. మంగళవారం పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తన వంతుగా చేయాల్సిన పనులను చేయకుండా పదేపదే కేంద్రంపై ఆరోపణలు, విమర్శలు చేయడం పద్ధతి కాదని సూచించారు. ఐటిఐఆర్‌పై బహిరంగ చర్చకు రావాలంటూ మంత్రి కెటిఆర్‌కు సవాల్ విసిరారు. ఐటిఐ ఆర్‌పై కెసిఆర్ ప్రభుత్వం అబద్దాలు చెబు తుందన్నారు. ఐటిఐఆర్‌ను రెండు విడుతలుగా చేయాలని నాటి యుపిఎ ప్రభుత్వం నిర్ణయం తీసుందని గుర్తుచేశారు. ఐటిఐఆర్ కోసం కేంద్రం విడుదల చేసిన నిధులను ప్రాజెక్టు కోసం ఖర్చుచేయలేదన్నారు.

ఐటిఐఆర్ ప్రాజెక్టు మొదటి దశ కోసం కేంద్ర ప్రభుత్వం 2015లోనే రూ.85కోట్లు ఖర్చుచేసిందని అయినా ఫలితం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోడిపై పద్ధతి ప్రకారం దాడి చేస్తుందన్నారు. ఐటిఐఆర్‌పై బిఆర్ఎస్ ప్రభుత్వం వైపు నుంచి శ్వేతపత్రాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేవారు. ఐటిఐఆర్‌కు ఇవ్వాల్సిన దానికంటే ఎక్కువ నిధులనే కేంద్రం మంజూరు చేసిందన్నారు. డిపిఆర్‌లు సమర్పించకుంటే కేంద్రం నిధులు ఎలా కేటాయిస్తోందని రఘునందన్‌రావు ప్రశ్నించారు. తెలంగాణలో హైవేలు, రైల్వేల అభివృద్ధికి కేంద్రం కంకణం కట్టుకుందని, ఐటిఐఆర్‌పై బిఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రాన్ని అనవసరంగా బదనాం చేస్తుందన్నారు. ఐటిఐఆర్ అంటే భవనాలు కాదు, పెట్టుబడులను ఆకర్షించేందుకు రోడ్లు, మెట్రో రైలును అభివృద్ధి చేస్తామంటున్నారన్నారు.

ఇమ్లిబన్ బస్టాండ్ నుంచి ఫలకనుమా వరకు మెట్రో ఎందుకు రాలేదని ప్రశ్నించారు. మెట్రో రాకపోవడానికి బిఆర్ఎస్‌తో పాటు ఎంఐఎం కూడా బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎంఐఎంకు పాతబస్తీ అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదన్నారు. ఫలకనుమా నుంచి శంషాబాద్ వరకు కొత్త మెట్రో రైల్



ఏర్పాటు చేయాల్సిన బాధ్య త రాష్ట్ర ప్రభుత్వా నిదే అన్నారు. కొత్త రైల్వే లైన్ కోసం డిపిఆర్ పూర్తి చేకుండా, స్థలం సేకరించ కుండా కేంద్రాన్ని బదనాం చేస్తున్నారన్నారు. రాష్ట్రం పై కేంద్రం సవతి తల్లి ప్రేమ చూపడం లేదని స్పష్టం చేశారు. కేవలం కేంద్రానికి ఉత్తరాలు రాస్తే కంపెనీలు రావని, డిపిఆర్‌ఎస్‌లు ఇస్తే పనులు సాగుతాయన్నారు. సిరిసిల్లా, సిద్దిపేటలో ఎంఐఎం తన పరపతిని చూపాలన్నారు. దమ్ముంటే దుబ్బాకు రావాలంటూ మంత్రి కెటిఆర్ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో ఎంఐఎం 50 కాదు 119 స్థానాలలో పోటీ చేయాలన్నారు. అక్బర్ కూడా బిహార్‌కు చెందిన వారేనన్న అనుమానం వస్తుందన్నారు. 93 మంది ఐపిఎస్‌ల బదిలీలలో తెలంగాణవారికి ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు.

# కోట్లాది ప్రేక్షకుల మదిలో చెరగని ముద్రవేసిన వాణీజయరామ్

**గుంటూరు కల్చరల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త :**
కోట్లాది ప్రేక్షకుల మదిలో చెరగని ముద్రవేసిన గాయానీ వాణీజయరామ్ ఇకలేరనే వార్త శ్రోతలను సంగీత ప్రియులను శోకసంద్రంలో ముంచిందని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు. అవగాహన సంస్థ కార్యాలయంలో ప్రముఖ బహు భాషానేపద్య గాయని వాణీజయరామ్ సంస్మరణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రముఖ సినీరంగ విశ్లేషకులు పాణీరావు మాట్లాడుతూ వేలపాటలు పాడిన సుస్వరం కోట్లాది అభిమానులను సంపాదించుకున్న అద్భుత గాత్రం, లెక్కలేనన్ని కృతులు, జతులు, భక్తిగీతాలను తన సుమధుర కంఠంతో అలాపించిన దక్షిణాది మీరా మృతి చెందడం విచారకరమన్నారు. గాయకుడు డి.టి.సాయిబాబు మాట్లాడుతూ పదాలకు ఉన్నతస్థితి కల్పించి అరుదైన బాణిలో ఎన్నోపాటలను ప్రపంచానికి కానుకగా సమర్పించి గానకోకిలగా జీవించిన వాణీజయరామ్ పాటలు మనలో కలకాలం నిలిచి ఉంటాయన్నారు. గాయకుడు డి.టి.సాయిబాబు మాట్లాడుతూ పదాలకు ఉన్నతస్థితి కలి ్పంచి అరుదైన బాణిలో ఎన్నోపాటలను ప్రపంచానికి కానుకగా సమరి ్పంచి గానకోకిలగా జీవించిన వాణీజయరామ్ పాటు మనలో కలకాలం నిలిచి ఉంటాయన్నారు. తొలుత వాణిజయరామ్ చిత్రపటానికి నివాళులర్పించారు. గాయకులు రాజశేఖర్, శివరామయ్య, మధుసూదనావు లు నివాళులరి ్పంచారు.

# 'ప్రభుత్వ వైద్యశాలలో సేవలను సద్వినియోగం చేసుకోవాలి'



**పత్తిపాడు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ఆరోగ్యం పట్ల ప్రతిఒక్కరూ శ్రద్ధచూపాలని ప్రభుత్వ వైద్యశాల వైద్యుడు డాక్టర్ అఖల్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, ఖనితలు, డ్రాఫ్టింగ్‌కేసులు అల్సర్, హెర్నియా సంబంధిత రోగాలపట్ల అవగాహన కలిగియుండాలని కోరారు. ప్రత్తిపాడులోని ప్రభుత్వ వైద్యశాలలో హెర్నియా, డ్రాఫ్టింగ్ కేసులు అల్సర్, ఖనితలకు సంబంధించి చికిత్సలు జరుగుతున్నాయని వీటిని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# ఆధార్‌కార్డుతో ఓటరు ఐడి అనుసంధానానికి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి

## చీఫ్ ఎలక్టోరల్ అధికారికి పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ లేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ఓటరు ఐడి కార్డును ఆధార్‌తో అనుసంధానానికి సంబం ధించిన ప్రక్రియపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు నిరంజన్ పేర్కొన్నారు. ఈమేరకు చీఫ్ ఎలక్ట్రోల్ అధికారి వికాస్‌రాజ్‌కు లేఖ రాసారు. ఫోటోలకు సంబంధించిన సిమిలర్ ఎంట్రీల విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు. అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా పరిస్థితులను సమీక్షించారు. రాష్ట్రంలోని నియోజకవర్గ అంతా పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు గుర్తింపు కార్డుతో ఆధార్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాని ఈసి ఆదేశించడంతో పాటు జిల్లా ఎన్నికల అధికారులు సంబందిత ఓటరు అనుమతి తీసుకోకుండా, ఫారం-6బి విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు. దీని కోసం అన్ని రాజకీయ పార్టీల నేతలతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించాలన్నారు.

# ఉద్దెమర్రి వైన్స్ వద్ద కాల్పుల ఘటన కేసు..

# ఇద్దరు నిందితుల అరెస్ట్.. పరారీలో మరొకరు

**శామీర్‌పేట, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** ఉద్దెమర్రి వైన్స్ వద్ద జరిగిన చోరీతో పాటు కాల్పులు జరిపిన కేసులో రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు మేడ్చల్ జోన్ డిసిపి సందీప్ తెలిపారు. మరొకరు పరారీలో ఉన్నట్లు ఆయన తెలిపారు. మరొకరు రాజస్థాన్‌లో ఓ కేసులో అరెస్ట్‌లో ఉన్నారు. మంగళవారం ఈ కేసుకు సంబంధించి మేడ్చల్ జిల్లా శామీర్‌పేట పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేడ్చల్ డిసిపి సందీప్ వివరాలను వెల్లడించారు. అయితే గత జనవరి 23వ తేదీన రాత్రి శామీర్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఉద్దెమర్రిలో వైన్స్ వద్ద ముగ్గురు దుండగులు బైక్‌పై వచ్చి వైన్స్‌లో పనిచేస్తున్న ఇద్దరిపై కర్రలతో దాడి చేసి 2లక్షల8,500రూపాయలు చోరీ చేయటం, ఆ దుండగులపై వైన్స్‌లో పనిచేస్తున్న బాలకృష్ణ, జైపాల్‌రెడ్డిలు వారిపై ఎదురు తిరిగి దాడి చేయటంతో దుండగులలో ఒకరు తుపాకితో రెండు రౌండ్లు కాల్పులు జరపటం, తృటిలో ప్రమాదం తప్పటం, కాల్పులు జరిపి వారు పరారీ కావటం తెలిసిందే. ఈ దాడిలో వైన్స్‌లో పనిచేస్తున్న జైపాల్‌రెడ్డికి తీవ్రగాయాలు కావటం, బాలకృష్ణకు స్వల్పగాయాలు అయిన సంగతి విధితమే. ఈ కేసును బాలానగర్ సిసిఎస్, ఎస్ఓటి పోలీసులు, ఎసిపి పేట్‌బషీరాబాద్, శామీర్‌పేట పోలీసులు విచారణ చేపట్టి రంగంలోకి దిగి నిందితులలో ఇద్దరిని అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయటం జరిగింది. డిసిపి సందీప్ వివరాల ప్రకారం ఉద్దెమర్రి వైన్స్ వద్ద జరిగిన చోరీ, కాల్పుల కేసులో నిందితులను పట్టుకోవటానికి ఎనిమిది సిసిఎస్, ఎస్ఓటి, పోలీసులు టీమ్‌లను రంగంలోకి దింపటం జరిగిందన్నారు.

దాడి చేసి కాల్పులు జరిపిన వారిలో రాజస్థాన్ రాష్ట్రంలోని భరత్‌పూర్ జిల్లాకు చెందిన సామూన్ అలియాస్ మమ్మద్ సామూన్ ఖాన్ (22), తారీఫ్ అలియాస్ మమ్మద్ తారీఫ్ (30)లతో పాటు ఆరీఫ్‌ఖాన్, మమ్మద్ నసీర్‌అలియాస్ నసీర్ (22) ఉన్నారని విచారణలో తేలింది. అయితే దొంగలమైసమ్మ చౌరస్తా వద్ద వీరిలో ఇద్దరిని పట్టుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. మరో నిందితుడు ఆరీఫ్‌ఖాన్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. మరొకరు మమ్మద్ నసీర్‌ఖాన్ (22)కూడ కీలక వ్యక్తిగ ఉండటం, రాజస్థాన్‌లోని ఓ పిఎస్‌లో అరెస్ట్ ఉన్నారు. అయితే దీనిలో నలుగురిపై కేసు నమోదు అయింది. నసీర్, ఆరీఫ్‌ఖాన్, సామూన్, తారీఫ్‌లు ఉన్నట్లు వీరు అంత రాజస్థాన్‌కు చెందిన వారేనని అన్నారు. నసీర్‌ఖాన్ రాజస్థాన్‌లో అరెస్ట్‌లో ఉండగ, ఆరీఫ్‌ఖాన్ పరారీలో ఉండటం, ఇక సామూన్, తారీఫ్‌లను మాత్రం శామీర్‌పేట పోలీసులు అరెస్ట్ చేయటం జరిగిందన్నారు. వీరి నుంచి 30వేల150రూపాయల నగదు, తపంఛ(గన్), బైక్, సెల్‌ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. వైన్స్ వద్ద జరిపిన దానిలో నిందితుడు నసీర్ ఫైర్ చేయటం జరిగిందన్నారు. తృటిలో ప్రమాదం తప్పిందన్నారు. అయితే నిందితులు జెసిబి ఆపరేటర్లుగా పనిచేస్తున్నారని తేలింది. రాజస్థాన్ వారు అయినా నిందితుడు సామూన్ సిద్దిపేట్ జిల్లా కర్కపట్లలో, నిందితుడు తారీఫ్ మేడ్చల్ జిల్లా అల్వాల్‌లో జెసిబి ఆపరేటర్లుగ



మీడియాతో మాట్లాడుతున్న మేడ్చల్ డిసిపి సందీప్, పాల్గొన్న ఎసిపి రామలింగరాజు,

పనిచేస్తున్నారు. మమ్మద్ నసీర్ కూడ రాజస్థాన్‌లో జెసిబి ఆపరేటర్‌గా అక్కడ పనిచేస్తున్నట్లు, గతంలో నిందితుడు నసీర్ మూడుచింతలపల్లి మండలంలో జెసిబి ఆపరేటర్‌గా పనిచేసి రాజస్థాన్‌కు వెళ్లి అక్కడే ఉంటున్నట్లు తెలిపారు. అయితే గత జనవరి మొదటి వారంలో సామూన్, ఆరీఫ్‌ఖాన్‌లు మూడుచింతలపల్లి మండలంలో స్నేహితులో ఉన్నట్లు తెలిపారు.

# టీం కోసం త్యాగానికి సిద్ధం

## గెలవడమే మా లక్ష్యం: కెఎల్ రాహుల్




**నాగ్‌పూర్:** ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమ్ మేనేజ్‌మెంట్ కోరితే తన ఓపెనింగ్ స్థానాన్ని త్యాగం చేసేందుకైనా తాను సిద్ధంగా ఉన్నానని టీమిండియా వైస్ కెప్టెన్ కెఎల్ రాహుల్ తెలిపాడు. జట్టు అవసరం కోసం మిడిలార్డర్‌లోనైనా బ్యాటింగ్ చేస్తానని చెప్పాడు. ఈ సిరీస్ గెలవడం తమకు చాలా ముఖ్యమని, వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్ చేరడమే తమ లక్ష్యమని రాహుల్ స్పష్టం చేశాడు. నాగ్‌పూర్ వేదికగా గురువారంనుంచి ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో టీమిండియా కనీసం రెండు విజయాలు సాధిస్తేనే డబ్ల్యుటిసి ఫైనల్ బెర్త్ దక్కుతోంది. ఈ క్రమంలోనే విజయం కోసం ముమ్మర సాధన చేస్తోంది. ఈ సిరీస్‌లో రోహిత్ శర్మతో కలిసి ఓపెనింగ్ చేసేది ఎవరా? అనే చర్చ జోరుగా సాగుతోంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో సెంచరీల మోత మోగించిన శుభ్‌మన్ గిల్‌నే ఓపెనర్‌గా ఆడించాలని హర్భజన్‌సింగ్ వంటి మాజీ క్రికెటర్లు సూచించారు. ఇక తొలిటెస్ట్ నేపథ్యంలో కెఎల్ రాహుల్ మీడియాతో మాట్లాడాడు. తుది జట్టు ఎంపికతో పాటు తన బ్యాటింగ్ పొజిషన్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇంకా తొలి టెస్టు ఆడే తుది జట్టును నిర్ణయించలేదు. టీమ్‌లో ఇంకా కొన్ని ఖాళీలను పూర్తి చేయాల్సి ఉంది. నేను ఓపెనర్‌గానే రావాలని అనుకోవడం లేదు. జట్టు కోరితే మిడిల్ ఆర్డర్‌లో ఆడడానికి కూడా నాకు ఎలాంటి ఇబ్బంది లేదు. భారత్‌లో టర్నింగ్ ఉంటాయి కాబట్టి ముగ్గురు స్పిన్నర్లతో ఆడాలని మాత్రం అనుకుంటున్నాం. అయితే మ్యాచ్ ప్రారంభ రోజు పిచ్‌ను చూసిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటాం. పరిస్థితులకు తగ్గట్టు బ్యాటింగ్ చేస్తాం. స్వేచ్ఛగా షాట్లు ఆడే అవకాశం ఉంటే దూకుడుగా ఆడుతాం. లేదంటే రెగ్యులర్ టెస్ట్ క్రికెట్ బ్యాటింగ్ టెంప్లెట్ ఉపయోగిస్తాం. ఒక ప్లాన్‌తో బరిలో దిగి అలాగే ఆడాలని అనుకోవడం లేదు. గ్రౌండ్‌లోకి దిగిన తర్వాత ప్లాన్‌లో మార్పులు చేయాల్సి వచ్చినా చేయడానికి సిద్ధంటాఉంటాం. ఆస్ట్రేలియా టీమ్‌ప్రాక్టీస్ గేమ్స్ ఆడటం లేదు. అయితే ప్రాక్టీస్ గేమ్స్ ఆడాలా? వద్దా? అనేది వారిఇష్టం.వార్మప్ మ్యాచ్‌ల వల్ల పెద్దగా ఒరిగేదీ ఏమీ ఉండదని నా అభిప్రాయం. వాళ్ల టీమ్ పటిష్టంగా ఉంది.ఎలాప్రాక్టీస్ చేయాలో వాళ్లకు తెలుసు. ఆస్ట్రేలియాలో చాలా మంది లెఫ్ట్ హ్యాండర్లుఉన్నారు. ఇది మాకుసవాల్‌గా మారవచ్చు. అయితే మహ్మద్ సిరాజ్, రవిచంద్రన్ అశ్విన్‌లకు లెఫ్ట్ హ్యాండర్ బ్యాటర్లపై మంచి రికార్డు ఉంది. వారిని చక్కగా వాడుకుంటాం. ఈ సిరీస్ తప్పకుండా గెలవాలి. అందుకే స్పిన్నర్లను ఎదుర్కొవడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాం. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ ఆడటం లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకే ముగ్గురు స్పిన్నర్లతో బరిలోకి దిగాలనుకుంటున్నాం అని రాహుల్ చెప్పుకొచ్చాడు.


## మియాందాద్‌కు వెంకటేశ్ ప్రసాద్ దిమ్మతిరిగే కౌంటర్!



**ముంబయి:** పాకిస్తాన్ మాజీ కెప్టెన్ జావెద్ మియాందాద్‌కు టీమిండియా మాజీ ఫాస్ట్‌బౌలర్ వెంకటేశ్ ప్రసాద్ దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చాడు. ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఆసియాకప్ వేదికను మార్చడంలో బిసిసిఐ కీలకపాత్ర పోషించిందంటూ అసహనం వెళ్లగక్కిన మియాందాద్ పాక్‌లో ఆడడానికి నిరాకరిస్తున్న టీమిండియాను గోటూ హెల్ అంటూ వ్యంగ్యంగా పేర్కొన్నాడు. క్రికెట్‌లో పెద్దన్నలా వ్యవహరించాల్సిన ఐసిసి బిసిసిఐకి తొత్తుగా మారిందన్నాడు. బిసిసిఐచెప్పినట్లు ఆడిగే ఐసిసి ఉండి ప్రయోజనం ఏంటని అసహనం వ్యక్తం చేశాడు. మియాందాద్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకున్న వెంకటేశ్ ప్రసాద్ ట్విటర్ వేదికగా భగ్గుమన్నాడు. పాకిస్తాన్‌తో ఆడకపోవడం వల్ల టీమిండియాకు ఒరిగేదేం ఉండదు. ఎటొచ్చి మనతో వాళ్లు ఆడకపోతే వాళ్లే తీవ్రంగా నష్టపోవడం ఖాయం. ఈ విషయం తెలుసుకుంటే బెటర్. మీ వ్యాఖ్యలతో పాక్ క్రికెట్‌ను మరింత ఊబిలోకి నెట్టేస్తున్నారు. నరకానికి వెళ్లేది మేం కాదు మీరే. సిద్ధంగా ఉండండి. ప్రపంచ క్రికెట్‌ను బిసిసిఐ శాసిస్తుందని నిరాధార ఆరోపణలు చేయడం తగదు. మీ వైఖరిని మార్చుకోండి. ప్రస్తుతం మీ దేశంలో శాంతి భద్రతలు సరిగా లేవు. సెక్యూరిటీ కారణంగానే టీమిండియా ఆడేందుకు నిరాకరించింది. ఇదే విషయాన్ని కేంద్ర క్రీడామంత్రి అనురాగ్‌ఠాకూర్ కూడా పేర్కొన్నారు. తటస్థ వేదికపై ఆడేందుకు భారత్ అంగీకరించినట్లు గుర్తించడం మానేసి ఇలా పనికిమాలిన ఆరోపణలు చేయడం సరికాదు అని ఆగ్రహం వ్యక్తం చేశాడు.

## సీల్ తీయని ఫోన్ పోగొట్టుకున్న కోహ్లి

### ఈ బాధ వర్ణనాతీతం అంటూ ట్వీట్!.. జొమాటో ఫన్నీ కామెంట్!



**నాగ్‌పూర్:** టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి తన కొత్త మొబైల్‌ను పోగొట్టుకున్నాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలో జరగనున్న బోర్డర్ గవాస్కర్ సిరీస్ కోసంనాగ్‌పూర్‌లో ఉన్న కోహ్లి నెట్స్‌లో చెమ టోడ్చుతున్నాడు. అయితే మంగళవారం కోహ్లి చేసిన ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. కొత్త ఫోన్‌ను కనీసం అన్‌బాక్స్ చేయకుండానే పోగొట్టుకోవడం కంటే బాధాకరమైన విషయం మరొకటి ఉండదు. మీరు ఎవరైనా ఆ ఫోన్‌ను చూశారా? అని విరాట్ కోహ్లి ట్వీట్ చేశాడు. విరాట్ కోహ్లి ఫోన్ పోయిందనే ఈ ట్వీట్ క్షణాల్లో వైరలవగా అతని అభిమానులు అతన్ని ఓదార్చే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలోనే ఫుడ్ డెలివరి సంస్థ జొమాటో విరాట్ కోహ్లికి అదిరిపోయే బదులిచ్చింది. బాబీ ఫోన్‌నుంచి ఐస్‌క్రీమ్ ఆర్డర్‌ఇచ్చేందుకు ఏమాత్రం సందేహించొద్దు.అది ఖచ్చితంగా నీకు సాయపడుతుంది అని రిప్లై ఇచ్చింది. ఈ ట్వీట్‌కు ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఫ్రీగా తమ బిజినెస్‌ను అడ్వైజ్ చేసుకుంటుందని కొందరు ఫ్యాన్స్ కామెంట్ చేయగా మరికొందరు మాత్రం జొమాటో ఆర్డర్ చేయడం కంటే ఐస్‌క్రీం తినకుండా ఉండటం మేలని కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి కోహ్లి మొబైల్ ఫోన్ పోవడం ఏమో కానీ జొమాటో వార్తల్లో నిలిచింది. విరాట్ కోహ్లి తన ఫ్యామిలీ మెంబర్స్ కోసం ఆ ఫోన్‌ను కొనుగోలు చేయగా ఆ మొబైల్‌ను కనీసం ఓపెన్ చేయకుండానే వాళ్లు తీసుకెళ్లిపోయినట్లు నెటిజన్లు అంచనావేస్తున్నారు. మరికొందరు మాత్రం ఏ మొబైల్ కోసం ఈ పెయిడ్ ట్వీట్ అని విరాట్‌ను ప్రశ్నిస్తున్నారు. వివో ఫోన్ ప్రమోషన్స్‌లో భాగంగానే ఈ ట్వీట్ చేశాడని కామెంట్ చేస్తున్నారు. అయితే విరాట్ తన ట్వీట్‌లో ఎలాంటి బ్రాండ్ మెన్షన్ చేయలేదని, నిజంగానే అతని మొబైల్ పోయినట్లుందని మరికొందరు అంటున్నారు.

## భారత్‌తో తొలి టెస్ట్‌మ్యాచ్‌కు కామెరూన్ గ్రీన్ దూరం



**హైదరాబాద్:** భారత్, ఆస్ట్రేలియా మధ్య జరగనున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి రంగం సిద్ధమైంది. గురువారం నుంచి నాగ్‌పూర్ వేదికగా జరిగే తొలి టెస్ట్‌తో ఈ నాలుగు టెస్ట్‌ల సిరీస్ ప్రారంభం కానుంది. ఇప్పటికే ఇరు జట్లు తమ సన్నాహకాలను పూర్తి చేసుకున్నాయి. 2004 నుంచి సొంతగడ్డపై టీమిండియాను ఓడించలేకపోతున్న ఆస్ట్రేలియా ఈ సారి ఆ ముచ్చట తీర్చుకోవాలనుకుంటుంది. ఈ క్రమంలోనే భారత కండిషన్స్‌కు తగ్గట్లు స్పిన్ బౌలింగ్‌ను సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు బెంగళూరు సమీపంలో ప్రాక్టీస్ క్యాంప్‌లో చెమటోడ్చింది. వారం రోజుల శిక్షణ అనంతరం నాగ్‌పూర్ చేరుకుంది. అయితే టీమ్ కాంబినేషన్ ఇప్పుడు ఆ జట్టుకు సమస్యగా మారింది. వేలి గాయానికి గురైన కామెరూన్ గ్రీన్ తొలి టెస్ట్ ఆడటం లేదని ఆ జట్టు సీనియర్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ఇప్పటికే స్పష్టం చేశాడు. దాంతో తుది జట్టు ఎంపిక ఆసీస్‌కు సవాల్‌గా మారింది. ముఖ్యంగా మూడు సమస్యలు ఆ జట్టును వేధిస్తున్నాయి. గాయంతో దూరమైన కామెరూన్ గ్రీన్ స్థానంలో మాథ్యూరేన్‌షాను ఆడించాలా? లేక పీటర్ హ్యాండ్‌స్కోంబ్‌కు అవకాశం ఇవ్వాలా? అనేది ఆసీస్ మేనేజ్‌మెంట్ తేల్చుకోలేకపోతోంది. ఇక ఎడమ పాదం గాయంతో జోష్ హాజెల్ వుడ్ కూడా తొలి టెస్ట్ ఆడటంపై సందేహాలు నెలకొన్నాయి. ఒకవేళ అతను దూరమైతే అతని స్థానంలో లాన్స్ మోరీస్, స్కాట్ బోలాండ్‌లో ఎవర్నీ ఆడించాలనేది కూడా తేల్చుకోలేకపోతోంది. టర్నింగ్ ట్రాక్‌లపై స్పెషలిస్ట్ స్పిన్నర్ నాథన్ లియోన్‌కు జతగా ఎవర్నీ ఎంపిక చేయాలనే కూడా ఆసీస్‌మేనేజ్‌మెంట్‌కు సమస్యగా మారింది. ఓపెనర్లుగా ఉస్మాన్ ఖవాజా, డేవిడ్ వార్నర్‌లు బరిలోకి దిగనున్నారు. ఈ ఇద్దరూ సొంతగడ్డపై అద్భుత ప్రదర్శన కనబర్చారు. అదే జోరును భారత్‌లోనూ కొనసాగించాలనుకుంటున్నారు. భారత పరిస్థితులపై వార్నర్‌కు మంచి అనుభవం ఉంది. మిడిలార్డర్‌లో మార్నస్ లబుషేన్, స్టీవ్‌స్మిత్ ఆడనుండగా కీపర్‌గా అలెక్స్ క్యారీ బరిలోకి దిగనున్నాడు. స్మిత్ సూపర్ ఫామ్‌లో ఉండటం ఆ జట్టుకు కలిసొచ్చే అంశం. గాయంతో దూరమైన కామెరూన్ గ్రీన్ స్థానంలో పీటర్ హ్యాండ్‌స్కోంబ్ ఆడే అవకాశం ఉంది. గ్రీన్ గైర్హాజరీతో ఆసీస్‌కు ఓ బౌలింగ్ ఆప్షన్ తగ్గనుంది. జోష్ హాజెల్ వుడ్ గాయంపై క్లారిటీ లేకపోయినప్పటికీ దూరమైతే స్కాట్ బోలాండ్ జట్టులోకి రానున్నాడు. అతనికి అన్‌క్యాప్ ప్లేయర్ లాన్స్ మోరీస్ పోటీ ఎదురవనుంది. నాథన్ లియోన్‌కు అండగా అష్టన్ అగర్, అనామక ప్లేయర్ టోడ్ మర్ఫీ బరిలోకి దిగే అవకాశం ఉంది. ఆసీస్ సైతం ముగ్గురు స్పిన్నర్లు, ఇద్దరు పేసర్లతో బరిలోకి దిగే అవకాశం ఉంది. గ్రీన్ స్థానంలో ఆల్‌రౌండర్ కావాలనుకుంటే ట్రావిడ్ హెడ్ జట్టులోకి వస్తాడు. ఉస్మాన్ ఖవాజా, డేవిడ్ వార్నర్, మార్నస్ లబుషేన్, స్టీవ్‌స్మిత్, అలెక్స్ క్యారీ, ట్రావిస్ హెడ్, అష్టన్ అగర్, నాథన్ లియోన్, ప్యాట్ కమిన్స్, జోష్ హాజెల్ వుడ్, టోడ్ మర్ఫీలు తుది జట్టులో ఉంటారని అంచనా.

## టీమిండియా, ఆస్ట్రేలియా టెస్టు

### వన్డే సిరీస్ పూర్తి షెడ్యూల్

**న్యూఢిల్లీ:** ఈ నెల 9 నుంచి భారత్‌లో ఆస్ట్రేలియా జట్ల పర్యటన షురూ కానుంది. ఒకటిన్నర నెల పాటు ఈ పర్యటన సాగనుంది. ఇందులో భాగంగా టీమిండియా, ఆస్ట్రేలియా జట్ల మధ్య 4 టెస్టులు, 3 వన్డేలు జరగనున్నాయి. బోర్డర్న్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగే తొలి టెస్టుకు నాగ్‌పూర్ వేదిక కానుంది. టెస్టుల్లో ప్రస్తుతం ఆస్ట్రేలియా నెంబర్ వన్ ర్యాంకులో కొనసాగుతుండగా, టీమిండియా రెండో స్థానంలో ఉంది. ఈ టెస్టు సిరీస్‌ను టీమిండియా కైవసం చేసుకుంటే ఐసిసి ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానం లభిస్తుంది. ప్రస్తుతం ఐసిసి ప్రపంచ టీ20, వన్డే ర్యాకింగ్స్‌లో టీమిండియానే నెం.1 స్థానంలో ఉంది. ఆసీస్‌తో టెస్టు సిరీస్ కూడా నెగ్గితే అయిదు రోజుల ఫార్మాట్లోనూ అగ్రపీఠం భారత్ వశమవుతుంది.

టీమిండియా, ఆసీస్ మధ్య మ్యాచ్‌ల వివరాలు తొలి టెస్టు ఫిబ్రవరి 9 నుంచి 13 వరకు నాగ్‌పూర్‌లో జరుగుతుంది. రెండో టెస్టు ఫిబ్రవరి 17 నుంచి 21 వరకు ఢిల్లీలో ఉంటుంది. మూడో టెస్టు మార్చి 1 నుంచి 5 వరకు ధర్మశాల వేదిక కానుంది. నాలుగో టెస్టు మార్చి 9 నుంచి 13 వరకు అహ్మదాబాద్‌లో ఉంటుంది. తొలి వన్డే మ్యాచ్ మార్చి 17న ముంబయిలో జరగనుంది.

రెండో వన్డే మార్చి 19న విశాఖపట్నంలో, మూడో వన్డే మార్చి 22 చెన్నైలో జరుగుతుంది. చివరిసారిగా భారత్, ఆసీస్ మధ్య 2020, 21లో టెస్టు సిరీస్ జరగ్గా 2,1తో భారత్ విజేతగా నిలిచింది. ఆస్ట్రేలియా గడ్డపై జరిగిన ఈ సిరీస్ భారతటెస్టు చరిత్రలో చిరస్మరణీయంగా మిగిలిపోతుంది.

అంతకుముందు, 2018,19లో 2,1తోనూ, 2016,17లో 2,1తోనూ ఆస్ట్రేలియాపై భారత్ సిరీస్‌లను కైవసం చేసుకోవడం విశేషం. ఈ నేపథ్యంలో సొంతగడ్డపై జరగనున్న 4 టెస్టుల సిరీస్‌లోనూ టీమిండియానే ఫేవరెట్‌గా బరిలో దిగుతోంది.

# వాణిజ్యం

## ఎయిరిండియా విస్తరణకు టాటాల ఫోకస్


**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ఎయిరిండియా టాటాల గూటికి తిరిగొచ్చి యేడాది గడుస్తోంది. అప్పుల ఊబిలో కూరుకుపోయిన ప్రభుత్వ రంగ విమానయాన సంస్థను కాపాడే బాధ్యతను తిరిగి టాటాలే తీసుకున్నారు. తమ మహారాజాను తిరిగి వెనక్కి కొనుగోలు చేసిన టాటా గ్రూప్ దానిని లాభదాయకమైన కంపెనీగా మార్చే పనిలో పడింది. దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థగా ఎదిగే క్రమంలో కంపెనీ భారీ విస్తరణకు ప్లాన్ చేసింది. ఇందుకోసం బోయింగ్, ఎయిర్ బస్ సంస్థలకు పెద్ద ఆర్డర్లను అందించింది. వారి నుంచి దాదాపు 200 ఎయిర్ క్రాఫ్టలను కొనుగోలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఎయిరిండియా దేశీయ దిగ్గజ ప్రభుత్వ బ్యాంకులైన స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, బ్యాంకు ఆఫ్ బరోడా నుంచి సుమారు రూ.18వేల కోట్ల రుణాన్ని పొందాలని యోచిస్తోంది. ఈ మొత్తాన్ని ప్రస్తుతం కంపెనీకి ఉన్న అప్పుల స్వల్పకాల రీఫైనాన్సింగ్ కోసం వినియోగించాలని టాటలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. దీర్ఘకాలిక రుణ వ్యూహాన్ని ఖరారు చేసే వరకు ఈ చర్యలు ఉపయోగపడతాయని నివేదిక పేర్కొంది. టాటాలు ఎయిర్ ఇండియాను కొనుగోలు చేసిన తర్వాత ముందుగా ఫోకస్ పెట్టింది దాని పనితీరును మెరుగుపరచడంపైనే.



ఆన్-టైమ్ పనితీరును మెరుగుపరచడానికి, విమాన వ్యవధి ఆధారంగా భోజనం, సేవా స్థాయిలను ప్రామాణీకరించడానికి ఖాళీలను పూరించింది. దీనికి తోడు ఆపరేటింగ్ ఎఫీషియన్సీని పెంచేందుకు విమానయానంలోని తన అన్ని కంపెనీలను ఏకతాటిపైకి తెచ్చి ఒకటే సంస్థగా మార్చాలని నిర్ణయించింది. దీని వల్ల టాటాలకు ఖర్చులు కూడా తగ్గుతాయి.

## భారత్‌లో వోల్వో ఈవీ ప్లాంట్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:** ప్రముఖ లగ్జరీ కార్ల తయారీ సంస్థ వోల్వో ఇండియా దేశీయంగా తన కొత్త ఎలక్ట్రిక్ వాహన తయారీ ప్లాంటును ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. అధిక డీజిల్, పెట్రోల్ వాహనాల ధరల కారణంగా ఈ యేడాది ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ గణనీయంగా పెరుగుతుందని కంపెనీ భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే చైనాకు వెలుపల తమ ఈవీ తయారీ ప్లాంట్ కోసం ప్రణాళిక కలిగి ఉన్నట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. అయితే ప్లాంటు ఏర్పాటు ఎక్కడ ఉండాలనే దానిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, భారత్‌లో ఏర్పాటు అవకాశాలున్నాయని కంపెనీ గ్లోబల్ సిఇఒ అన్నారు. ప్రధానంగా లాజిస్టిక్ ఖర్చులు, ఇతర ప్రయోజనాలను పరిగణలోకి తీసుకుని ఆసియాలో అవకాశాలను అన్వేషిస్తున్నామని జిమ్ రోవాన్ వెల్లడించారు. గతేఆది కంపెనీ భారత మార్కెట్లో తన వ్యాపారాన్ని విస్తరించాలని ప్రకటించింది. ముఖ్యంగా సెకండ్ హ్యాండ్ వాహనాల విభాగం నుంచి మూడింట ఒక వంతు ఆదాయం వస్తుందని కంపెనీ అంచనా వేసింది.



ఇప్పటికే ఈ విభాగం కింద రెండు డీలర్‌షిప్‌లతో దేశీయంగా ప్లాట్‌ఫామ్‌ను కంపెనీ ప్రారంభించింది. కంపెనీ అంచనాల ప్రకారం సాంప్రదాయ ఇంధన వాహనాలు, ఈవీల ధరలు 2025 నాటికి ఒకే స్థాయిలో ఉండనున్నాయి. దీనివల్ల ఎక్కువ మంది వినియోగదారుల వద్ద ఈవీలు అందుబాటులో ఉంటాయని కంపెనీ పేర్కొంది.

## అదానీ పోర్ట్స్ లాభాల్లో 16% క్షీణత


**ముంబై, ఫిబ్రవరి 7:** అదానీ గ్రూప్ కంపెనీల్లో పోర్ట్స్ వ్యాపారం కూడా మంచి పనితీరుతో ముందుకు సాగుతోంది. అయితే హిండెన్‌బెర్గ్ ఉదంతాం తర్వాత షేర్ల తాకట్టు నుంచి విడిపించాలని గ్రూప్ నిర్ణయించడంతో ఇన్వెస్టర్లలో నమ్మకం కొంతమేర పెరిగింది. దీంతో చాలా అదానీ కంపెనీల షేర్లు మంగళవారం లాభాల్లోకి వచ్చాయి. అయితే మూడో త్రైమాసిక ఫలితాలను అదానీ పోర్ట్స్ మంగళవారం విడుదల చేసింది. అయితే ఇవి అంచనాలకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. మార్కెట్ వర్గాల అంచనాలను అందుకోవడంలో పూర్తిగా కంపెనీ వెనకబడింది. విడుదలైన ఫలితాల ప్రకారం త్రైమాసికంలో కంపెనీ నికర లాభం 16శాతం మేర క్షీణించి రూ.1,316 కోట్లుగా నమోదైంది. అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ కంపెనీ ఈ యేడాది నిరాశపరిచినప్పటికీ గత యేడాది ఇదే కాలంలో రూ.1,567 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. మార్కెట్లో బ్రోకరేజ్ సంస్థలు సగటున కంపెనీ మూడవ త్రైమాసికంలో 11.8 శాతం మేర పెరిగి రూ.1,647.1 కోట్లకు చేరుకుంటుందని అంచనా వేశాయి. అయితే యేడాది ప్రాతిపదికన ఆదాయం 25శాతం మేర పెరిగి రూ.4,753 కోట్లకు చేరుకుంది.



కంపెనీ కార్గో వాల్యూమ్ త్రైమాసికంలో ఒక్క శాతం మేర పెరిగి 75.43 మిలియన్ మెట్రిక్ టన్నులకు చేరుకుంది. కంటైనర్ వాల్యూమ్ కూడా రెండు శాతం మేర పెరిగిది. ముంద్రా పోర్టు కాకుండా మిగిలిన కార్గో రవాణా దాదాపుగా 7శాతం మేర పెరిగినట్లు కంపెనీ వెల్లడించింది. అయితే ముంద్రా పోర్టు ద్వారా కార్గో రవాణా 4శాతం మేర తగ్గినట్లు తేలింది. ప్రస్తుతం అదానీ గ్రూప్ కంపెనీలు భారీ రుణ భారాన్ని మోస్తున్నాయని హిండెన్ బెర్గ్‌తో పాటు మరింత మంది చెబుతున్న సంగతి విదితమే. అయితే 2024 ఆర్థిక సంవత్సరంలో వ్యాపారం ద్వారా వచ్చే అదనపు ఆదాయాన్ని కంపెనీ తన రుణాల చెల్లింపునకు వినియోగించాలని నిర్ణయించింది. దీని ద్వారా కంపెనీ దాదాపు రూ.5వేల కోట్ల రుణాన్ని గడువుకు ముందుగా చెల్లించాలనుకుంటున్నట్లు తెలిపింది.

## పసిడి ధరలు పైపైకి

**ముంబై, ఫిబ్రవరి 7:** బంగారం కొనే వారికి ఇది ఊహించని షాక్ అనే చెప్పాలి. రికార్డుస్థాయిలో ధరలు పెరుగుతున్నాయి. ఇక మంగళవారం కూడా బంగారం ధరలు మళ్లీ పెరిగాయి హైదరాబాద్‌లో 10గ్రాముల



బంగారం ధర రూ.52,650గా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,440గా ఉంది. మంగళవారం 10 గ్రాముల బంగారం ధర రూ.250 పెరిగింది.

హైదరాబాద్‌లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,650గా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.57,440గా ఉంది. కిలో వెండి ధర రూ.74 వేలుగా ఉంది. ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52,800గా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.57,590గా ఉంది. వెండి ధర రూ.71,200గా ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల బంగారం ధర రూ.52,650గా ఉంది. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు 57,440రూపాయలుగా ఉంది.

## స్టాక్ సూచీలకు రెండోరోజూ నష్టాలే

**ముంబై, ఫిబ్రవరి 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు వరుసగా రెండో రోజూ నష్టాలతో ముగిసాయి. ఉదయం ఊగిసలాట మధ్య ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు కాసేపటికే నష్టాల్లోకి జారుకున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 60,511.32 వద్ద ఫ్లాట్‌గా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 60,655.14-60,063.49 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి సెన్సెక్స్ 220.86 పాయింట్లు క్షీణించి 60,286.04 పాయింట్ల వద్ద నిలిచింది. అదేవిధంగా నిఫ్టీ కూడా 17,790.10 పాయింట్ల వద్ద ట్రేడింగ్ ప్రారంభించి ఇంట్రాడేలో 17,811.15-17,652.55 పాయింట్ల మధ్య ట్రేడయింది. చివరికి నిఫ్టీ 43.10 పాయింట్లు క్షీణించి 17,721.50 పాయింట్ల వద్ద నిలిచింది. కోటక్ మహీంద్రా బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్, బజాన్ ఫిన్‌సర్వ్, ఎల్‌అండ్‌టి, ఎస్‌బిఐ, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్, ఐటిసి, సన్‌ఫార్మా, మారుతి సుజుకి, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, విప్రో, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. గత కొన్ని రోజులుగా తీవ్ర నష్టాలు ఎదుర్కొంటున్న అదానీ గ్రూప్ కంపెనీల షేర్లలో మంగళవారం కొంత ఉపశమన ర్యాలీ కనిపించింది. తనఖా షేర్లను ముందస్తుగా విడిపించేందుకు రూ.9,200 కోట్ల చెల్లింపులు చేస్తామని అదానీ గ్రూప్ ప్రకటించిన విషయం విదితమే. దీంతో అదానీ ఎంటర్‌ప్రైజెస్ షేరు మంగళవారం 15.36 శాతం పెరిగి రూ.1,814 వద్ద నిలిచింది. అదానీ విల్మర్ కూడా 4.99 శాతంపెరిగి రూ.399.40 వద్ద అప్పర్ సర్క్యూట్‌ని తాకింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ కూడా లాభాల్లో ముగిసింది.



రామ్‌కో సిమెంట్స్ మూడో త్రైమాసిక ఫలితాలు మంగళవారం విడుదలయ్యాయి. లాభంలో 18 శాతం క్షీణత నమోదైంది. ఇంధనం, విద్యుత్ సహా నిర్వహణ వ్యయాలు పెరగడమే దీనికి కారణమని తెలిపింది. కంపెనీ షేరు 2.59 శాతం పెరిగి రూ.701.20 వద్ద నిలిచింది.

## చాట్‌జిపిటికు పోటీగా గూగుల్ బార్డ్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 7:** గూగుల్‌కి సవాల్‌గా దూసుకొచ్చిన చాట్‌జిపిటికి షాకింగ్ న్యూస్. టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులతో శరవేగంగా వస్తున్న చాట్‌జిపిటి ఓపెన్‌ఎఐకి చెక్ చెప్పేందుకు గూగుల్ సిద్ధమవుతోంది. చాట్‌జిపిటికి పోటీగా సెర్చ్ ఇంజిన్ దిగ్గజం గూగుల్ సరికొత్త ఎఐ బేస్డ్ చాట్‌బాట్ 'బార్డ్'ను తీసుకొస్తోంది. దీనికి సంబంధించిన టెస్టింగ్‌ను కూడా మొదలుపెట్టింది. అతి త్వరలోనే దీన్ని అందుబాటులోకి తీసుకురానుంది. వినియోగదారుల ఫీడ్‌బ్యాక్ కోసం ఈ ఏఐ సర్వీస్ బార్డ్‌ను రిలీజ్ ఓపెన్ చేస్తున్నామని, దీని తర్వాత త్వరలోనే పబ్లిక్‌గా విడుదల చేస్తామని గూగుల్, ఆల్ఫాబెట్ సిఇఒ సుందర్ పిచాయ్ వెల్లడించారు. ఈ విషయాన్ని ప్రకటించిన ఆయన రానున్న కొద్ది వారాల్లోనే పబ్లిక్‌గా విడుదల చేస్తామని తెలిపారు. అలాగే ఏఐ వ్యవస్థలలో ఒకటైన ఆంత్రోపిక్‌లో గూగుల్ దాదాపు 400 మిలియన్ డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు పిచాయ్ చెప్పారు. నిజానికి ప్రయోగాత్మక సంభాషణ కృత్రిమ మేధతో కూడిన సర్వీస్ బార్డ్‌ను రెండేళ్ల క్రితమే గూగుల్ ఆవిష్కరించింది. ఎల్ఎఎండిఎ (లాంగ్వేజ్ మోడల్ ఫర్ డైలాగ్ అప్లికేషన్స్) ద్వారా అందిస్తోందని పేర్కొన్నారు. తమ విశాలమైన భాషా మోడల్స్ ఇది గొప్ప పవర్ ఇంటిలిజెన్స్, క్రియేటివిటీ కలబోతగా ఉంటుందన్నారు. కాగా టిక్‌టాక్, ఇన్‌స్టాగ్రామ్‌లను అధిగమించి చరిత్రలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న యాప్‌గా చాట్‌జిపిటి వార్తల్లో నిలిచింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14